www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 గురువారం

# వెలుతురు

రంగారెడ్డి। 8, ఫిబ్రవరి 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 260, పేజీలు: 12, వెల: రూ.5/-

వెలుతురు TV NEWS


# 10న రాష్ట్ర బడ్జెట్..?



- నేటి నుంచి 17 దాకా శాసనసభ బడ్జెట్ సమావేశాలు
- ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం భట్టి.. మండలిలో శ్రీధర్‌బాబు!
- ఈ సెషన్స్‌లో సాగునీటిపై శ్వేతపత్రం, కుల గణనపై బిల్లు!
- లోటుపాట్లు లేకుండా నిర్వహించాలి: స్పీకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (వెలుతురు):** రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలు గురువారం(8న) నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11.30 గంటలకు ఉభయ సభలనూ ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించనున్నారు. అనంతరం ఉభయ సభలూ శుక్రవారానికి వాయిదా పడతాయి. ఆ రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి, చర్చ చేపడతారు. అదే రోజు (9న) ప్రభుత్వం ధన్యవాదాల తీర్మానానికి సమాధానమిస్తుంది. కాగా.. 10వ తేదీన (శనివారం) ప్రభుత్వం శాసనసభలో ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్తు శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. శాసన మండలిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టవచ్చని తెలిసింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా శాసనసభా వ్యవహారాల మంత్రిగా వేముల ప్రశాంత్‌రెడ్డి మండలిలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టేవారు. దుద్దిళ్ల ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తారని సమాచారం. 11న ఆదివారం శాసన సభకు సెలవు ప్రకటించి, బడ్జెట్‌పై సభ్యులకు అధ్యయనం చేసే అవకాశమిస్తారని తెలిసింది. తిరిగి 12న అసెంబ్లీ ప్రారంభమయ్యాక బడ్జెట్‌పై చర్చ చేపట్టనున్నట్టు తెలుస్తోంది. ఈ చర్చ ఎన్ని రోజులపాటు జరిగేదీ శాసన సభా వ్యవహారాల కమిటీ(బీఏసీ) సమావేశంలో నిర్ణయించనున్నారు. ప్రభుత్వ వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం ఈ సమావేశాలు 17వ తేదీ వరకూ కొనసాగుతాయని తెలిసింది. ప్రభుత్వం ఈ సెషన్స్‌లోనే సాగునీటి పారుదల శాఖపై శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టనుంది. దీనిపై ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్‌రెడ్డి, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడే అవకాశముంది. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై చర్చ జరిగే అవకాశముంది. ఇది కాకుండా... కుల గణనపైనా

మిగతా.. 2లో



## కసరత్తు ప్రారంభించిన విద్యుత్‌శాఖ

- ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారుల గుర్తింపు
- ఆధార్, రేషన్‌కార్డు, ఫోన్ నంబర్ నమోదు
- ప్రక్రియను పరిశీలించిన ఉన్నతాధికారులు

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి 7, (వెలుతురు):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా 'గృహజ్యోతి' పథకం అమలుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈనెల నుంచే ఈ పథకం వర్తింపజేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో

మిగతా.. 2లో

## బడ్జెట్ రూ2.70 లక్షల కోట్లు?



- వాస్తవ రాబడులు, వ్యయాల ఆధారంగా రూపకల్పన
- గతానుభవాలు, ప్రభుత్వ ప్రాధమ్యాలు పరిగణనలోకి..
- బడ్జెట్ 100% వ్యయమయ్యేలా జాగ్రత్తలు
- ప్రస్తుత బడ్జెట్ కంటే 10% తక్కువగా ఉండే అవకాశం
- సర్కారు గ్యారెంటీలకు నిధుల కేటాయింపు
- ఉచిత బస్సు ప్రయాణానికి రూ.3000 కోట్లు అవసరం
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుకు 4000 కోట్లకు పైగానే!

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (వెలుతురు):** 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ సిద్ధమైంది. ఈ బడ్జెట్ పద్దు దాదాపు రూ.2.60 లక్షల కోట్ల నుంచి రూ.2.70 కోట్ల వరకు ఉండొచ్చని సమాచారం.

మిగతా.. 2లో



## వెలుతురు దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:** బుధవారం రోజున రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ. పొన్నం ప్రభాకర్ గౌడ్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించిన వెలుతురు దిన పత్రిక క్యాలెండర్... చిత్రంలో వెలుతురు దిన పత్రిక ఎడిటర్ బక్క యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు..




## విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకూడదు...

- మెట్రోలో ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ము
- విద్యార్థులతో ముచ్చటించి ధైర్యం చెప్పిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 (వెలుతురు):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం మెట్రోలో ప్రయాణించారు. ఇవాళ ఉదయం ఢిల్లీ మెట్రో వద్దకు చేరుకుని టికెట్ తీసుకుని ట్రైన్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పరీక్షల సమయం

మిగతా.. 2లో

## వెలుతురు దినపత్రిక క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఎడ్యుకేషన్ మరియు బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బూర వెంకటేశం గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:** హైదరాబాదులో బుధవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ భవన్లో వెలుతురు దినపత్రిక క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఎడ్యుకేషన్ మరియు బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బూర వెంకటేశం గౌడ్ గారు, ఆయన మాట్లాడుతూ వెలుతురు దిన పత్రిక తెలంగాణ రాష్ట్రంలో దమ్మున్న న్యూస్ పేపర్ లాగా దూసుకు వెళ్తుంది న్యాయం వైపు కొట్లాడే పత్రికలో వెలుతురు కూడా ఒక పత్రిక అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారి అంబటి శ్రీనివాస్ గౌడ్ గారు, వెలుతురు దినపత్రిక బక్క యాదయ్య గౌడ్, పంతంగి నరేష్ గౌడ్, కోలా రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## డ్రోన్ పైలట్లకు అత్యాధునిక శిక్షణ

- రిమోట్ సెన్సింగ్ తెలంగాణ ఎంవోయూ
- సిఎం రేవంత్, ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ సమక్షంలో ఒప్పందం

**హైదరాబాద్,ఫిబ్రవరి7 (వెలుతురు):** ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్.ఎన్.రెడ్డి, ఎన్.ఆర్.ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజుతో పాటు ఎన్.ఆర్.ఎస్.సీ డిప్యూటీ డైరెక్టర్ మురళీ కృష్ణతో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మిగతా.. 2లో

## దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ కుట్ర..



- ఉత్తరం..దక్షిణం అంటూ విభేదాల సృష్టి
- మా రాష్ట్రం..మా టాక్స్..మా వనరులు అంటే ఎలా
- దేశంలో అస్థిరతను సృష్టించిందే కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్‌కు 40 సీట్లు రావాలని కోరుకుంటున్నా
- దేశాభివృద్ధితోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం
- రాష్ట్రాలకు ఇతోధికంగా నిధులు అందిస్తున్నాం
- భారతరత్నను తమవాళ్లకే ఇచ్చుకున్న ఘనత వారిది
- రాహుల్ స్టార్టప్ పనిచేయదంటూ పరోక్ష వ్యాఖ్యలు
- గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత మాది
- రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం
- కాంగ్రెస్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 (వెలుతురు):** దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాలను సృష్టిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దుయ్యబట్టారు. కాంగ్రెస్‌వి కాలం చెల్లిన సిద్ధాంతాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ప్రధాని బుధవారం రాజ్యసభలో ప్రసంగించారు.

మిగతా.. 2లో

## వెలుతురు దిన పత్రిక క్యాలెండర్‌ని ఆవిష్కరించిన సమాచార కమిషనర్ హనుమంతరావు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:** హైదరాబాదులో బుధవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ భవన్లో వెలుతురు దిన పత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరించిన సమాచార కమిషనర్ హనుమంతరావు గారు ఆయన మాట్లాడుతూ సమాచారం అందించడంలో ముఖ్యపాత్ర మీడియా ది తెలంగాణ రాష్ట్రంలో వెలుతురు పేపర్ ప్రజల మనసు దోచిన పత్రిక ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం వైపు పోరాడే పత్రిక ప్రజలకు సమాచారాన్ని అతి తక్కువ సమయంలోనే వాళ్ళ దగ్గరికి చేరే పత్రికల్లో ఒక పత్రిక వెలుతురు పత్రిక అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఐ అండ్ పిఆర్ జాయింట్ కమీషనర్ జగన్ గారు, అధికారులు, వెలుతురు దిన పత్రిక బక్క యాదయ్య గౌడ్, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రత

- అధికంగా ఉంటున్న పగటి ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,ఫిబ్రవరి7 (వెలుతురు):** తెలంగాణలో ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. గ్రేటర్‌లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కంటే 4 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. మంగళవారం నగరంలో 35.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల వరకు ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటోంది. వేడిగాలులు వీస్తున్నాయి. రాత్రి పూట 22 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో చలి తీవ్రత తగ్గింది. గ్నేయ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

## ఆర్టీసీ బలోపేతానికి కృషి..

- 800మందికి కారుణ్య నియామకాలు
- మహాలక్ష్మితో ఆక్యుపెన్సీ పెరిగిందన్న పొన్నం

**హైదరాబాద్,ఫిబ్రవరి7 (వెలుతురు):** టీఎస్ ఆర్టీసీ ప్రజల సంస్థ అని, అందులో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా వివిధ రకాల ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద 800 మందికిపైగా నియామకాలు ఇవ్వడం జరుగుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం కొండాపూర్ ఎనిమిదో బెటాలియన్‌లో టీఎస్ ఆర్టీసీ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్




పెరేడ్‌కార్యక్రమంలో ముఖ్య అతిథులుగామంత్రి పొన్నం, ఆర్టీసీ ఎండీ వీ.సీ. సజ్జనార్

మిగతా.. 2లో

## పథకాలు అందరికీ ఇవ్వాలె..

- తెల్ల రేషన్ కార్డుతో పథకాలకు లంకె
- ప్రభుత్వ తీరును తప్పు పట్టిన బిజెపి నేత బండి
- బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిక



**కరీంనగర్,ఫిబ్రవరి7 (వెలుతురు):** తెల్ల రేషన్ కార్డు ఉంటేనే పథకాలు ఇస్తామని ఎన్నికల్లో ఎందుకు చెప్పలేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఇప్పుడు మెలికలు పెడుతున్నారని మండిపడ్డారు. బుధవారం ఆయన కరీం నగర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు రాక ముందే ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉంటేనే పథకాలు ఇస్తామని ఎన్నికల్లో ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే.. పథకాలు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పథకాల అమలులో కొర్రీలు పెట్టకూడదన్నారు. గత ప్రభుత్వం దుర్మార్గాలు చేసిందని.. ప్రజలను మోసం

మిగతా.. 2లో

## కసరత్తు ప్రారంభించిన విద్యుత్‌శాఖ

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. 200 యూనిట్లు లోపు విద్యుత్ వినియోగించేవారికి ఈ పథకం ద్వారా ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నది. ఈ పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారి సమాచారాన్ని విద్యుత్‌శాఖకు అప్పగించడంతో అర్హులను గుర్తించే పనిలో ఉన్నారు. దీంతో విద్యుత్ సిబ్బంది ప్రతీ ఇంటిని సందర్శించి దరఖాస్తుదారుల కరెంట్ కనెక్షన్ నంబర్, ఆధార్, రేషన్‌కార్డు, సెల్‌నంబర్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. సేకరించిన డేటాను విద్యుత్ పంపిణీ సంస్థల బిల్లింగ్ డేటాతో అనుసంధానం చేసి ఈ నెల 15 వరకు అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నారు.

**కిరాయిదారులకూ వర్తింపు**

సొంతిల్లు లేక ఇతరుల ఇళ్లలో కిరాయికి ఉండేవారికి కూడా గృహజ్యోతి పథకాన్ని వర్తింప జేయనున్నారు. మీటర్ ఇంటి యజమాని పేరిట ఉన్నప్పటికీ కిరాయిదారుల వివరాలను అనుసంధానం చేస్తున్నారు. కిరాయిదారులు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోకపోయినా ఇంటికి విద్యుత్ సిబ్బంది వచ్చినప్పుడు పేరు, విద్యుత్ కనెక్షన్, ఫోన్ నంబర్, ఆధార్, రేషన్‌కార్డు వివరాలను నమోదు చేయించుకుంటే సదరు ఇంటి కనెక్షన్‌తో వారి వివరాలను అనుసంధానించనున్నారు. ఇంటి యజమాని అభ్యంతరం తెలిపితే మాత్రం నమోదు చేయవద్దని అధికారులు సిబ్బందికి సూచిస్తున్నారు.

## డ్రోన్ పైలట్లకు అత్యాధునిక శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఒప్పందంలో భాగంగా డ్రోన్ పైలెటింగ్, డ్రోన్ డేటా మేనేజ్ మెంట్, డేటా అనాలసిస్ పై ట్రైనింగ్ నిర్వహిస్తారు. ఎన్.ఆర్.ఎస్సీ శాస్త్రవేత్తలకు, అకాడమీలో శిక్షణ పొందుతున్న డ్రోన్ పైలెట్లకు డేటా అనాలసిస్, డేటా ప్రాసెసింగ్, మ్యాపింగ్ పై 15 రోజుల శిక్షణ కోర్సులు నిర్వహిస్తారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిపోయిందని, పొలాల్లో ఎరువులు, పురుగు మందులను చల్లేందుకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారని, కొన్ని చోట్ల స్వయం సహాయక సంఘాలు డ్రోన్లను ఉపాధి మార్గంగా ఎంచుకున్నారని అధికారులు వివరించారు. ఉన్నత స్థాయి నుంచి తహసీల్దార్ల స్థాయి వరకు ప్రభుత్వ అధికారులకు కూడా డ్రోన్లపై అవగాహన కల్పించేందుకు శిక్షణను ఇవ్వాలని సీఎం సూచించారు.

దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ఈ శిక్షణ కోర్సు నిర్వహిస్తోందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. అవసరమైన సహాయ సహకారాలు అందించినందుకు సీఎంను అభినందించారు. శాటిలైట్, రిమోట్ సెన్సింగ్, అంతరిక్ష వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్.ఆర్.ఎస్సీ డ్రోన్ టెక్నాలజీని మరింత సాంకేతికంగా వినియోగించుకునేందుకు ఈ శిక్షణలో భాగస్వామ్యం పంచుకుంటుందని అన్నారు. దేశంలో 12 సార్లు బెస్ట్ ఏవియేషన్ అవార్డును అందుకున్న తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సేవలను ఆయన ప్రశంసించారు. ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ లోనే డ్రోన్ పైలెట్లకు శిక్షణనిస్తున్నామని, అక్కడున్న రద్దీ దృష్ట్యా హైదరాబాద్ పరిసరాల్లో ప్రత్యేకంగా డ్రోన్ పైలెట్ల శిక్షణకు స్థలం కేటాయించాలని ఏవియేషన్ అకాడమీ అధికారులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి డ్రోన్ పోర్టు ఏర్పాటుకు ఎంత స్థలం అవసరం.. ఏమేం నిర్మాణాలు చేపడుతారని ఆరా తీశారు. పైలెట్ల శిక్షణతో పాటు డ్రోన్ల తయారీ కంపెనీలు తమ ట్రయల్స్ నిర్వహించుకునేందుకు డ్రోన్ పోర్టు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. డ్రోన్ పోర్టుకు అవసరమైన 20 ఎకరాల స్థలాన్ని ఫార్మా సిటీ వైపున ఉన్న స్థలాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. ఏవియేషన్ నిబంధనల ప్రకారం అభ్యంతరం లేని జోన్లో ఈ స్థలం కేటాయించాలని సూచించారు. హైదరాబాద్ పరిసరాల్లో డ్రోన్ పోర్ట్ ఏర్పాటు చేసేందుకుయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇదిలావుంటే వరంగల్ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. పాడైన పాత రన్-వేలను కొత్తగా నిర్మించటంతో పాటు అక్కడి నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని సూచించారు. అడ్డంకులేమైనా ఉంటే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం, భద్రాచలం పరిసర ప్రాంతంలోనూ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, అక్కడున్నఅవకాశాలను పరిశీలించి ఎయిర్ పోర్టు అథారిటీతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు

## విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకూడదు...

(మొదటి పేజీ తరువాయి)

కావడంతో ధైర్యంగా ఉండాలని, ఒత్తిడికి లోనుకాకుడదని సూచించారు. పరీక్షల్లో మంచి ప్రతిభ చూపేందుకు సూచనలు చేశారు. ఆ తరువాత పలువురు ప్రయాణికులతో మాట్లాడారు. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆ హోదాలో మెట్రోలో ప్రయాణించడం ఇదే తొలిసారి. నిత్యం రద్దీగా ఉండే దేశ రాజధాని దిల్లీలోని మెట్రో రైల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రయాణించి ఆశ్చర్యపరిచారు. ఆమెను చూసిన ప్రయాణికులు సంభ్రమాశ్చర్యాల్లో మునిగి తేలారు. భారీ భద్రతతో కూడిన కాన్వాయ్‌ను వదిలి సామాన్యురాలిలా కొంతసేపు మెట్రో రైలులో ప్రయాణించారు. విద్యార్థులతో ముచ్చటించారు. రైల్లో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ వికాస్ కుమార్ ఉన్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. రాష్ట్రపతి భవన్ కు సమీపంలో ఉన్న సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్‌ను ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మెట్రో పనితీరు, ఇతర వివరాలను డీఎంఆర్సీ ఎండీ వికాస్ కుమార్ రాష్ట్రపతికి వివరించారు. అనంతరం కొంతదూరం మెట్రో రైలులో ప్రయాణించారు. అమృత్ ఉద్యాన్‌గా పేరు మార్చిన మొఘల్ గార్డెన్స్‌తో పాటు రాష్ట్రపతి భవన్‌లోని ఇతర ఉద్యానవనాలను ప్రజలు సందర్శించేందుకు వీలుగా 'అమృత్ ఉద్యాన్-2024 ను ఇటీవల ప్రారంభించారు. మార్చి 31 వరకు ఇది ప్రజలకు అందుబాటులో ఉండనుంది. దీని సందర్శనకు వెళ్లే పర్యటకుల కోసం దిల్లీ మెట్రో ఉచిత సేవలు ప్రారంభించింది. సెంట్రల్ సెక్రటేరియట్ నాలుగో గేటు నుంచి ప్రయాణికులు ఉచితంగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లొచ్చని తెలిపింది.

## పథకాలు అందరికీ ఇవ్వాలె..

(మొదటి పేజీ తరువాయి)

చేసిందని..కాంగ్రెస్ గత ప్రభుత్వంలా చేయొద్దని బండి సంజయ్ సూచించారు. ఇదే సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌పై బండి సంజయ్ మండిపడ్డారు. భాష పట్ల నేతలు హద్దుల్లో ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు హద్దు మీరుతున్నారని, సీఎంను చెప్పుతో కొడతా అనడం తప్పని, ఇంతకంటే సిగ్గు చేటు ఉంటుందా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అహంకారం బయటకు వస్తోందని, సీఎం కుర్చీకి గౌరవం ఇవ్వాలని, ముఖ్యమంత్రి నే చెప్పుతో కొడతా అనడం కరెక్ట్ కాదని బండి సంజయ్ అన్నారు. సీఎంను చెప్పుతో కొడతా అనడం తప్పని, ఇంతకంటే సిగ్గు చేటు ఉంటుందా అని ప్రశ్నించారు. ఈనెలలోనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వస్తోంది. ఈలోపే కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు బండి సంజయ్. షెడ్యూల్ వచ్చేదాకా జాప్యం చేసి తప్పించుకునే యోచనలో కాంగ్రెస్ ఉందంటూ ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు బండి. హామీల అమలుపై దృష్టి మళ్లించాలని కాంగ్రెస్ చూస్తుంటే.. గత ప్రభుత్వ తప్పిదాలు బయటకు రాకుండా ప్రజల దృష్టి మళ్లించాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## 10న రాష్ట్ర బడ్జెట్..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఈ సమావేశాల్లోనే బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది.

**స్పీకర్, చైర్మన్ సమీక్ష**

అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై శాసన సభ మీటింగ్ హాల్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమీక్ష నిర్వహించారు. ఎలాంటి లోటుపాట్లూ లేకుండా సమావేశాలను నిర్వహించాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సభ్యుల ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరగా సమాధానాలు ఇవ్వాలని సూచించారు. సమావేశాల సమయంలో సంబంధిత అధికారులు తప్పకుండా అందుబాటులో ఉండాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలోకి మండలి షిఫ్టింగ్ త్వరగా జరిగేలా చూడాలన్నారు. సమావేశాల సమయంలో ధర్నాలు, ర్యాలీలకు అనుమతులపై ఆచితూచి వ్యవహరించాలని సూచించారు. ఇక.. సమావేశాలు జరుగుతున్న సందర్భంలో మంత్రులు అందుబాటులో ఉండేలా చూడాలని, అసెంబ్లీ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. మండలి, శాసన సభకు ఎన్నికైన నూతన సభ్యులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం పెట్టాలని అభిప్రాయపడ్డారు. కాగా.. సమావేశాల సమయంలో అన్ని విభాగాలనూ సమన్వయం చేసేందుకు, త్వరితగతిన సభ్యులకు సమాధానాలను అందించేందుకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాల్సిందిగా సీఎస్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించారు. మంత్రులకు సబ్జెక్టులవారీగా బాధ్యతలు ఇస్తున్నామని.. సభ్యుల ప్రశ్నలకు వీలైనంత త్వరగా సమాధానాలు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎసకు సూచించారు. మండలిని అసెంబ్లీ ప్రాంగణంలోకి త్వరితగతిన షిఫ్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొత్త సభ్యుల కోసం రెండు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.



## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఢోకా లేదు

**మరింత ముందుకు తీసుకుని వెళతాం**

**వచ్చే వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

హైదరాబాద్,ఫిబ్రవరి7 (వెలుతురు): హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఇబ్బంది లేకుండా ముందుకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అభివృద్ధిలో హైదరాబాద్‌ను మరింత సమున్నతంగా నిలుపుతామని అన్నారు. మూసీ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు ఉంటాయని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీ రివ్యూ మీటింగ్ అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... జీహెచ్ఎంసీలో అన్ని అంశాలపై సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడికి ఎలాంటి సమస్య లేదన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేశామని చెప్పారు. జీహెచ్ఎంసీలో రెవెన్యూ పెంచుకోవడానికి ప్రత్యేక పాలసీతో ముందుకు వెళ్ళబోతున్నామన్నారు. అర్బన్ అభివృద్ధి కోసం కేంద్రం సహకారం తీసుకునే ఆలోచనలో తమ ప్రభుత్వం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో తమకు ఎలాంటి విబేధాలు లేవని... అభివృద్ధిలో కేంద్రాన్ని కలుపుకొని వెళ్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిపై రోజూవారీగా సమీక్షలు ఉంటాయని... సమస్యలపై రిపోర్ట్ తయారీ ఉంటుందని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో అధికారులు అలెర్ట్‌గా ఉండాలని సూచన చేశామన్నారు. అప్పులు - ఆస్తులు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం తరహాలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపు ఉంటుందన్నారు. జీహెచఎంసీ సమస్యలపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని ఆదేశించామన్నారు. డబుల్ బెడ్ రూమ్‌లపై త్వరలోనే ప్రభుత్వం పాలసీ ప్రకటన చేస్తుందన్నారు. జీహెచ్ఎంసీ త్రాగునీటి అంశంలో రాజకీయ అపోహలు మాత్రమే అని... ఎలాంటి సమస్యలు లేవన్నారు. వచ్చే వేసవిలో సిటీలో త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాదన్నారు. అధికారుల సమన్వయం కోసం ప్రత్యేకంగా ఓఎస్‌డీని నియమిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

కోటికి పైగా జనాభాతో ఉన్న గ్రేటర్ హైదరాబాద్‌లో రానున్న ఎండాకాలం మంచినీటి ఎద్దడి తప్పదని పలువార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గత వానాకాలం వర్షాలు సరిగా కురవకపోవడంతో కృష్ణా, గోదావరి బేసిన్ ప్రాజెక్టులు అడుగంటుతున్నాయి. దీంతో నిజంగానే మంచినీటి కష్టాలు తప్పదేమోనని జనం ఆందోళన చెందుతున్నారు. దీనిపై హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ వివరణ ఇచ్చారు. ప్రస్తుతం కృష్ణ, గోదావరి, సింగూరు, మంజీరా ప్రాజెక్టుల నుంచి రోజూ దాదాపు 2000 మిలియన్ లీటర్ల నీరు నగరంలోకి సప్లై అవుతోంది. దీన్ని జలమండలి రిజర్వాయర్ల ద్వారా నగరవాసులకు పంపిణీ చేస్తోంది. గతేడాది సరైన వర్షపాతం నమోదుకాకపోవడం నాగార్జున సాగర్, గోదావరి బేసిన్ ప్రాజెక్టులు నిండలేదు. దీంతో ఆ ప్రాజెక్టులు డెడ్ స్టోరేజికి చేరుకుంటే గోదావరి, కృష్ణా పైప్ లైన్ల నుంచి నగరానికి వచ్చే మంచినీటికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ప్రచారాన్ని ఖండించారు మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రస్తుతం గోదావరి, కృష్ణా ప్రాజెక్టుల నీటి నిల్వలు బాగానే ఉన్నాయన్నారు. ఎండాకాలం లో కూడా నగరానికి తాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండే స్థాయిలో నీటి నిల్వలు ఉన్నాయన్నారు.

జీహెచ్ఎంసీ పై ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంచినీటి సరఫరాతో పాటు డిమాండ్‌పై ఆయన జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి, ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎక్కడెక్కడ నుంచి నగరానికి నీరు వస్తుంది.ప్రాజెక్టుల పనులు ఎక్కడ పెండింగ్‌లో ఉన్నాయని ఆరా తీశారు. ఎట్టిపరిస్థితుల్లో నగరవాసులకు నీటి సమస్య రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఏ నీటి ప్రాజెక్టులో అయినా మొదటి ప్రాధాన్యం తాగునీటికేనని.. తమ ప్రభుత్వం నీటి కష్టాలు రాకుండా చూసుకుంటుందని భరోసా ఇచ్చారు. నాగార్జున సాగర్‌లో డెడ్ స్టోరేజ ఉన్నా 437 అడుగుల లోతులో నీరు ఉన్నా నగరానికి మంచినీటిని తీసుకొని వచ్చేలా సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని.. సెప్టెంబర్ నాటికి ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దడి రానుందని కొంత రాజకీయ అపోహలు సృష్టిస్తున్నారని మంత్రి పొన్నం అన్నారు. ఎట్టిపరిస్థితుల్లో నగరంలో నీటి సమస్య రాదని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని మంత్రి నగరవాసులకు భరోసా ఇచ్చారు.



## ఎయిర్‌పోర్టు తరహాలో సికింద్రాబాద్ అభివృద్ధి

**రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను**

**పరిశీలించిన కిషన్ రెడ్డి**

హైదరాబాద్,ఫిబ్రవరి7 (వెలుతురు): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ను అత్యంత అధునాత నంగా తీర్చి దిద్దుతున్నామిన, ఎయిర్‌పోర్టును తలదన్నేలా ఉంటుందని, అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రూ. 750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి జరుగుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయ తరహాలో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మల్టీ లెవల్ పార్కింగ్, విశ్రాంతి గదులు, రూఫ్ టాప్ రైల్వే ట్రాప్ ప్లాట్ ఫారమ్స్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. చాలా తక్కువ సమయంలో వేగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు జరుగుతున్నాయన్నారు. ఎయిర్ పోర్ట్ తరహాలో కొత్త స్టేషన్ రూపుదిద్దుకుంటుందని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేస్తున్నారన్నారు. 2025 నవంబర్ నాటికి పూర్తి అవుతుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ పనులు శరవేగంగా సాగుతున్నాయని, అది కూడా త్వరలోనే పూర్తి అవుతుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామన్నారు.

రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే ఆ ప్రాంతాల దగ్గర కొత్త రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ 22 లిఫ్టులు 30కి పైగా ఎస్కలేటర్లు అందుబాటులోకి వస్తాయని, ప్రయాణికులు నేరుగా స్టేషన్‌లోకి రావడానికి బయటికి వెళ్ళడానికి గగనతలం నుండే ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందన్నారు.

## ఆర్టీసీ బలోపేతానికి కృషి..

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇది నిరంతర పక్రియ అని, అందులో భాగంగా ఈరోజు కొంతమంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్టీసీ సంస్థను తిరిగి తెలంగాణ ప్రజలకు నంబర్ 1 రవాణా సంస్థగా ఉంచే ప్రయత్నం జరుగుతోందన్నారు. గతంలో కరోనా, సమ్మె కారణంగా ఆర్టీసీకి పలు సమస్యలు ఏర్పడ్డాయని, వాటన్నిటిని అధిగమించడానికి ప్రభుత్వ సహకారం తీసుకుంటుందని మంత్రి పొన్నం అన్నారు. నూతనంగా మహాలక్ష్మి కార్యక్రమం ద్వారా ఉచితంగా మహిళలకు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 14 న్నర కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. అక్యూపెన్సీ రేషియో బస్ స్టాండ్‌లు ఖాళీగా ఉన్న పరిస్థితి నుంచి బస్సుల్లో కిక్కిరిసి ప్రయాణం చేస్తున్న సందర్భంలో నూతన బస్సుల కొనుగోలు, నూతన సిబ్బంది నియామకానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేబినెట్ సహకారంతో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మార్గదర్శకంలో ముందుకు వెళుతున్నామని, ప్రజలంతా సహకరించాలని కోరారు. ఆర్టీసీ మనందరిదని దానిని కాపాడుకోవాలన్నారు. ఆర్టీసీని ముందుకు తీసుకుపోవ డంలో అందరి సలహాలు కోరుతూ ఆర్టీసీ సంస్థను ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్పులు చేర్పులు చేసే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## బడ్జెట్ రూ2.70 లక్షల కోట్లు?

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం అమల్లో ఉన్న బడ్జెట్ కంటే ఇది 10 శాతం తక్కువగానే ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఖజానాకు సమకూరుతున్న వాస్తవ రాబడులు, గత ప్రభుత్వం చేసిన వాస్తవ వ్యయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు సమాచారం. అనవసర పటాటోపాలకు పోకుండా, తన ప్రాధమ్యాలను పరిగణనలోకి తీసుకుంటూ సర్కారు చాలా జాగ్రత్తగా బడ్జెట్‌కు రూపమిచ్చి నట్లు తెలిసింది. ఇది తాత్కాలిక బడ్జెటే అయినప్పటికీ.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారి అధికారంలోకి వచ్చినందున.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచితూచి బడ్జెట్‌ను రూపొందించినట్లు సమాచారం. విపక్షాల నుంచి విమర్శలు ఎదురుకాకుండా, సొంత పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు లభించేలా జాగ్రత్తలు తీసుకున్నది. ఆర్థిక శాఖలో పాత అధికారులే ఉన్నప్పటికీ.. ప్రభుత్వం మాత్రం తన ఆరు గ్యారెంటీలతో పాటు, ప్రాధమ్యాలను వివరించి, ఆ దిశగా బడ్జెట్‌ను రూపొందించేలా శ్రద్ధ పెట్టింది. మొదటి సంవత్సరంలోనే అన్ని హామీలను అమలు చేయడం సాధ్యం కాదని, ఈసారి కొన్నింటిని అమలు చేస్తామంటూ ప్రజలకు భరోసా ఇవ్వబోతోంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీల్లో కొన్నింటికి చోటు కల్పించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ శస్త్ర చికిత్స వ్యయ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేత వంటి గ్యారెంటీలను అమలు చేయడానికి వీలుగా బడ్జెట్‌లో నిధులను కేటాయించినట్లు తెలిసింది. ఉచిత బస్సు ప్రయాణానికి రూ.3000 కోట్ల వరకు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. దీనిని ప్రభుత్వ ఖజానా నుంచి ఆర్టీసీకి చెల్లించాల్సి ఉంటుంది. ఇక 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించాలంటే ప్రభుత్వానికి భారంగా పరిణమించనుంది. దీనికోసం రూ.4000 కోట్లకు పైగానే విద్యుత్తు పంపిణీ సంస్థలకు చెల్లించాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. కల్యాణమస్తు పథకం కింద రూ.1,00,116 నగదును అందిస్తూనే.. తులం బంగారాన్ని కూడా ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. అంటే.. ఒక్కొక్క లబ్ధిదారుకు దాదాపు రూ.1.70లక్షలను వెచ్చించాల్సి ఉంటుంది. వివిధ శాఖలు అందజేసిన బడ్జెట్ ప్రతిపాదనలను కూడా పక్కాగా లెక్కించి, పరిగణనలోకి తీసుకున్నారు. ప్రతిపాదించే బడ్జెట్ 100 శాతం వ్యయమయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది.

**గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని..**

2023-24లో బీఆర్ఎస్ సర్కార్ రూ.2,90,396 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఏపీ నుంచి విద్యుత్తు సంస్థల బకాయిల తాలూకు రూ.17,828కోట్లు, గ్రాంట్లు, కాంట్రిబ్యూషన్ల కింద రూ.40వేలకోట్లు వస్తాయని అంచనా వేసింది. ఆ నిధులు అందేవి కావన్న విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నది. 2022-23లో రూ.2.56లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన బీఆర్ఎస్.. రూ.2లక్షల కోట్లనే ఖర్చు చేయగలిగింది. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, సర్కారు తన ప్రాధమ్యాలను పరిగణనలోకి తీసుకుని ఈసారి బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిసింది.

## దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ కుట్ర..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ప్రసంగంపై కొందరు అభిప్రాయాలు చెప్పారు. మరికొందరు విమర్శించారు. గతంలో నా ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. వారు నా మాటలు వినేందుకు సిద్ధంగా లేరని తెలుసు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే జవాబుదారీ. ఆ పార్టీవన్నీ పనికిరాని ఆలోచనలు. ఉత్తరం, దక్షిణం పేరుతో దేశాన్ని విడదీయాలని చూస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో జరిగే చివరి సమావేశాలు కావడంతో దేశాభివృద్ధి సహా, పొలిటికల్ అంశాలను సైతం టచ్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ తీరును తూర్పారబట్టడంతో పాటు దక్షిణాది రాష్ట్రాలపైనా మాట్లాడారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. తమకు అన్ని రాష్ట్రాలు సమానమే అని పేర్కొన్నారు. కరోనా ముందు ప్రపంచం ఓడినప్పటికీ భారత్ గెలిచిందన్నారు. ఇందులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. ఈ కారణంగానే జీ20 భేటీలను దేశంలోని అనేక ప్రాంతాల్లో నిర్వహించామన్నారు. దేశం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రాలకు కావాల్సినన్ని నిధులు ఇస్తామని, ఫెడరలిజానికి తమ మద్దతు ఉంటుందన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇలాగే పనిచేశానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. నిధులు రావడం లేదని ఢిల్లీలో ఒక రాష్ట్రం ధర్నాకు దిగడం తనకు బాధకలిగించిందని ప్రధాని మోదీ అన్నారు. తమకు రాష్ట్రాలపై వివక్ష లేదన్నారు. దక్షిణ భారతం కావాలని ధర్నా చేస్తారా అని ప్రశ్నించారు. 'బొగ్గు తమ రాష్ట్రంలో ఉంది.. మేమే వాడుకుంటామంటే ఎలా నదులు మా రాష్ట్రంలో ఉన్నాయి మేమే వాడుకుంటామంటే కుదురుతుందా? మా రాష్ట్రం.. మా ట్యాక్స్ అంటారు.. ఇదక్కడి వితండవాదం. దేశం అంటే దేహం లాంటిది.. అన్ని ప్రాంతాలను సమానంగా చేస్తాం. రాష్ట్రాల హక్కులను అన్నిస్థాయిలో కాపాడుతాం' అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మన దేశ భూభాగాల్లో చాలా వరకు కాంగ్రెస్ శత్రువులకు అప్పగించింది. మన సైన్యం ఆధునికీకరణను నిలిపివేసింది. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టింది. అలాంటి కాంగ్రెస్ జాతీయ భద్రత గురించి మాకు పాఠాలు చెబుతోందని ప్రధాని మోడీ మండిపడ్డారు. కాంగ్రెస్‌లో వారి నాయకులు, విధానాలకే ఎలాంటి గ్యారంటీ లేదు. అలాంటి వారు మోదీ గ్యారంటీలను ప్రశ్నిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ, ఎస్టీలకు అన్ని పదవుల్లో విశేష ప్రాధాన్యం ఇచ్చాం. తొలిసారి ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతిని చేసింది ఎన్డీయే ప్రభుత్వం. కాంగ్రెస్ పాలకులు వారి కుటుంబీకులకు మాత్రమే అత్యున్నత పురస్కారాలను అందించారు. 1990లో కేంద్రంలో మా మద్దతుతో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను 'భారతరత్న'తో సత్కరించిందని మోదీ గుర్తుచేశారు. ఇటీవల పశ్చిమ బెంగాల్ నుంచి కాంగ్రెస్‌కు ఓ సవాల్ ఎదురైందని పరోక్షంగా మమతా బెనర్జీ వ్యాఖ్యలను ప్రస్తావించారు. హస్తం పార్టీ 40 స్థానాలు కూడా సాధించలేదని అన్నారు. కనీసం మీరు 40 సీట్లయినా గెలవాలని నేను కోరుకుంటున్నా అని ప్రధాని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభలో ఇటీవల ఖర్గే చేసిన ప్రసంగాన్ని కూడా ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో మాకు 400 సీట్ల మెజార్టీ వస్తుందని ఖర్గే అంచనా వేశారు. అది మాకు ఆశీర్వాదంగా భావిస్తున్నా. కచ్చితంగా ఆయన అంచనా నిజమవుతుంది. ఆరోజు ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఆయనకు అంత స్వేచ్ఛ ఎలా లభించిందని నేను ఆశ్చర్యపోయా. బహుశా ఆ రోజు వారి స్పెషల్ కమాండర్లు ఇద్దరు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌ను ఉద్దేశిస్తూ ఆ రోజు సభకు రాలేదేమో అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ పదే పదే ఒకే ఉత్పత్తి ని ఆవిష్కరించాలని ప్రయత్నిస్తోంది. అందుకే వారి దుకాణం మూతబడుతోంది. వారు తమ యువరాజును స్టార్టప్‌గా తీసుకురావాలని భావిస్తున్నారు. కానీ, ఆయన కనీసం దేన్నీ స్టార్ట్ చేయడు అని ఎద్దేవా చేశారు. రాజ్‌పథ్‌ను కర్తవ్యపథ్‌గా ఎందుకు మీరు మార్చలేదు? వార్ మెమోరియల్ ఎందుకు ఏర్పాటు చేయలేదు? ప్రాంతీయ భాషలపై ఎందుకు దృష్టి పెట్టలేదు? అని మోదీ ప్రశ్నించారు. కులగణన అంటూ కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్‌పై మోదీ మాట్లాడుతూ, దళిత్-పిచ్ఛా-ఆదివాసీలకు కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకమేనని ఆరోపించారు. ఎలాంటి రిజర్వేషన్లను, ముఖ్యంగా ఉద్యోగాల్లో కోటాకు తాను వ్యతిరేకమని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అప్పటి ముఖ్యమంత్రులకు లేఖ రాసారని, ఈ వర్గాలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇస్తే పని ప్రమాణాలు తగ్గిపోతాయని నెహ్రూ భావనగా ఉండేదన్నారు. ఒకప్పుడు వాళ్లే కాదనుకున్న ఈ డిమాండ్‌ను ఇప్పుడు వాళ్లే ప్రస్తావిస్తున్నారని ఎద్దేవా చేశారు. శామ్ పిట్రోడాను ప్రధాని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ మార్గదర్శకులలో ఒకరు అమెరికాలో కూర్చుంటారని, ఇటీవల ఆయన రాజ్యాంగ రూపకల్పనలో బాబాసాహెబ్ అంబేద్కర్ పాత్రను తక్కువ చేస్తూ, నెహ్రూ చాలా కీలక పాత్ర పోషించారంటూ చెప్పారని అన్నారు. కేంద్రంలో తమ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడానికి ఇంకెంతో దూరం లేదని ప్రధాని మోదీ అన్నారు. కొందరు దీనిని మోదీ 3.0 అని అంటున్నారని చెప్పారు. మోదీ 3.0లో వికసిత్ భారత్‌ను మరింత పటిష్టం చేస్తామని, రాబోయే ఐదేళ్లలో మెడికల్ కాలేజీలు పెరుగుతాయని, అనేక మంది డాక్టర్లు వస్తారని, చికిత్స ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు. యోడీ ప్రసంగిస్తున్నంతసేపు అధికార పార్టీ ఎంపిలు బల్లలు చరిచి సంతోషం.... వ్యక్తం చేశారు.



# పగిలిన పైప్‌లైన్: నీరు వృథా

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**
బుధవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 7 లో వెళ్తుండగా అక్కడున్న త్రాగునీరు పైప్లైన్ పగిలి నీరు వృథా అవ్వడం చూసి వెంటనే మేనేజర్ మహేందర్ రెడ్డి కి ఫోన్ చేసి వాళ్లని అక్కడ పిలిపించి దాన్ని సరి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, మహేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి 2024 క్యాలెండరును ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ జిల్లా వెలుతురు ఫిబ్రవరి 07:**
జనగామ జిల్లా కేంద్రంలోని ఉషోదయ ఫంక్షన్ హల్‌లో బుధవారం మాజీ మంత్రి



వర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావ్, జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా 2024 సం.నూతన క్యాలెండరును ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి కడియం శ్రీహరి గారు, మాజీ ప్రభుత్వ విప్పు వెంకటేశ్వర్లు, ఇతర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చీఫ్ రేషన్ ఆఫీసర్ జి.ఫణింద్ర రెడ్డిని కలిసిన ముజీబ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**
టీఎన్జీవో యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్. ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో బుధవారం రోజున నూతనంగా నియమితులైన చీఫ్ రేషన్ ఆఫీసర్ శ్రీ జి.



ఫణింద్ర రెడ్డి గారిని కలిసి శుభకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, కేంద్ర సంఘ నాయకులు పర్వతాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ గారు మీడియాతో మాట్లాడుతూ నూతన చీఫ్ రేషన్ ఆఫీసర్ శ్రీ. జి.ఫణీంద్రారెడ్డి ఆధ్వర్యంలో శాఖ మరింతగా మెరుగుపడుతుంది ఆశాభావం వ్యక్తం చేశారు.

# టీఎన్జీవోస్‌లో సభ్యత్వం తీసుకున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎంబీ కృష్ణ యాదవ్ గారు, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ లో గత 18 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో సహాయ శిక్షణ అధికారులుగా పనిచేస్తూ ఈ మధ్యకాలంలో శ్రీ ఎల్ సుధాకర్ రెడ్డి గారి అధ్యక్షతన మరియు వారి కార్యవర్గంతో రెగ్యులరైజ్ అయినటువంటి 230మందికి ఉద్యోగులకు శుభాకాంక్షలు చెప్పుతూ రెగ్యులరైజ్ అయిన వెంటనే




టీఎన్జీవోస్‌లో సభ్యత్వం తీసుకున్నందుకు మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరంలో వైస్ ప్రెసిడెంట్‌గా ఎల్ సుధాకర్ రెడ్డి మరియు జాయింట్ సెక్రటరీగా చాంద్బాషాలు నియమితులైనందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అదే విధంగా ముందు ముందుగా కూడా డిపార్ట్మెంట్‌కి మరియు సంఘానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సుధాకర్ రెడ్డిని మరియు సంఘ సభ్యులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారులు జాకీర్ హుస్సేన్ ,బి శ్రీనివాస్,మరియు సయాశిక్షణ అధికారులు సుదర్శన్, శివ నాయక్, ప్రవీణ్ రెడ్డి, బాలవర్ధిరాజు, శ్రీదేవి, జ్యోతి, పాల్గొన్నారు.




# ఢిల్లీలోనీ జంతర్-మంతర్ వద్ద భారీ మహాధర్నా

**నిర్వహించిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్**

**తెలంగాణ చట్టసభల్లో బీసీల వాటా సాధన కోసం దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడుతం**

**మహిళా రిజర్వేషన్లలో ఓబిసి మహిళలకు సబ్ కోట సాధన కోసం, విద్య, ఉద్యోగ రంగాలలో బీసీలకు 50% రిజర్వేషన్ల కోసం బిల్లును ప్రవేశపెట్టాలి**

**కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో ప్రత్యేక బీసీ మంత్రి శాఖను ఏర్పాటు చేయాలి.**

**న్యూఢిల్లీ, వెలుతురు ఫిబ్రవరి 07:**
ఢిల్లీ లోనీ జంతర్-మంతర్ వద్ద భారీ మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది,

ఈ కార్యక్రమానికి పలువురు బిసి ప్రజా ప్రతినిధులు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ గారు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల రామకృష్ణ గారు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నేషనల్ కోఆర్డినేటర్ డా:పులి అనిల్ కుమార్ గారు, ఆర్,పి,పార్టీ ఏపీ,టీఎస్, ఇంచార్జ్ పేరం శివ నాగేశ్వరరావు, ఆలిండియా గౌడ్ అసోసియేషన్ కో ఆర్డినేటర్ కోళ్ల ఈశ్వర్ ప్రసాద్, జెర్రిపోతుల పరశు రాం,బీసీ మహిళ సంఘం జాతీయ అధ్యక్షురాలు రోజా శ్రీ నేత, బీసీ మహిళ జాక్ మట్ట జయంతి గౌడ్, పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు, అనంతరం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీల జనాభా 63% బీసి లభిస్తున్న రిజర్వేషన్ 27% అమలవుతున్నది 15%, ఇక మేలుకోకపోతే బీసీలు భవిష్యత్తుకు భారతదేశంలో బీసీ కులాల లెక్కలు లేకపోవడం వలన దేశంలో 63% శాతం అనగా సగభాగంపైనే ఉన్న బీసీ కులాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. సామాజికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో బీసీ కులాల వారు తీవ్రంగా అణచివేతకు గురవుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా, జనాభాలో అత్యధికశాతం ఉన్న బీసీ కులాల జన గణన జరపకపోవడం వలన బీసీ ప్రజలు మన దేశ స్వతంత్ర ఫలాలు అనుభవించడం లేదు. దేశంలో బీసీలకు ఒక న్యాయం, ఇతర వర్గాలకు ఒక న్యాయం జరుగుతోంది. ప్రస్తుతం 75 సంవత్సరాలుగా పాలన సాగిస్తున్న పాలకులు దేశవ్యాప్త సమగ్ర కులగణన చేయకుండా కుట్రలు చేస్తున్నారు. గత సంవత్సరం 90 ఏళ్ల తరువాత బీహార్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కులగణన చేపడితే 63% బీసీలు వున్నారని తేలడంతో ప్రపంచం నిర్ఘాంతపోయింది. అంటే దాదాపుగా దేశజనాభాలో 63 శాతం బీసీలు వున్నారని మనకు అర్థమవుతోంది. బ్రిటిష్ ఇండియా పాలనలో ఆరుసార్లు 1881 నుండి 1931 వరకు దేశంలో ఉన్న దాదాపు 6500 కులాలను కుల ఆధారిత జనగణన ద్వారా లెక్కలు చేశారు. కానీ భారతదేశంలో స్వదేశీ పరిపాలన అమలులోకి వచ్చిన తర్వాతే కుల ఆధారిత జనగణన చేయకుండా కుట్రలు చేస్తున్నారు.

మన దేశంలో చెట్లకు, పుట్టలకు, జంతువులకు, క్రిమికీటకాలకు కూడా లెక్కలు ఉన్నాయి కానీ, బీసీ ప్రజలకు మాత్రం లెక్కలు లేకుండా పాలకులు కుట్రలు




చేశారు. 2011లో యుపిఏ ప్రభుత్వ హయాంలో సోషియో ఎకనామిక్ కాస్ట్ బేస్డ్ సెన్సెస్ జనాభా లెక్కలు చేసినా, వాటిని బయట పెట్టలేదు. 2018లో సాక్షాత్తూ అప్పటి కేంద్ర హోంమంత్రి రాజనాథ్ సింగ్ 2021లో జరుగబోయే దేశవ్యాప్త జనాభా లెక్కలలో, బీసీ కులాల లెక్కలు చేస్తామని ప్రకటించారు. అందువల్లనే బీజేపీ పార్టీకి 2019 ఎన్నికలలో 300పైగా ఎంపీ స్థానాలను బీసీప్రజలు కట్టబెట్టారు. నరేంద్రమోడీ గారు బీసీలలో ఎంబీసీ కులానికి చెందిన వ్యక్తి కావడం వలన, ఆయన దేశానికి ప్రధానమంత్రి అయితే బీసీల కష్టాలు తీరుతాయి అని భారతదేశంలో ఉన్న 80 కోట్ల మంది బీసీ ప్రజలు భావించారు. కానీ వాళ్ల ఆశలు అడియాసలు అయి, దేశంలో బీసీల పరిస్థితి పెనం పైనుంచి పొయ్యిలో పడ్డట్టయ్యింది. ఎన్నో సార్లు భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు బీసీలకు పెంచాలి అని మేధావులు,

ఉద్యమకారులు కేసులు వేసినప్పుడు కులాల జనాభా లెక్కలు ఉంటే రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచవచ్చు అని పలుమార్లు వెల్లడించింది. అయినా ఈ ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లయినా లేదు. బీసీ ఓటు బ్యాంకు కావాలి కానీ, బీసీ కులాల గణన, బీసీల సంక్షేమం ఈ ప్రభుత్వాలకు అవసరం లేదు. ఈ విషయాన్ని దేశవ్యాప్త ఉద్యమంగా ముందుకు తీసుకువెళ్లేందుకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం 'ఛలో ఢిల్లీ' కారక్రమాన్ని చేపట్టింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ బీసీ కులగణన చేసి బీసీ ప్రజల హక్కులు, బీసీల వాటా విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో బీసీలకు న్యాయం చేయాలని, లేనియెడల దీన్ని దేశవ్యాప్త ఉద్యమంగా తీసుకెళుతామని హెచ్చరిస్తూ, దేశవ్యాప్త కులగణన చేయాలని, చట్టసభల్లో బీసీల వాటా కోసం డిమాండ్ చేస్తూ పార్లమెంట్లో ప్రాతినిధ్యం వున్న అన్ని ప్రధాన పార్టీల ప్రతిపక్ష నాయకులను, ఎంపీలను కలిసి చట్టసభల్లో బీసీల దామాషా ప్రకారం వాటా, దీన్ని దేశవ్యాప్త ఉద్యమంగా మలుస్తాం! దేశవ్యాప్త కులగణన చేయని యెడల బీసీల చేతిలో బీజెపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి, ఓయూ జాక్ కన్వీనర్ పాలడుగు శ్రీనివాస్, హిందు బీసీ విద్యార్థి మహా సభ అధ్యక్షులు నగిరి ప్రవీణ్ కుమార్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ పెంట అజయ్ పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి దేశగాని నాగరాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గిరగని క్రాంతి కుమార్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గిరగని భిక్షపతి గౌడ్, తెలంగాణ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తవతం సత్యం, తెలంగాణ బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కల్ల నరసింహులు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నాగుల మహేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొన్నం ఉపేందర్ నాయుడు, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ కాల్వ మధుబాబు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాల్వ కిషన్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా బడ్జెట్‌లో విద్యకు 15% నిధులు కేటాయించాలి

**బాలల హక్కుల సంక్షేమ సంఘం డిమాండ్**

**వెలుతురు హైదరాబాద్ ఫిబ్రవరి 07:**
బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యా ప్రగతికి ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా శాసన సభలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో విద్యకు 15% నిధులు కేటాయించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బీహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. రఘునందన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.



పాఠశాలలకు కనీస మౌళిక వసతులు కల్పించాలని, గతంలో ఉన్న విధంగా పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల ను తొలగించి గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు ఆ బాధ్యత అప్పగించింది. ఐతే ఇది అదనపు బాధ్యతగా భావించిన గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు పాఠశాలల వైపు తొంగిచూడలేదు. దాంతో పాఠశాలల్లో పారిశుధ్యం పడకేసింది. విధిలేక ఉపాధ్యాయులు, విద్యార్థులు తామే చీపుర్లు పట్టి తరగతి గదులు, గ్రౌండ్ శుభ్రం చేసుకుంటున్నారు. బలపం పట్టాల్సిన చేతులతో చీపుర్లు పట్టించింది గత బిఆర్ ఎస్ ప్రభుత్వం. కాబట్టి ఈ సారైనా విద్యారంగానికి సరిపోను నిధులు కేటాయించాలని కోరుతున్నాము. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం దుస్తులు సరఫరా చేయాలని కోరారు.

# ఓట్లు వద్దనుకుంటే ఎల్ఆర్ఎస్ బలవంతంగా వసూల్ చేయండి

**నారగొనీ ప్రవీణ్ కుమార్ ప్రెసిడెంట్, తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్**

**వెలుతురు హైదరాబాద్ ఫిబ్రవరి 07:**
గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ చేస్తాం అని ఎల్ ఆర్ ఎస్ లేని ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లు బంధు చేయడం జరిగింది.



తెలంగాణ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ రియల్టర్స్ ఎల్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని ధర్నాలు చేయడం తో బాటు,ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు 10, వేల మంది రావడంతో అప్పటి ప్రభుత్వం వెనకకు తగ్గి ఎల్ ఆర్ ఎస్ లేకున్నా రిజిస్ట్రేషన్ లు చేయడం మొదలు పెట్టింది, సుమారు 26 లక్షల మంది ధరకాస్తు దారులకు ఉపశమనం కలిగింది, దశాబ్దాల క్రితం ప్రజలు కొనుక్కున్న ప్లాట్ల కు ఎల్ ఆర్ ఎస్ కట్టమనడం సమంజసం కాదు

ఎల్ ఆర్ ఎస్ కడితే ప్లాట్లు లీగల్ అవుతాయి లేకుంటే లీగల్ కావు అనే ప్రచారం చేశారు అలాంటప్పుడు రుపాయో రెండు రుపాలో తీసుకొని రెగ్ల రైజ్ చేయండి, ప్రజలు గ్రామ పంచాయితీ లేఅవుట్లలో ప్లాట్లు కొనడానికి ముఖ్య కారణం తక్కువ ధర ఉంటాయి , మరియు గ్రామ పంచాయితీ సెక్రటరీ,సర్పంచ్ సంత కాలతో బాటు సబ్ రిజిస్ట్రార్ ఆపీస్ లో రిజిస్ట్రేషన్ చేసారు ఈ రిజిస్ట్రేషన్ లకు ఫీజు కూడా చెల్లించారు,చాలా ప్లాట్లు పలు మార్లు రిజిస్ట్రేషన్ లు అయినవి, ప్రభుత్వానికీ ఆదాయం కావాలనుకున్న ప్పుడల్లా ఎల్ ఆర్ ఎస్ ను ముందుకు తీసుక వస్తున్నారు,ప్రజల వద్ద పైసలు ఉన్నపుడు లేదా? ఇంటి పర్మిషన్ కు వెళ్ళినప్పుడు ఎల్ ఆర్ ఎస్ కడుతారు, ప్రస్తుతం ఇంటి పర్మిషన్ కోసం వెళ్ళితే ఎల్ ఆర్ ఎస్ వసూల్ చేస్తున్నారు కావున ప్రభుత్వం బలవంతపు వసూళ్ల కు పాలు పడితే 26 లక్షల ధరకాస్తు దారులు భవిషత్ లో జరగబోవు ఎన్నికలలో ఈ ప్రభుత్వానికీ ఓటు వేయరు.

# సంపాదకీయం..

## గత పాలకుల పాపాలను ఎండగట్టాల్సిందే!

వేసవి ప్రారంభానికి సూచికగా శివరాత్రికి ముందే సూరీడు మెల్లగా వేడెక్కుతున్నాడు. ఎండలు బాబోయ్ అనేలా సూర్యగమనం మొదలయ్యింది. ఇక ఈయేడు కూడా ఎండలు మండించనున్నాయి. ఇదే క్రమంలో ఎన్నికల వేడి కూడా అంటుకుంటోంది. ఏప్రిల్‌లో ఎండలు సుర్రుమనేనాటికి ఎన్నికల వేడి కూడా తారా స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. తాజాగా తెలంగాణలో ఈ వేడి మరింత రాజుకునే అవకాశం ఉంది. ఓ వైపు పార్లమెంట్ ఎన్నికలకు ముందే తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అయినప్పటికీ, ఇప్పటికే శ్వేతపత్రాలతో గత కెసిఆర్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగట్టింది. ఇప్పుడు మరోమారు కాళేశ్వరం సహా అనేక ప్రాజెక్టుల్లో అవినీతి, ధరణి వంటి సమస్యలను ప్రస్తావించడం ద్వారా బిఆర్‌ఎస్‌ను ఎండగట్టడానికి సిద్దం అవుతోంది. ఈ క్రమంలో కృష్ణాప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడంపై ఎదురుదాడికి బిఆర్‌ఎస సిద్దం అవుతోంది. దీంతో ఈ సమావేశాలు వాడీవేడీగా సాగనున్నాయి. కెసిఆర్ అసెంబ్లీకి హాజరవుతారని అంటున్నారు. విపక్షం రేవంత్‌ను రెచ్చగొట్టి ట్రాప్‌లో పడేయాలని చూస్తుంది. అలాంటి ట్రాప్‌లో పడకుండా రేవంత్ రెడ్డి హుందాగా ఉండాలి. ఎందుకంటే రెచ్చగొట్టి రెచ్చిపోయేలా మాట్లాడించేలా చేస్తారని గుర్తించాలి. అయితే ఎన్నికల సమయంలో ఎలాంటి భాష వాడినా, ఎలాంటి విమర్శలు చేసినా చెల్లుతుంది. అధికారంలోకి వచ్చినందున సిఎం రేవంత్ రెడ్డి భాష విషయంలో సంయమనం పాటించాల్సిందే. హుందాగా ఉండాల్సిందే. మాటలను కూడా పరుషంగా వాడినా..అందులో అసభ్యత లేకుండా చూసుకోవాలి. రేవంత్ రెడ్డి రెండు నెలల పాటు సంయమనంగా ఉండగలిగారు. కానీ ఇప్పుడు ఆయన కొద్దగా మాటలతో కట్టు తప్పుతున్నారు. దారుణమైన భాషతో కేసీఆర్ పై ,బీఆర్ఎస్ పై విరుచుకపడుతున్నారు. ఆ భాష గతంలో కేసీఆర్ వాడిందేనని సమర్థించుకుంటున్నారు. రాజకీయాలు హుందాగా ఉండాలి. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ప్రజల ముందుంచాలి. తప్పు ఎవరిది ఒప్పు ఎవరిది అనేది.. నిజాలన్నీ ప్రజల ముందు పెడితే అర్థం చేసుకుంటారు. అందుకు అసెంబ్లీని వేదికగా చేసుకోవాలి. ఇంద్రవెల్లిలో నిర్వహించిన తెలంగాణ పునర్ నిర్మాణ సభలోనూ రేవంత్ రెడ్డి మాటలు తూలారు. ప్రభుత్వాన్ని పడగొడతామని మాట్లాడున్నారని వారిని పండబెట్టి తొక్కుతామని కట్టేసికొడతామని హెచ్చరికలు జారీ చేశారు. అయితే రెచ్చగొట్టేందుకు బిఆర్‌ఎస్ సిద్దంగా ఉంది. వారి ట్రాప్‌లో పడి రెచ్చిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఎంగా రేంవత్ రెడ్డిపై ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అనేది ఎప్పుడూ ప్రభుత్వాలను ఇరుకున పెట్టడానికే ప్రయత్నిస్తుంది. కెసిఆర్ అధికారంలో ఉండగా ప్రతిపక్షాలకు మాట్లాడనిచ్చే అవకాశం ఇవ్వలేదు. అసెంబ్లీలో ఏది మాట్లాడినా మైక్ ఇవ్వలేదు. ఇప్పుడు స్వేచ్ఛ ఇచ్చారు గనక బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు చాన్స్ వస్తే వదులుకోరని అందరికీ తెలుసు. తన ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన పని సీఎం మీదనే ఉంటుంది. కానీ మాటలు జారడం వల్ల ప్రతిపక్షానికి దొరికిపోతారు. విలువల పతనం కొనసాగుతుందన్న ఆందోళన ప్రజాస్వామ్య వాదుల్లో వినిపిస్తోంది. ముఖ్యమంత్రి స్థానానికి ఓ గౌరవం ఉంటుంది. దాన్ని కాపాడాల్సిన బాధ్యత.. ఆ సీటులో కూర్చున్న వారికే ఉంటుంది. నాడు కేసీఆర్ అలా చేశారని ఈ రోజు రేవంత్ రెడ్డి అంతకు మించి చేస్తే..రేపు వచ్చే వాళ్లు మరింత దిగజారుస్తారు. అప్పుడు పోయేది ఆయా వ్యక్తుల పరువు కాదు.. సీఎం హోదా పరువని గుర్తించుకోవాలి. ఇకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు కక్ష సాధింపులకు పాల్పడతారని అందరూ అనుకున్నారు. కానీ ఆయన అలాంటి కక్ష సాధింపులకు ఇంకా పాల్పడలేదు. అలాంటివేమీ ఉండవని ఆయన చెప్పారు. రెండు నెలలపాటు అలాగే పరిపాలనచేశారు. ఎందుకంటే కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు ఎక్కువ. తెలంగాణలో కూడా అదే పరిస్థితి. కానీ రేవంత్ చాలా సున్నితంగా వ్యవహారాలను చక్కదిద్దుకుంటూ వెళ్తున్నారు. ఐఎఎస్,ఐపిఎస్, దిగువ స్థాయి పోలీసు అధికారుల పోస్టింగ్‌లు, పదోన్నతులు, భూముల వివాదాలు వంటి విషయంలో ఎక్కడా పార్టీ నేతల్ని కూడా నొప్పించకుండా.. అలాగని పైరవీలకు తలొగ్గకుండా పని చేసుకుంటూ పోతున్నారు. విధాన పరమైన నిర్ణయాల విషయాల్లో కూడా ఆయన తొందరపాటు ప్రదర్శించడం లేదు. పరిస్థితుల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీ జీతాలిస్తున్నారు. నిధుల అందుబాటును బట్టి రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. నామినేటెడ్ పదవుల విషయంలోనూ లౌక్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను గవర్నర్ తమిళిసై అంగీకరించేలా చేయడంలో ఆయన అంతులేని లౌక్యాన్ని ప్రదర్శించారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గతంలో తమిళిసై ప్రభుత్వ ప్రతిపాదనలు అనేకం పెండింగ్‌లో పెట్టారు. ఎంఎల్‌సిలుగా ప్రొ.కోదండరాం, అమీర్ అలీఖాన్ ఎంపిక సులభమయ్యేలా సఫలీకృతమయ్యారు. తర్వాత కోర్టు స్టేటస్ కో విధించింది. అది వేరే విషయం. కేంద్రంతో కూడా ఘర్షణ పూరిత వైఖరి కాకుండా సయోధ్యతో వ్యవహరిస్తూ మెహదీపట్నంలో ప్రధాన సమస్యగా ఉన్న స్కైవాక్ నిర్మాణానికి ప్రధాన ఆటంకంగా ఉన్న రక్షణ శాఖ భూములను అప్పగించేలా చేయడంలో విజయ వంతమయ్యారు. మెట్రో రెండో దశ విస్తరణ లోనూ ఆయన రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు పెద్దపీట వేయలేదు. లోక్‌సభ ఎన్నికలు జరిగే ఏప్రిల్‌లోపు, ఎన్నికల కోడ్ వచ్చేలోపు మరికొన్ని హామీలు అమలు చేయడం ద్వారా ప్రజల విశ్వాసం పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో గత ప్రభుత్వ తప్పిదాలను కూడా ఎండగట్టాల్సిందే. అప్పుల పైనా నిలదీయాల్సిందే. అందుకు తగు విధంగా సన్నద్దం కావాలి. విపక్షాన్ని దోషిగా నిలబెట్టాల్సిందే. తెలంగాణను అభివృద్ధి చేశామన్న ముసుగులో అప్పులు చేసిన బిఆర్‌ఎస్‌ను ప్రజలముందు దోషిగా నిలబెట్టే క్రమంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు సమిష్టిగా పోరాడాలి.



## జంతర్ మంతర్ కాదిది - జగమెరిగి వాస్తవమైనది

- శ్రీతేజ కలం

నీడ జాడల మాయా తిమిరం
నిన్న నేడుల అనుభవ దూరం !!

మంచి చెడుల నిత్య పోరాటం
ఉన్నది లేదని అపార్థ సంక్షోభం !!

నలుపు తెలుపుల కాల గమనం
గెలుపు ఓటముల ధర్మ నియమం !!

అమృత ఆలస్య బద్ధక జాప్యం
బొమ్మ బొరుసుల అదృష్ట దృశ్యం !!

కిందా పైనల నిరర్థక తూకం
తక్కువ ఎక్కువల వ్యర్థ ప్రళయం !!

నేను నేనే సంకట అంధకారం
దగ్గర దూరముల బంధ సంబంధం !!!



- శశికాంత్ మెంచు
(91)789-316-9944

# మేడారంలో జనజాతర సందడి

ములుగు జిల్లా మేడారంలోని కన్నెపల్లిలో గుడిమెలిగే పండుగ ప్రారంభమైంది. మేడారంలోని సమ్మక్క, కన్నెపల్లిలో సారలమ్మ ఆలయాల్లో పూజారుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారం మహాజాతర ప్రారంభానికి నాందిగా గుడిమెలిగే పండుగ చేస్తామని పూజారులు తెలిపారు. గుడిమెలిగే పండుగలో భాగంగా సమ్మక్క, సారలమ్మ ఆలయాల పైకప్పులను గడ్డితో పూజారులు కప్పారు. సమ్మక సారలమ్మ జాతర ఉండడంతో భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. భక్త జనసందోహంతో మేడారం సందడిగా మారనుంది. పెద్ద ఎత్తున్న బంగారాన్ని సమ్మక సారలమ్మకు భక్తులు సమర్పిస్తుంటారు. ప్రభుత్వం కూడా సదుపాయాలు కల్పించి, భక్తులకు ఇబ్బదులు రాకుండా చేస్తోంది. రెండేళ్ల కోమారు జరగే సమ్మక్క, సారలమ్మ జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా ఘనతను చాటుకోనుంది. ఉత్తరాదిలో జరిగే కుంభమేళాకు తీసిపోని విధంగా ప్రజలు ఈ జాతరను ఆరాధిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తజనులు పోటెత్తుతున్న తీరు చూస్తుంటే మేడారంనకు ఉన్న ప్రత్యేకత వేరుగా చెప్పనక్కరలేదు. రెండేళ్లకు ఒకసారి వచ్చే జాతర కావడంతో పాటు తెలంగాణ గిరిజన జాతర కావడంతో ప్రపంచ గుర్తింపు దక్కింది..మేడారం ఉత్సవానికి జాతీయ హోదా రావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటు న్నారు. అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటి నుంచే కృషి చేయాల్సి ఉంది. ప్రజల్లో ఎంతో భక్తి విశ్వాసం ఉంటే తప్ప ఈ జాతరకు ఇంతటి ఆదరణ దక్కదు. లక్షలాదిగా ప్రజలు నాలుగు రోజులుగా తరలివచ్చి గద్దెలను దర్శించుకుని అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తారు. అన్నింటికి మించి ప్రభుత్వం ఇక్కడ చేసిన ఏర్పాట్లు అమోఘం. ముఖ్యంగా మంత్రులు సీతక్క, కొండా సురేఖలు అన్నీ తామై అధికారులను నడిపిస్తున్నారు. ఏటా లక్షలాదిగా తరలివచ్చిన భక్త జనం అమ్మవార్లను దర్శించుకుం టున్నారు. మొక్కులు, పూజలతో మేడారం ఆధ్యాత్మిక వనంగా మారుతోంది. ఇక్కడి రావడం ఎంతో అదృష్టమని అత్యధికులు ఆనందపారవశ్యం చెందుతారు. ఆ అనుభూతి మాటల్లో చెప్పలేమంటున్నారు. చిన్నపాటి కుగ్రామంలో లక్షలాది మందికి అధికారులు సకల ఏర్పాట్లు చేయడమంటే ఒక సవాలే. అయినా దానిని సక్రమంగా చేపట్టిన తీరు అభినందించకుండా ఉండలేం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక సౌకర్యాలు అనుకున్న స్థాయిలో లేకున్నా ఎక్కడా ఇబ్బందులు రాకుండా అధికారులు తమ ప్రతిభను, చిత్తశుద్దిని రెండేళ్లకోమారు చాటుకుంటున్నారు.

అధికారులు కూడా అంకితభావంతో పని చేస్తారు. సమైక్య రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతరకు దక్కాల్సిన ప్రాముఖ్యం దక్కకుండా పోయింది. తెలంగాణ ఆత్మగౌరవానికి నిజమైన ఘన వారసత్వాన్ని అందించిన మహాతల్లుల జాతర ఏర్పాట్లకోసం ఈసారి దాదాపు 15కోట్లను కేటాయించారు. మేడారం సమ్మక్క-సారక్కలు ఆత్మగౌరవానికి, ధిక్కార సంస్కృతికి ప్రతీకలని చెప్పుకుంటారు. గిరిజనులు తమ ఆరాధ్యదైవాలను కొలిచే జాతర. నియంతృత్వ ధిక్కారానికి, పోరాట

కాదు.. ఇక్కడికి వచ్చి నిరంతరాయంగా వచ్చి తల్లుల దీవెనలు పొందుతున్నారు. గద్దెలను దర్శించి మొక్కులు తీర్చుకుంటారు. ఇందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో ఎక్కడాలేనివిధంగా గిరిజన సమాజమే కాదు మిగితా సమాజం తండోప తండాలుగా వచ్చి వెళ్తుంటారు. అందుకు అనుగుణమైన ఏర్పాట్లు చేస్తే భక్తులకు ఇబ్బందులు రావు. మేడారంలో నాలుగురోజులు జరిగే సమ్మక్క సారక్క మహాజాతర బుధవారం ప్రారంభమైంది. మేడారంలో గద్దెలపై



పటిమకు నిలువెత్తు ప్రతిరూపం. ఈ మహాజాతర ఘనంగా నిర్వహించాలన్న సంకల్పాన్ని ప్రభుత్వం ప్రకటించింది. మేడారం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు ప్రకటించారు. ఈ మహాజాతర భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రపంచమే అబ్బుపడేరీతిలో ఏర్పాట్లు చేస్తాం అని మంత్రి సీతక్క చెప్పారు.

ఇకపోతే జంపన్న వాగులో నీరు లేకపోవడం వల్ల లక్నవరం చెరువు నుంచి నీటిని విడుదల చేయాల్సి వస్తోంది. భక్తులు అత్యంత పవిత్రంగా జంపన్నవాగులో స్నానమాచరిస్తారు. ఆ వాగు కలుషితం కాకుండా చూడాల్సి ఉంది. భక్తులు జాతర జరిగే సమయం లోనే కొలువుదీరిన వనదేవతలను దర్శించు కోవడానికి లక్షలాదిమంది తరలివస్తారు. భక్తితో మొక్కులు చెల్లించుకుంటారు.

తల్లులిద్దరూ గద్దెలపై కొలువుదీరే నాటికి దర్శనానికి భక్తులు పోటెత్తుతారు. తెలంగాణ నుంచే కాకుండా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి లక్షలాదిగా తరలివస్తారు. ఆ సమయంలో క్యూలైన్లు, గద్దెల ప్రాంగణం కిక్కిరిసి పోతుంది. జంపన్నవాగు పుణ్యస్నానాలతో పులకించిపోతుంది. వనదేవతలకు ఎత్తుబంగారం, ఒడిబియ్యంతో మొక్కులు సమర్పించి తల్లీ సల్లంగ సూడు.. రెండేళ్లకోసారి వస్తాం అంటూ తిరుగు ప్రయాణం అవుతారు.

# తెలంగాణ బీజేఎల్పీ నేతపై కొనసాగుతున్న సస్పెన్స్

ఇప్పుడిదే తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్..! అసెంబ్లీ సమావేశాల వేళ.. సభలో కాంగ్రెస్ పార్టీకి రేవంత్ నాయకత్వం వహిస్తుండగా, బీఆర్ఎస్ నేతగా కేసీఆర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే.. ఇప్పటి వరకూ భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నేత ఎంపికపై మాత్రం క్లారిటీ రాలేదు. బీజేపీనేత కోసం.. కమలంలో కసరత్తు కొనసాగుతునే ఉంది. బీజేపీ శాసన సభాపక్ష నేత పదవి కోసం ప్రధానంగా ముగ్గురు నేతలు పోటీ పడుతున్నారు. మరీ.. కౌన్ బనేగా బీజేఎల్పీ నేత..? తెలంగాణ అసెంబ్లీలో భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఎవరిని నియమించాలనే అంశంపై కమలనాథులు ఏ నిర్ణయమూ తీసుకోలేకపోతున్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ వాయిస్ బలంగా వినిపించిన నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డితో పాటు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్లను బీజేపీ అధిష్టానం పరిశీలిస్తోంది. తెలంగాణలో కొత్త అసెంబ్లీ ఏర్పడి నెలలు గడుస్తున్నా పార్టీ తరపున ఫ్లోర్ లీడర్ ఎవరన్నది ప్రకటించలేకపోయింది తెలంగాణ బీజేపీ. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో 8 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి నలుగురు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలున్నారు. గోషామహల్ నుంచి రాజాసింగ్ కూడా గెలిచారు. బీజేపీ కొత్త ఎమ్మెల్యేల్లో నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గత అసెంబ్లీ సమావేశాల్లో అనేక అంశాలపై పార్టీ తరపున గళం వినిపించారు. అందరి ప్రశంసలూ పొందారు. దీంతో మహేశ్వర్ రెడ్డికి బీజేఎల్పీ లీడర్ పదవిని కట్టబెడతారని ప్రచారం జరిగింది. అయితే మహేశ్వర్ రెడ్డి సరిగ్గా అసెంబ్లీ ఎన్నికల ముందే బీజేపీలో చేరడం మైనస్ పాయింట్ అయ్యే అవకాశం ఉంది.మరోవైపు కామారెడ్డిలో కేసీఆర్, రేవంత్ రెడ్డిపై గెలిచిన కాటిపల్లి వెంకట రమణారెడ్డికి బీజేఎల్పీ లీడర్ పదవి ఇస్తే బాగుంటుందనే చర్చ కూడా జరిగింది. అయితే వెంకట రమణారెడ్డి తొలినుంచీ తన నియోజకవర్గంపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. దీంతో బీజేపీ అధిష్టానం ఆయన్ను బీజేఎల్పీ నేతగా ఎంపిక చేసే విషయంలో ఎటూ తేల్చుకోలేకపోతోంది. మరోవైపు బీజేఎల్పీ నేత ఎంపికలో బీసీ అంశం కొత్తగా తెరపైకి వచ్చింది. గెలిచిన వారిలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీసీ సామాజికవర్గానికి చెందిన వారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని సూర్యాపేటలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించిన నేపథ్యంలో బీసీ అభ్యర్థిని శాసనసభాపక్ష నేతగా చేస్తే బాగుంటుందని బీజేపీ అధిష్టానం భావిస్తోందట. రాజాసింగ్‌కు తెలుగు భాషపై అంతగా పట్టు లేకపోవడం మైనస్ పాయింట్‌గా భావిస్తున్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా రాజాసింగ్‌కు భాష అవరోధంగా మారే అవకాశం ఉంది. అటు ఈ అంశంపై అంతిమ నిర్ణయాన్ని పార్టీ అధిష్టానానికే వదిలేశారు రాజాసింగ్. బీసీ అభ్యర్థినే బీజేఎల్పీ నేతగా ఎన్నుకోవాలంటే ఇక మిగిలింది పాయల్ శంకరే. ఇటీవలి ఎన్నికల్లో అదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ నుంచి పోటీచేసిన పాయల్ శంకర్ దాదాపు 7వేల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్నపై విజయం సాధించారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ పార్టీ తరపున గళం వినిపించేందుకు ఫ్లోర్ లీడర్ అవసరం కావడంతో బీజేపీ అధిష్టానం వెంటనే నిర్ణయం తీసుకోవచ్చని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# వ్యూహాత్మకంగా ఎపి సమస్యలపై అడుగులు

ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజకీయ దూకుడు పెంచారు. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఎపి రాజకీయాల్లో తన ప్రత్యేకతను చాటుకునే లా సమస్యలపై నిలదీస్తున్నారు. అందులో అధికార, విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతున్నారు. గత నెలలో పార్టీ బాధ్యతలు చేపట్టిన ఆమె.. ఒకవైపు పార్టీని పరుగులు పెట్టించడంతోపాటు, మరోవైపు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రత్యేక హోదా సహా పోలవరం, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన సీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధుల అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రధానికి లేఖ రాశారు. అనంతరం.. ఢిల్లీలోని ఏపీ భవన్ కేంద్రంగా నిరసన కూడా వ్యక్తం చేశారు. ఇక, ఇప్పుడు మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏపీ విభజన చట్టంలోని అంశాలను అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావాలని కోరుతూ..ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ప్రతిపక్షనేత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు లేఖలు సంధించారు. వేర్వేరుగా రాసిన ఈ లేఖల్లో విషయం ఒక్కటే అయినా షర్మిల.. రాష్ట్ర సమస్యలను ప్రస్తావించారు. వీటిపై ఇప్పుడే స్పందిం చాలని.. ఎన్నికల వేళ కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని ఆమె సూచించారు. ఏపీ సీఎం జగన్‌కు, టీడీపీ అధినేత చంద్రబాబుకు రాసిన లేఖల్లో షర్మిల.. పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రత్యేక హోదా సహా విభజన హామీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హక్కు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 10 ఏళ్లుగా చేసిన ద్రోహం అసెంబ్లీ వేదికగా చర్చించి హామీలన్నింటినీ వెంటనే అమలు చేసేందుకు అసెంబ్లీలో ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కుల తీర్మానాన్ని వెంటనే ఆమోదించి కేంద్రానికి, రాష్ట్రపతికి పంపాలని సీఎం జగన్‌కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం గడిచిన పదేళ్లలో అటు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో మొదటి ఐదేళ్లు టీడీపీ, ఇప్పుడు వైసీపీ పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్నా పునర్విభజన చట్టంలో పొందు పరిచిన హామీలు ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరం, అత్యంత బాధాకరమని షర్మిల పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటులో భాగంగా ప్రత్యేక హోదా సహ



పోలవరానికి జాతీయ హోదా వంటి ముఖ్యమైన హామీలు పొందుపరిచారు. కానీ విభజన అనంతరం కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీ ఆ హామీలను పూర్తిగా పక్కనపెట్టేసింది. నాడు బీజేపీతో అప్రకటిత పొత్తులో ఉన్న మీ పార్టీ.. ఐదున్నర కోట్ల ప్రజల ఆశలను, ఆశయాలను తీర్చే హామీలను సాధించుకోవడానికి పోరాటం చేయలేదని తన లేఖలో షర్మిల ప్రస్తావించారు. జరిగిన అన్యాయాన్ని సరిచేస్తామనే వాగ్దానంతో 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. కానీ పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పుడైనా విభజన సమస్యలపై స్పందించాలని షర్మిల సూచించారు. 2014లో అధికారంలోకి వచ్చాక కేంద్రంలోని బీజేపీతో పొత్తులో ఉండి కూడా ప్రత్యేక హోదా సాధించలేకపోయాం. అటు పోలవరం పునరావాసంతో కలిపి వ్యయం భరిస్తూ కేంద్రం కట్టాలని చట్టంలో ఉన్నా నేటికీ ప్రాజెక్టు నిర్మాణం ముందుకు కదలట్లేదు. అయినా విభజన హామీలపై టీడీపీ నిలదీసే ప్రయత్నం చేయడం లేదు. హోదా కావాలని ఒకసారి, హోదా అవసరం లేదని మరోసారి మాట మారుస్తూ ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆశలపై నీళ్లు చల్లిన మీరు ఇప్పటికైనా కళ్లు తెరవాలని టీడీపీ అధినేత చంద్రబాబుకు సూచించారు. విభజన జరిగి పదేళ్లయినా ఇప్పటికీ ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు నైరాశ్యంలో ఉండి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏంటని అల్లాడిపోతున్నారు. తమ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే విభజన హామీల అమలు కోసం ఎదరు చూస్తున్నారు. ఆనాడు సిరి సంపదలు, సంక్షేమం, అభివృద్ధితో పాటు దేశానికే అన్నపూర్ణగా ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం, నేడు అన్నిరంగాల్లో నిర్లక్ష్యానికి గురవుతున్న విషయాన్ని మీరు గమనిస్తూనే ఉన్నారు. ప్రత్యేక హోదా అన్నిటికీ సంజీవని అని చెప్పిన మీ పార్టీ.. మళ్లీ మాతో కలిసి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం పోరు ఉధృతం చెయ్యాలని మేము కోరుకుంటున్నాం అని షర్మిల తెలిపారు. ప్రజల గొంతుకగా, వారి ఆశలకు దర్పణంగా, నిబద్ధతతో విభజన హామీలపై కలిసి పోరాడదామని కాంగ్రెస్ పార్టీ తరఫున షర్మిల పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ప్రతిపక్షాలన్నీ ఏకమై, రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రంకోసం నిలబడి, కలబడాలని పిలుపునిస్తున్నాము.

అఖిల పక్షాన్ని తీసుకువెళ్లి ఢిల్లీలో మన రాష్ట్ర గళం విప్పాలని ప్రతిపక్షాలన్నీ కలిసికట్టుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని, ఒత్తిడి తీసుకురావాలని, దీనికోసం మీరు మాతో కలిసిరావాలని విజ్ఞప్తి చేస్తున్నము. దీనికి మీరు చొరవ చూపితే, కాంగ్రెస్ అన్నివిధాలుగా సహకరిస్తుందని, రాష్ట్ర భవిష్యత్తు తరవాతే మాకు ఏదైనా అని కాంగ్రెస్ పార్టీ తరఫున తెలియజేస్తున్నామని షర్మిల పేర్కొన్నారు.



## వెలుతురు పేపర్
# క్యాలెండర్ ఆవిష్కరణ

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 07 :**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలో వెంకటాపురం గ్రామంలో వెలుతురు పేపర్ క్యాలెండర్ ఆవిష్కరణ జరుపుకోవడం జరిగింది దీనిలో తాలుకావు కురుమ సంఘం ఉపాధ్యక్షులు మాల్గొండ ,మరియు గ్రామ సర్పంచ్ సాయిలు, వార్డ్ నెంబర్లు, సెక్రెటరీ, కొందరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్‌లను వెంటనే
# విడుదల చేయాలి: ఎబివిపి

**ఇబ్రహీంపట్నం, వెలుతురు:**
తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం ఏబీవీపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు.




ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందడి శ్రీరామ్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు గడుస్తున్నా విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదని ,పెండింగ్లో ఉన్న రూ. 53వేల కోట్ల కు పైగా పాత బకాయిలను ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలనీ, నెలకు రూ. 3500 చొప్పున ప్రతీ విద్యార్థి అకౌంట్లలో జమ చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ సంజీవ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యంశెట్టి జగదీష్, శివకృష్ణ, విభాగ్ కన్వీనర్ సాయికిరణ్ , హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు సందీప్, నగర కార్యదర్శి రుద్రపాల మహేందర్, మైలారం పవన్, గుంజనవీన్, చరణ్, ఆదర్శ్, నితిన్, వినయ్, నాని, ఆదిత్య, అశ్వాంత్, ఏశ్వంత్, వీరపట్నం, మాల్, కందుకూరు, మంచల్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే పరిష్కరిస్తాం.. సమస్యలకు తావు లేకుండా చేస్తాం..

**మేడిపల్లి, వెలుతురు:**
బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ లోని సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని డివిజన్ కార్పొరేటర్ భూక్య సుమన్, గౌరవ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడించారు.. ఈ సందర్భంగా డివిజన్ లోని పలు సమస్యలను స్థానికులు వారి దృష్టికి తీసుకెళ్లారు.. ఈ సందర్భంగా వారు వెంటనే స్పందించి డివిజన్ లో పర్యటించి అక్కడి



సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించినట్టు స్థానికులు వెల్లడించారు.. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. డివిజన్ లో పేరుకు పోయిన పలు సమస్యలను జెట్ స్పీడ్ గా పరిష్కరిస్తామని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తిరుపతిరెడ్డి, ఎలుగొండయ్య, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, నాయకులు సూర్యనారాయణ, కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, సానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్, వార్డ్ ఆఫీసర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ పిచ్చి కుక్క..

## సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ రాజు నాయక్

**జహీరాబాద్, 07 ఫిబ్రవరి, వెలుతురు :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మతిభ్రమించి సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని నోరు అదుపులో పెట్టుకొన్ని మాట్లాడాలని, గత పది సంవత్సరాల లో టిఆర్ఎస్ బిఆర్ఎస్ నాయకులు ప్రజల సొమ్మును పందికొక్కుల అక్రమంగా తిని కండ కావరం తో కల్వకుంట్ల బానిస బాల్క సుమన్ రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు తెలంగాణ సమాజం సిగ్గు పడుతుందని బానోత్ రాజు నాయక్ అన్నారు. వెంటనే బాల్క సుమన్ తన మాటలు వెనక్కి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గద్దె దింపిన కూడా ఇలా ప్రవర్తించడం సిగ్గుచేటు అని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ నాయకులపై అనుషిత వ్యాఖ్యలు, అసత్య ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.




## విలేఖర్లను బెదిరిస్తున్నారు..
# ఇదెక్కడి న్యాయం...?

**ఘట్కేసర్, వెలుతురు:**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీకి చెందిన 'దిశ' రిపోర్టర్ ను బెదిరింపు కాల్ చేసిన బి ఆర్ ఎస్ నాయకుడు గోవింద్ పై బుధవారం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదైంది. దిశపత్రిక మేడ్చల్ జిల్లా ప్రతినిధి కల్లేపల్లి రవిచంద్ర సమక్షంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మశ్చేందర్ రెడ్డి ,బీఎస్పీ మేడ్చల్ జిల్లా అధ్యక్షడు అంబేద్కర్, పీర్జాదిగూడ సిపిఐ కార్యదర్శి, ఘట్కేసర్ సిపిఐ మండల కార్యదర్శి ఈశ్వర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, ఘట్కేసర్ మండల కార్యదర్శి మహేష్, కిషన్ నాయకులు శివ సుమన్ తదితరులు ఘట్కేసర్ సీఐ గోవర్ధనగిరికి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పత్రికా విలేకరులు ప్రభుత్వానికి ప్రజల మధ్య వారదుల లాంటి వారిని పత్రిక విలేకరులపై దాడులు చేయడం బెదిరింపుల గురి చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. అన్నోజిగూడ 3/1 సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన విషయం తెలిసిందే. కూల్చివేతలకు దిశ పత్రికలో వచ్చిన కథనాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకుడు గోవింద్ దిశ పత్రిక విలేకరిని చంపేస్తానని బెదిరించడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ భూముల ఆక్రమణకు





ప్రోత్సహించడం ఇంకా తామ ప్రభుత్వం లోనే ఉన్నట్లుగా భ్రమ పడడం సిగ్గుచేటని విమర్శించారు. పత్రికా విలేకరులపై ఎవరు దాడికి పాల్పడిన అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఘట్కేసర్ మేడిపల్లి, ఉప్పల్, మండలాల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## వడ్డీ గ్రామంలో
# ఘనంగా 24వ పాత పంటల జాతర

**జహీరాబాద్, 07 ఫిబ్రవరి, వెలుతురు :**
24వ పాత పంటల జాతరలో భాగంగా గురువారం సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని వడ్డి గ్రామంలో జరిగింది. ఈ జాతరలో గ్రామ ఉప సర్పంచ్ నర్సమ్మ, ఊరి రైతలు అందరు కలిసి దేవుని బండ్లకు పూజ చేసి జాతరను ప్రారంభించినారు. సంఘం మెంబర్లు, గ్రామ రైతులు, పిల్లలు, పెద్దలు అందరు కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యం. వినయ్ కుమార్, జాతర కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఈ జాతర ప్రతి సంవత్సరం చేస్తున్నాము, ఇందులో భాగంగా ఈ ఊరిలో ఈ సంవత్సరం జాతరను కొత్తగా షురూ చేసినాము. ఎక్కువ సర్కార్ మందులు వాడడం వల్లన భూసారం దెబ్బతింటుంది, వాతావరణం నీరు కలుషీతం అవుతుంది, కావున మనము సేంద్రీయ పద్ధతిలో చిరుధాన్యాల పంటలను పండించుకోని ఈ పంటల ద్వారా వచ్చిన తిండి తిని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన అవసరం ఎంతో ఉంది అని తెలిపినారు. మన దగ్గర 50 నుండి 70 రకాల విత్తనాలు ఉన్నాయి. ఈ విత్తనాలు మానునూర్ లోని డిడియస్ విత్తనాల బ్యాంకు యందు లభిస్తాయి. ఇందులో చిరుధాన్యాలు సజ్జలు, సామలు, తైదలు, కొర్రలు, జొన్నలు, ఈ పంటలతో వేసుకోవాలి అని ఇందులో చాలా రకాల పోషకాలు ఉంటాయి అని రోగానికి తట్టుకొనే శక్తి కూడా ఉంటుంది.
మన ఇంటికి సరిపడే తిండి కొరకు కనీసం ఒకటి నుండి రెండు ఎకరాల భూమిలో ఈ పంటలు పండించుకోవాలి, దీని ద్వారా మన పశువులకు మంచి మేత దొరుకుతుంది, మనకు కూడా మంచి తిండి దొరుకుంది అని వివరించినారు. అనంతరం దశరథ్, రైతు మాట్లాడుతూ మీరు చెప్పే పద్ధతులు చాలా మంచిగా ఉన్నాయి. ఈ సంవత్సరం ఈ జాతర మా ఊరికి రావడం చాలా సంతోషం అనిపించింది. పాత పంటలల్లో చాలా బలమైన తిండి అని వింటున్నాము. డాక్టర్లు కూడా రాగి అంబలి తాగాలి అని, పచ్చజొన్నలు తినాలి అని, వీటిని తిన్నట్టైతే సరిగా రోగాలు రావు అని అంటున్నారు. ఇంకా ఎక్కువగా ప్రచారం లేదు వచ్చే సంవత్సరం మంచిగా చేస్తాము ఊర్లళ్లో మందితో మాట్లాడుతాము అన్నారు. చివరగా మాటూర్ శంకర్, రైతు మాట్లాడుతూ మొత్తం ప్రపంచం ఈ విరుధాన్యాలు పెట్టాలి. ఈ పంటలు తినాలి, చిరుధాన్యాలను గుర్తించాలి, మనం కూడా ఈ తిండి గురించి నలుగురికి చెప్పాలి. వచ్చే సంవత్సరం మొదటి జాతర మా ఊరిలో చేయాలి, మా ఊరి వారందరం కలిసి సహకరిస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నర్సమ్మ, గ్రామానికి చెందిన రైతులు, డిడియస్ మహిళా సంఘం మెంబర్లు మరియు గ్రామ ప్రజలు ఈ జాతరను తిలకించినారు.





# సీఐటియు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముట్టడి

**మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, జీతాలు తక్షణమే ఇవ్వాలి**

**గుడ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి**

**బిల్లు సమయానికి రాక పెద్ద ఎత్తున కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్**

**జహీరాబాద్, 07 ఫిబ్రవరి, వెలుతురు :**
మధ్యాహ్న భోజన కార్మికులకు గత మూడు నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు రాక జీతాలు రాక అనేక అవస్థలు పడుతున్నారని వారికి తక్షణమే బిల్లులు, జీతాలు ఇవ్వాలని గుడ్డుకు సపరేట్ బడ్జెట్ కేటాయించాలని వేతనాలు పెంచాలని సిఐటియూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ అనేక అవస్థలు పడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని, గుడ్డుకు బడ్జెట్ ఇవ్వకుండా టిఫిన్ కూడా పెట్టాలని నిబంధనలతో బిల్లు సమయానికి రాక పెద్ద ఎత్తున కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా ప్రతినెలా బిల్లులు ఇవ్వాలని గుడ్డుకు సపరేటు బడ్జెట్ ఇవ్వాలని, సరుకులు సప్లైచేయాలని కేంద్ర ప్రభుత్వం తగ్గించిన బడ్జెట్ను తక్షణమే పెంచాలని స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే సిఐటియూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సిఐటియు నాయకులు బాగమ్మ, వెంకటమ్మ, శాంతమ్మ, సత్యం, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర నిజాం షుగర్ కర్మాగారం పునరుద్ధరణ కమిటీ మెంబర్ల సమావేశం

**చెరకు రైతులకు రావలసిన బాకాయిలు వెంటనే చెల్లించేందుకు కృషి చేయాలి**

**ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చెప్పట్టాలి**

**ప్రభుత్వాన్ని, రైతులను మోసగిస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి : మాజీ మంత్రివర్యులు ఏ.చంద్రశేఖర్**

**జహీరాబాద్, 07 ఫిబ్రవరి, వెలుతురు :**
సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ కమీటీ మెంబర్ మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జహీరాబాద్ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు ఇవ్వవలసిన



బాకాయిలు వెంటనే చెల్లించేందుకు కృషి చేయాలని, ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాన్ని, రైతులను మోసగిస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.జహీరాబాద్ ప్రాంతంలో సుమారు ముప్పై వేల మంది చెరుకు రైతులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. షుగర్ ఫ్యాక్టరీ రైతులకు డబ్బులు చెల్లించకుండా సుమారు 3000 మంది చెరుకు రైతు బాధితులతో చెలగాటం ఆడుతున్న యాజమాన్యం పై కేసులు నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి తెలిపారు. యాజమాన్యం స్పందించకపోతే తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. ఈ విషయం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేసిన శ్రీ కృష్ణ యదవ సంఘం ఫంక్షన్ హాల్ అధ్యక్షులు గంధం రాజు

**నంగునూర్ మండలం వెలుతురు ఫిబ్రవరి 07:**
నంగునూర్ మండలం ఘణపూరం గ్రామానికి చెందిన యదవ సంఘం నాయకులు బండి వెంకటయ్య మరణించినారు విషయం తెలుసుకున్న శ్రీకృష్ణ యదవ సంఘం పంక్షన్ హాల్ అధ్యక్షులు గందం రాజు గారు వారి కుటుంబాన్ని పరామర్శించి శ్రికృష్ణ యదవ సంఘం పంక్షన్ హాల్ తరుపున 5000 సహకారం అందజేయడం జరిగింది.

ఈ కర్యక్రమంలో నంగునూర్ మండల యదవ సంఘం అధ్యక్షులు వడితం కిరణ్ కుమార్ యాదవ్ మాజి అధ్యక్షులు గుండెళ్ళి రాజయ్య యాదవ్ శ్రికృష్ణ యదవ సంఘం పంక్షన్ డైరెక్టర్లు



పరమాండ్ల రవి బొగ్గు యాదగిరి బైరి శ్రీదర్ యదవ సంఘం జిల్లా కార్యదర్శీ బోల్ల తిరుపతి యదవ సంఘం నాయకులు చెలికాని మల్లేశం పరమండ్ల మల్లేశం ఉల్లి చిన్న మల్లయ్య యదవ్ బండి తిరుపతి బండి రాములు బండి బాల్రాజు బండి చిన్న తిరుపతి తదితరులు ఉన్నారు.

# కక్కిరేణి గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమం...

**వెలుతురు న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా:**
రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామంలో ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్ అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు, యువతీ యువకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.








# ఎం వి యాక్ట్ 2019 సవరణ చట్టం అమలు చేయకూడదు

**డ్రైవర్లకు శాపంగా ఉన్న హిట్ & రన్ (బిఎన్ఎస్) 106 (1)(2) సెక్షన్ ను రద్దు చేయాలి**

**నెల16న జరిగే సమ్మెలో రవాణా రంగ కార్మికులు**

**సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్**

**జహీరాబాద్, 07 ఫిబ్రవరి, వెలుతురు:**
కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎం వి యాక్ట్ సవరణ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయకూడదని, దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కూడా అమలు చేయరాదని డిమాండ్ చేస్తూ, హిట్ & రన్ 106(1)(2)సెక్షన్ కూడా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో రవాణ రంగా కార్మికులు కూడా పెద్ద ఎత్తున పాల్గొంటారని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే వీటిని వెనక్కి తీసుకోవాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్, హెల్పర్స్, ఇతర రవాణా కార్మికులతో శ్రామిక్ భవన్ లో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవరించడం సరైనది కాదని, ప్రత్యేకించి రవాణా రంగా కార్మికుల నడ్డి విరిచే రకంగా యంవి యాక్ట్ సవరణ చేసిందని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన హిట్ అండ్ రన్ 106(1)(2)సెక్షన్ రవాణా కార్మికుల పట్ల శాపంగా ఉందని దీన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీటిని ఉపసంహరించుకునే వరకు ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయని, అందులో భాగంగానే ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో పాల్గొంటారని అన్నారు.

ఈ సమావేశంలో రవాణా రంగ కార్మికులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ విద్యాసంస్థలు డ్రైవర్స్, హెల్పర్స్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా, చట్టపరమైన సౌకర్యాలైన ఈఎస్ఐ, పిఎఫ్ ఇవ్వకుండా మోసం చేస్తున్నా రని, కనీస వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్, హెల్పర్స్ యూనియన్, ఇతర నాయకులు ధనరాజ్, సతీష్ చౌహన్, రవీందర్ గౌడ్, శేఖర్, రాజ్ కరణ్ తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులు ఇష్టపడి చదివితే విజయం మీదే..

**స్త్రీలను గౌరవించడం మన ప్రథమ సంప్రదాయం**

**పట్టుదలతో ఏకాగ్రతతో శ్రమిస్తే విజయాన్ని అవలీలగా మీ సొంతం చేసుకోవచ్చు**

**ప్రతి ఒక్కరు తమ చదువు పూర్తి చేసుకున్నాక దేశ సేవ చేయాలి, దేశాన్ని గౌరవించాలి**

**జహీరాబాద్, 07 ఫిబ్రవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామంలోని మైనార్టీ బాలుర గురుకులంలో సైకాలజిస్ట్ డాక్టర్.శైలజ సహజ ఫౌండేషన్ హైదరాబాద్, మోటివేషనల్ స్పీకర్ మొహమ్మద్ యూసుఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మార్చిలో జరగబోయే పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పరీక్షల భయం పోగొట్టుకోవడానికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇష్టంతో కష్టపడి చదివితే విజయం మీ సొంతమవుతుందని విద్యార్థులను ఉత్తేజ పరిచారు. స్త్రీలను గౌరవించడం మన ప్రథమ సంప్రదాయం అని, మొబైల్ ఎక్కువగా వాడడం వల్ల జరిగే దుష్పరిణామాలు, స్వీయ అవగాహన అనే అంశాల పైన విద్యార్థులకు వక్తలు డాక్టర్ శైలజ, యూసుఫ్ చక్కగా వివరించారని ప్రిన్సిపల్స్ కె .ఎస్.జమీల్, జే. రాములు తెలిపారు. సమయం చాలా అమూల్యమైనదని ప్రస్తుత పోటీ ప్రపంచంలో క్రమశిక్షణతో వెలుగుతూ ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి అలవాట్లను కలిగి ఉంటూ, సంయమనం పాటిస్తూ సద్వినియోగం చేసుకుంటూ పట్టుదలతో ఏకాగ్రతతో శ్రమిస్తే విజయాన్ని అవలీలగా మీ సొంతం చేసుకోవచ్చని వక్త మహమ్మద్ యూసుఫ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. ఆయేషాబేగం పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను తెలుసుకొని ముందుకు సాగితే ఆనందమయ జీవితాన్ని కొనసాగించవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ చదువు పూర్తి చేసుకున్నాక దేశ సేవ చేయాలని, దేశాన్ని గౌరవించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే. శ్రీనివాస్, కళాశాల కోఆర్డినేటర్ నాగార్జున, ఎన్డీఏ కో ఆర్డినేటర్ ఇబ్రహీం, అజ్జ అంజుమ్, సిద్ధప్ప, పీటీటి ఖాసిం, మాజీద్, అనిల్, మునజ్జీర్, అర్షద్ సయీద్, పాఠశాల కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పుల్లూరు బండ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు హరీష్ రావు**

**పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని సుమారు మూడున్నర కోట్లతో పలు అభివృద్ధి చేశాం..**

**భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేస్తా**




**సిద్దిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి07:**
హరీష్ రావుకి కు జాతర ఆహ్వాన పత్రాన్ని అందజేసిన దేవాలయ వంశ పారంపర్య అర్చకులు గ్రామ నాయకులు ఈనెల 9 నుండి జరిగే సిద్దిపేట మండలం పుల్లూరు బండ జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు హరీష్ రావు సూచించారు దేవాలయ వంశ పారాంపర్య అర్చకులు గ్రామ నాయకులు బుధవారం హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో పుల్లూరు బండ జాతర ఆహ్వాన పత్రికను హరీష్ రావుకు అందజేశారు ఈ నెల 9 నుండి 11 వరకు జాతర ఉత్సవాలు జరుగుతాయని హరీష్ రావుకు వివరించారు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు భక్తులకు 24 గంటలు మంచినీటి వసతి అత్యవసర సమయాల్లో చికిత్స అందించెందుకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు బండపై ఉన్న గుండాల్లో స్నానాలు చేసే భక్తులకు ప్రమాదం జరుగకుండా తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలని తెలిపారు భక్తుల దర్శనం కోసం అవసరమైన క్యూ లైన్లు ఇతర సదుపాయాలు కల్పించాలని చెప్పారు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహా స్వామి క్షేత్రం చాలా గొప్పదని ఇక్కడ నరసింహా స్వామి స్వయంగా వెలిశాడని అన్నారు దేవాలయాన్ని ఇప్పటికే సుమారు మూడున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలిపారు.. బంధాపైకి వాహనాలు వెళ్లడం కోసం 35 లక్ష ల రూపాయల తో CC రోడ్డు నిర్మింప జేశామని చెప్పారు 35 లక్షల TTD నిధులతో దేవాలయాన్ని పునరుద్దరింప జేశామన్నారు 10 లక్షల రూపాయల తో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మింప చేశామన్నారు బండ పై మంచినీటి సమస్య ను శాశ్వతంగా దూరం చేయడం కోసం 80 లక్షల రూపాయల తో మిషన్ భగీరథ పథకంలో భాగంగా 1 లక్ష 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంకును నిర్మింపజేశామని చెప్పారు 50 లక్షల రూపాయలతో బండపై కళ్యాణ మండపం నిర్మించామని చెప్పారు. సుమారు 20 లక్షల రూపాయలతో బండపై సుడా పార్క్‌ను నిర్మించామని చెప్పారు మరో 8 లక్షల రూపాయల తో బండపై మినీ ట్యాంకు లు పైప్ లైన్లు భక్తుల కోసం నల్లాలు ఏర్పాటు చేశామని చెప్పారు బంధాపైకి CC రోడ్డు గుండా సుమారు 10 లక్షల రూపాయలతో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేశామని చెప్పారు పుల్లూరు గ్రామ స్టేజీ వద్ద సుమారు 15 లక్షల రూపాయల తో దేవాలయ నిర్మించామని చెప్పారు మరో 50 లక్షలు మంజూరు అయ్యాయని ఆ నిధులతో దేవాలయం కు వచ్చే భక్తుల సౌకర్యం కోసం ధర్మ శాలలు నిర్మింప చేస్తామని చెప్పారు భవిష్యత్‌లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామని హరీష్ రావు చెప్పారు జాతరకు భక్తులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు..

హరీష్ రావుకు దేవాలయ వంశ పారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య పాడిచేటి రామకృష్ణ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ గ్రామ MPTC సభ్యులు కుంచం లత వెంకట్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్ రెడ్డి BRS పార్టీ గ్రామ అధ్యక్షులు మల్లేశం BRS నాయకులు కనకం మల్లేశం గ్రామ TRSV నాయకులు గరిపల్లి వినయ్ పురోహితుడు సుబ్రహ్మణ్యం తదితరులు ఆహ్వాన పత్రికను అందచేశారు

# స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన... బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్గా నియమితులైన డిప్యూటీ తహశీల్దార్ మమత, పంచాయతీ కార్యదర్శి యండి రఫిక్ కు బొకే అందించి సాలువతో సన్మానం చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ నీళ్ల జంగయ్య కురుమ, కురుమ యువ చైతన్య సమితి మండల ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోడూరు అశోక్ కురుమ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోనూరు రాఘవరెడ్డి,



మండల నాయకులు కోడూరు బీరప్ప కురుమ ,తదితరులు ఉన్నారు.



## నీ దగ్గర డబ్బులు ఉంటె ఉండనివ్వు
## హరీష్ రావుకు ప్రజల్లో ఉన్న అభిమానాన్ని...
# నీ డబ్బులతో కొనలేవు

- గతంలో కేటీఆర్ కాళ్లు మొక్కి నేడు విమర్శిస్తున్న దౌర్భాగ్యుడు మైనంపల్లి హనుమంతరావు
- రాజకీయాల్లో రౌడీ ఇజం పనికి రాదు
- సిద్దిపేట చీఫ్‌గా మాట్లాడే చిల్లర గాళ్ళను సహించదు
- ప్రశాంతంగా ఉండే సిద్దిపేటలో ఫ్యాక్షనిస్ట్‌లా ప్రవర్తిస్తానంటే కుదరదు...
- ఎన్నికల్లో పోటీ చేయి గెలువు కానీ ఈ గెలికి కయ్యం పెట్టుకునే రాజకీయాలు బంద్ చేయి
- హరీష్ రావు ప్రోగ్రెస్ షీట్‌ను నీ రౌడీ షీట్ చెరిపేయలేదు.
- ప్రశాంతంగా ఉన్న హరీష్ రావు నియోజకవర్గానికి కిరాయి మనుషులతో వచ్చిన మైనం పల్లి అనే కాంగ్రెస్ నేత పిల్లి శాపాలు పెట్టి పోయారు.
- అప్పుడు కాళ్లు మొక్కిన చేతులతో కత్తులు దూస్తున్నాడు..
- హరీష్‌రావు ఇంటి మీదకే దాడికి వస్తా అని హెచ్చరిస్తున్నావా...
- రాజకీయం చేస్తున్నావా రౌడీ ఇజం చేస్తున్నావా...
- మైనంపల్లి హనుమంతరావు బ్రాండ్ కాదు పెద్ద గుండా
- నిన్న ఎందుకు వచ్చారు ఎందుకు వెళ్లారో కూడా తెలియదు
- హైదరాబాద్ గుండాలకు సిద్దిపేటలో ఏం పని
- మా అభిమాన నాయకుడు హరీశ్ రావు పై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు
- మీ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి రాకుండా చూసుకోండి..
- ఫుట్బాల్ కోచ్ అక్బర్ నవాబ్ పై గుండాల దాడిని ఖండిస్తున్నాం
- పదేళ్లలో మీ కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడి చేయాల్సిన కర్మ మాకు పట్టలేదు
- మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేసేముందు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలి
- బిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట నాయకులు

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి07:** మైనంపల్లి అంటేనే ఒక బ్రాండ్ అని గొప్పలు చెప్పుకుంటున్న హనుమంతరావు వాస్తవానికి ఒక పెద్ద గుండా అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల సాయిరాం డమచ్చ వేణుగోపాల్ రెడ్డి మెరుగు మహేష్ రెడ్డి ప్రభాకర్ రెడ్డిలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మైనంపల్లి ఏ హోదాలో సిద్దిపేటలో పర్యటించారని అతనికి ఎలాంటి పదవులు లేవన్నారు. మైనంపల్లి హనుమంతరావు ఒక పెద్ద గుండా కాబట్టే మల్కాజిగిరి లో ప్రజలు కరువు కాల్చి వాత పెట్టారని అది గుర్తుంచుకోవాలని తెలిపారు... రాజకీయాల్లో రౌడీ



ఇజం పనికి రాదన్నారు...

సిద్దిపేట చీఫ్ గా మాట్లాడే చిల్లర గాళ్ళను సహించదని .. ప్రశాంతంగా ఉండే సిద్దిపేటలో ఫ్యాక్షనిస్ట్ లా ప్రవర్తిస్తానంటే ఇక్కడ్ కుదరదని హెచ్చరించారు.. ఎన్నికల్లో పోటీ చేయి.. గెలువు కానీ ఈ గెలికి కయ్యం పెట్టుకునే రాజకీయాలు బంద్ చేయన్నారు... నీ దగ్గర డబ్బులు ఉంటె ఉండనివ్వు.. హరీష్ రావు కు ప్రజల్లో ఉన్న అభిమానాన్ని నీ డబ్బులతో కొనలేవు..హరీష్ రావు గారి ప్రోగ్రెస్ షీట్ ను నీ రౌడీ షీట్ ఎన్నటికీ చెరిపేయలేదని చెప్పారు.... ప్రశాంతంగా ఉన్న హరీష్ రావు నియోజకవర్గానికి కిరాయి మనుషులతో వచ్చిన మైనం పల్లి అనే కాంగ్రెస్ నేత పిల్లి శాపాలు పెట్టి పోయారు.

పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా... అప్పుడు కాళ్లు మొక్కిన చేతులతో కత్తులు దూస్తున్నాడు.. హరీష్ రావు గారి ఇంటి మీదకే దాడి కి వస్తా అని హెచ్చరిస్తున్నావా... రాజకీయం చేస్తున్నావా రౌడీ ఇజం చేస్తున్నావా అని తీవ్రంగా మండిపడ్డారు... మంగళవారం నాడు అసలు సిద్దిపేటకు ఎందుకు వచ్చారు ఎందుకు వెళ్లారో కాంగ్రెస్ పార్టీ నాయకులకే తెలియని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు.

క్రమశిక్షణకు మారుపేరు బిఆర్ఎస్ పార్టీ అని, మీలాగా గుండాయిజం చేసే నాయకులము కాదని మండిపడ్డారు. ప్రభుత్వం తరఫున వస్తే సిద్దిపేటలో అభివృద్ధికి నిధులు కేటాయిస్తారేమో అనుకున్నామని అవేమీ చెప్పకుండానే వ్యక్తిగత విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని చెప్పారు. నిత్యం 18 గంటలు ప్రజల క్షేత్రంలో తిరిగే గొప్ప నాయకుడు హరీశ్ రావు అని, ఆయన చేస్తున్న అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసునన్నారు. హరీశ్ రావుపై వ్యాఖ్యలు చేస్తే, తానేదో పెద్ద నాయకుడిని అవుతానని ఆలోచించడం అవివేకమని తెలిపారు. మరోసారి మా నాయకుడు హరీశ్ రావు పై వ్యక్తిగతంగా విమర్శలు చేస్తే సహించే లేదని మళ్లీ ఇలాంటి వాఖ్యలు చేసేముందు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే హరీశ్ రావు పై దాడి చేస్తానని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని వాస్తవానికి గత పదేళ్ళలో మీ నాయకులు కార్యకర్తలపై మేము దాడులు చేశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్ గుండా మైనంపల్లి హనుమంతరావు సిద్దిపేటకు వచ్చి ఇక్కడ అభద్రత భావాన్ని కల్పించేలా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అనాలోచిత అవాస్తవ మాటలు కూడా మాట్లాడారని మండిపడ్డారు. కేటీఆర్ కు ఏమి తెలియదని అన్నప్పుడు గతంలో కేటీఆర్ కాలు ఎందుకు మొక్కవంటూ ప్రశ్నించారు నిన్న జరిగిన సమావేశం ఒక కామెడీ షో లాగా ఉందని ఎద్దేవా చేశారు హనుమంతరావు బెదిరింపులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడదని తెలిపారు నిన్న జరిగిన సమావేశంలో భాగంగా రహదారిపై ఉన్న టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఫుట్బాల్ కోచ్ అక్బర్ నవాబ్ పై దాడి చేయడం పిరికిపంద చర్యగా భావిస్తున్నట్టు చెప్పారు ఓసారి ఇలాంటి దాడులకు పాల్పడితే మాకు కూడా ప్రతి దాడులు చేయడం సులువేనని హెచ్చరించారు.

ఈ సమావేశంలో కౌన్సిలర్ వజీర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోయిజ్ అక్బర్ నవాబ్ రెబల్ రమేష్ రజనీకాంత్ రెడ్డి పెర్క మధు శ్యామ్ యాదవ్ మహేష్ రాజు స్వామి సాయిచరణ్ గౌడ్ షాదుల్ తను పాల్గొన్నారు.



## ఫోటో, వీడియోగ్రాఫర్ల
# నూతన కమిటీ ఎన్నిక

**వెలుతురు న్యూస్, నారాయణపూర్:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో బుధవారం మండల సమావేశం నిర్వహించడం జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో , వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భీమిడి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఫోటో , వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మండల నూతన అధ్యక్షునిగా ఓరుగంటి లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు శంకర్, కోశాధికారిగా చిలువేరు శేఖర్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింద. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు, మండల కమిటీ మాజీ అధ్యక్షులు, మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది.

## అనుమానాస్పద స్థితిలో విద్యార్థుల ఆత్మహత్యపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి
# బాధ్యులను కఠినంగా శిక్షించాలి

- ప్రభుత్వం విద్యార్థినులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఇవ్వాలి

బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని

**వెలుతురు న్యూస్, యాదాద్రి జిల్లా భువనగిరి:** భువనగిరి పట్టణంలో దారుణం జరిగింది.పట్టణంలోని బీచ్ మహిళ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కోడి భవ్య (15) గాదె వైష్ణవి(15) అనే ఇద్దరు విద్యార్థునులు హాస్టల్లో ఉరేసుకొని శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ సాయి కృప డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఎస్సీ హాస్టల్ లో ఈ ఘటన చోటు చేసుకుందని విద్యార్థినులను కౌన్సెలింగ్ పేరుతో పి ఈ టి, వార్డెన్, ఆటో డ్రైవర్లు కలిసి నిబంధనలకు విరుద్ధంగా విచారణ చేసినారని అన్నారు. కనీసం విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలియజేయలేదని ఈ ఘటన వారం రోజులుగా జరుగుతున్నప్పటికీ




పై అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లలేదని అన్నారు. కౌన్సిలింగ్ పేరుతో విద్యార్థులు మనస్థాపానికి గురయ్యారని అన్నారు.జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించకపోవడం కనీసం కుటుంబాలను పరామర్శించకపోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కుటుంబాలను పూర్తిగా ఆదుకుని ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరేళ్ల విఠలాచార్య నీ సన్మానించిన ఆర్టీఐ రక్షక్ టీం

**యాదాద్రి భువనగిరి జిల్లా,వెలుతురు న్యూస్:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.కూరేళ్ల విఠలా చార్యనీ ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ మరియు సంస్థ సభ్యులు ఆచార్య కూరేళ్ల గ్రంథాలయం నందు సన్మానించడం జరిగింది. ఆర్టీఐ సతీష్ మాట్లాడుతూ



గురువులు కూరేళ్ల విఠలాచార్యులు మా సొంత గ్రామం కావడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. తెలుగు రచయిత, విశ్రాంత ఉపన్యాసకులు, సామాజిక వేత్త, ఆచార్య కూరేళ్ల గ్రంథాలయ స్థాపకుడు. సాహిత్యమే ఊపిరిగా ఐదు దశాబ్దాలుగా రచనలు సాగిస్తున్నాడు. కవిగా 22 పుస్తకాలను వెలువరించిన విఠలాచార్య, పదవీ విరమణ అనంతరం తన స్వగ్రామంలోని తన గృహంలో సుమారు రెండు లక్షల గ్రంథాలతో గ్రంథాలయం ఏర్పాటు చేశాడు. కలలను నిజం చేసుకోవడానికి వయస్సు అడ్డుకాదని 86 సంవత్సరాల కూరేళ్ల విఠలాచార్య మనందరికీ ఆదర్శం అన్నారు. ఇప్పుడున్న యువత యువకులు విఠలా చార్యులని, ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రక్షక్ సభ్యులు రోశనగరి యాదయ్య, కళ్లెం ధర్మనీల, కోట సుధాకర్, కొండ మల్లేశం, లవణం ఉపేందర్, సిరా మహేష్, గంధమల్ల శ్రీనివాస్ , రవి, రమేష్, శ్రీకాంత్ ,ఆవనగంటి స్వామి, తాటిపాముల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇకనైనా ఫారెస్ట్ అధికారుల
# బాధలు తొలిగేన సారూ..?

### రాచకొండ రైతు యాదయ్య ఆవేదన

**వెలుతురు న్యూస్, నారాయణపూర్:** రాచకొండ ప్రాంతం తుంబావి తండా కు చెందిన నల్లబోతు యాదయ్య కు 273 సర్వే నంబర్ లో అసైండ్ కింద కొంత భూ పట్టా కల్గి ఉన్నాడు.



రక్తం తో స్వేద్యాని చిందించి పంటపోలంగా చేసి వరి పంటను సాగు చేస్తూ జీవిస్తున్నాడు. ధరణి వ్యవస్థలో నిషేధిత జాబితా లోకి వచ్చిన అట్టి భూమికి ఫారెస్ట్ అధికారుల వేధింపులు, కేసులతో చితిపోతున్న జీవనదారమైన భూమిని వదులుకోలేక కష్టాలను కన్నీళను అధిగమిస్తూనే అ రైతు ముందుకు సాగుతూన్నాడు. ప్రస్తుతం దిన దినం భూగర్భ జలాలు అడుగంటి బోరు బావి వట్టిపోయింది. ప్రెస్సింగ్ చేద్దామంటే ఫారెస్ట్ అధికారులు బోరు బండి యజమానులకు నోటీసు లు ఇవ్వడంతో ఎవ్వరు ముందుకు రాని పరిస్థితి. శ్రమతో పాటుగా లక్షరుపాయల పెట్టుబడి తో సాగు చేసిన వరి పంట ప్రస్తుతం పిలిక దశలో, కరకు దశలో ఉంది, పొలానికి నీరందక వారం గడుస్తోంది. వేసవి ఎండలు ఎక్కువ అవుతున్నందున పోలమంతా నేర్రలు చాచి నీళ్ళకోసం నోరేళ్లబెట్టింది. రైతు బాధను ఎవ్వరికీ చెప్పుకోవాలో తెలియక ఎండుతున్న పొలాని చూసి అ రైతు బరువెక్కిన గుండెతో తల్లాడిళ్లుతున్నాడు. పాపం వరి చేనుకు ఏమి తెలుసు అందరి ఆకలిని తీర్చడం తప్ప ఫారెస్ట్ చట్టాలు , రెంజర్, బిట్ అధికారుల కుట్రలకు బలై పోతామని. నారు పోసినవాడు నీరు పోయక పోతడా అని కోటి ఆశలతో ఎదురుచూస్తూ ఉంది అ వరి పైరు. ప్రభుత్వ భూమిని ఫారెస్ట్ భూములంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకొవాలని పాలకులను రైతు యాదయ్య వేడుకుంటున్నాడు.



## మోడీ సంక్షేమ పథకాల గురించి యువతకు అవగాహన కార్యక్రమం

**చౌటుప్పల్ మండలం వెలుతురు ఫిబ్రవరి 07:** గావ్ చలో ఘర్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం పేద ప్రజలకు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి ఆర్ఎంపీ డాక్టర్ కు మరియు అంగన్వాడీ టీచర్లకు ఆశా వర్కర్లకు గ్రామంలోని విద్యావంతులకు యువతకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో అభియాన్ ప్రవాసి బత్తుల జంగయ్య గౌడ్.దూడల బిక్షం గౌడ్.బోయ సంజీవ సప్పిడి లింగారెడ్డి బాతరాజు వెంకటేశం చినుకుల మల్లేశం దిండు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘట్కేసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌ని మర్యాదపూర్వకంగా
# కలిసిన మాటూరి శ్రీనివాస్ గౌడ్

**ఘట్కేసర్ వెలుతురు ఫిబ్రవరి 07:** ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఛాంబర్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవర్ధనగిరి ని మర్యాద పూర్వకంగా కలిసిన రాచకొండ మీడియా క్లబ్ ఫౌండర్ (అధ్యక్షులు) మాటూరి శ్రీనివాస్ గౌడ్.





హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:
బుధవారం రోజున గాంధీ భవన్ లో షాద్ నగర్ ఎమ్మెల్యే శ్రీ ఈర్లపల్లి శంకర్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బొమ్మపాల వెంకటయ్య సీనియర్ జర్నలిస్ట్ నాయకులు

# అమెరికాలో దారుణ ఘటన

## హైదరాబాద్ విద్యార్థిపై దుండగుల దాడి

**చికాగో,ఫిబ్రవరి7 వెలుతురు:** అమెరికాలో హైదరాబాద్ విద్యార్థిపై దుండగుల దాడికి పాల్పడ్డారు. సయ్యద్ మజాహిర్ అలీ అనే హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి చికాగోలోని ఇండియన్ వెస్లీయన్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. విద్యార్థిపై నలుగురు దుండగులు విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. తల, ముక్కు, నోటిపై సయ్యద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దుండగుల దాడిలో తీవ్ర గాయాలైన సయ్యద్ మజాహిర్ అలీ.. తనని కాపాడాలంటూ ఇండియన్ ఎంబసీ అధికారులకి ఫోన్ చేశాడు. హైదరాబాద్‌లో విద్యార్థి తల్లిదండ్రులు సైతం కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ దృష్టికి కుటుంబం తీసికెళ్లింది. తమ కుమారుడిని కాపాడాలంటూ సయ్యద్ మజాహిర్ అలీ కుటుంబ సభ్యులు కేంద్రమంత్రికి లేఖ రాశారు. అమెరికాలో ఇటీవల దుండగులు రెచ్చిపోయి దాడులు చేస్తున్నారు.

# కృష్ణానదిలో పురాతన విష్ణు విగ్రహం లభ్యం

**బెంగళూరు,ఫిబ్రవరి7వెలుతురు:** కర్నాటకలోని రాయ్ చూర్ సమీపంలో కృష్ణా నది ఒడ్డున విష్ణుమూర్తి విగ్రహం ఒకటి పురావస్తు అధికారులకు దొరికింది. విశేషం ఏమిటంటే? ఈ విగ్రహం అయోధ్య రామాలయంలో ఇటీవల ప్రతిష్ఠించిన బాల రాముడి విగ్రహాన్ని పోలి ఉండటం. విష్ణుమూర్తి విగ్రహానికి చుట్టూ ఉన్న అమరికపై దశావతారాలు చెక్కి ఉన్నాయి.





నల్లరాతిపై చెక్కిన విష్ణుమూర్తి విగ్రహం కొన్ని వందల ఏళ్ల క్రితం నాటిదని భావిస్తున్నారు. దీంతోపాటు ఒక శివలింగం కూడా లభించింది. రాయ్ చూర్ యూనివర్శిటీలో చరిత్ర, ఆర్కియాలజీ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ పద్మజ దేశాయ్ మాట్లాడుతూ అప్పట్లో ఈ విష్ణుమూర్తి విగ్రహం ఏదైనా ఆలయం గర్భగుడిలో ఉండి ఉండవచ్చనీ, ఆలయాన్ని ధ్వంసం చేసే ప్రమాదం ఉందని భావించి, విగ్రహాన్ని కృష్ణానదిలో నిమజ్జనం చేసి ఉండవచ్చనీ అభిప్రాయపడ్డారు. ఈ విగ్రహం 11 లేదా 12వ శతాబ్దానికి చెందినదై ఉండవచ్చని పురావస్తు శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు..

# ఢిల్లీ వేదికగా హీటెక్కిన కర్ణాటక రాజకీయం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7వెలుతురు:** కర్ణాటక రాజకీయాలు దేశ రాజధాని ఢిల్లీ వేదికగా హీటెక్కాయి. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం పక్షపాతం చూపిస్తోందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రభుత్వం ఆరోపించింది. దీంతో ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ సారథ్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆందోళనలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేంద్రం తీరును ఎండగడుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. మరోవైపు కాంగ్రెస్‌కు కౌంటర్‌గా ఢిల్లీ, కర్ణాటకలో బీజేపీ కూడా నిరసనలకు దిగింది. కేంద్రం ఇస్తున్న నిధులను కాంగ్రెస్ దుర్వి నియోగం చేస్తోందని బీజేపీ ఆరోపించింది. సిద్ధరామయ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్నదాతలను ఆదుకోవడంలో సర్కార్ పూర్తిగా విఫలమైందని బీజేపీ నేతలు ధ్వజమెత్తారు. ఆందోళనలో భాగంగా బీజేపీ శ్రేణులు కర్ణాటకలో దూకుడుగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి కార్యాలయానికి తాళాలు వేసేందుకు ప్రయత్నించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆందోళనకారులను అదుపు చేసేందుకు వాటర్ ఫిరంగులు ఉపయోగించారు. ఈ సందర్భంగా బీజేపీ–పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు నిరసనలు తెలుపుతూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నార న్నారని బీజేపీ ఆరోపించింది. ఇదిలా ఉంటే ఆర్థిక కేటాయింపులు, పన్నుల కేటాయింపుపై కేంద్రం–కాంగ్రెస్ సర్కార్ మధ్య గత రోజులుగా మాటల యుద్ధం నడుస్తోంది. నిరసనలు ఇంతటితో ముగుస్తాయా? లేదంటే సార్వత్రిక ఎన్నికల వరకు కొనసాగుతాయో వేచి చూడాలి.

# జపాన్‌లో రికార్డు స్థాయిలో హిమపాతం

**హక్కైడో, ఫిబ్రవరి 7 వెలుతురు:** జపాన్‌లో ఇటీవల రికార్డు స్థాయి హిమపాతం మొదలు కావడంతో అరుదైన కిల్లర్ వేల్స్‌కు ప్రాణాల మీదకు వచ్చింది. ఉత్తర జపాన్‌లోని హక్కైడో తీరంలో గల రౌస్ అనే ప్రదేశానికి కిలో మీటరు దూరంలో గడ్డకట్టిన నీటి మధ్య చిన్న ఖాళీ ప్రాంతంలో దాదాపు 10 కిల్లర్ వేల్స్ చిక్కుకున్నాయి.ఇవి కదలడానికి జాగా లేకపోవడంతో.. తలలను నీటి బయటపెట్టి శ్వాస తీసుకునేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నాయి. దీనికి సంబంధించిన ఫోటోలను జపాన్ జాతీయ టెలివిజన్ ఛానెల్ ప్రసారం చేసింది. ఆ మూగజీవాలు గాలి ఆడకపోవడంతో నానా అవస్థ పడుతున్న తీరు చూసి జంతుప్రేమికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ప్రాంతాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. కిల్లర్ వేల్స్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏటా రౌస్ దగ్గరకు పెద్ద ఎత్తున పర్యటకులు వెళ్తుంటారు.అయితే, ఈ దృశ్యాలను చూసిన కొందరు మత్స్యకారులు అధికారులను అలర్ట్ చేశారు. ఆర్కాస్‌ను రక్షించేందుకు అక్కడకు చేరుకోవడం కోస్టుగార్డ్ సిబ్బందికి తీవ్ర ఇబ్బందిగా మారింది. అక్కడి నీరు మొత్తం గడ్డ కట్టిపోయింది. మంచు కరిగిపోయే వరకు తాము ఏమీ చేయలేమని అధికారులు తెలిపారు. అలాగే, 2005లో కూడా ఇలానే మంచులో ఆర్కాస్ చిక్కుకుపోయి ప్రాణాలను కోల్పోయాయి. ఆ ఘటన కూడా రౌస్ సమీపంలోనే జరిగింది. ఉత్తరార్ధ గోళంలో లోతట్టు ప్రాంతంగా హక్కైడోను పేర్కొంటారు. గతంలో ఇక్కడ భారీగా మంచు గడ్డకట్టి ఉండేదని శాస్త్రవేత్తలు చెబుతుంటారు.

# వీధికుక్కల దాడిలో బాలుడికి గాయాలు

**యాదాద్రి భువనగిరి,ఫిబ్రవరి 7 వెలుతురు:** జిల్లాలో వీధి కుక్కలు బీభత్సం సృష్టిస్తున్నాయి. తాజాగా భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామం లో చిన్నారి ప్రణయ్‌పై వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో ప్రణయ్ అనే బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు బాలుడిని వెంటనే స్థానికంగా ఉన్న దవాఖానకు తరలించి చికిత్స అందించారు. గ్రామంలో ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తాయోనని గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. వీధి కుక్కల బెడద నుంచి రక్షించాలని స్థానికులు అధికారులకు మొర పెట్టుకున్నారు.






# ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు

**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 07:** తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రమాబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ విచ్చేసి పూలమాలలు వేసి అనంతరం వారు మాట్లాడుతూ... రమాబాయి అంబేద్కర్ చేసిన త్యాగాలు మరవరానివని విద్య దారినే ఏదైనా సాధించవచ్చని వారు ఎన్నో అవమానాలు ఎదురైన ధైర్యాన్ని కోల్పోకుండా అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ , క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7వ తేదీన ఖమ్మంలోని టిటిడిసిలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై

# సెమినార్, అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 7, 2024:**
ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై ఫిబ్రవరి 7వ తేదీన ఖమ్మంలోని టిటిడిసిలో ఒక రోజు సెమినార్, అవగాహన కార్యక్రమాన్ని ఎమ్ఎస్ఎమ్ఇ డిఎఫ్ఒ, భారత ప్రభుత్వ ఎమ్ఎస్ఎమ్ఇ మంత్రిత్వ శాఖ నిర్వహించింది.
ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం యొక్క ప్రాముఖ్యత, పథకం యొక్క ప్రయోజనాలను పొందేందుకు లబ్దిదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానం గురించి చేతి వృత్తిదారులకు, కళాకారులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యంగా ఉంది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీమతి జ్యోతి మాట్లాడుతూ, కళాకారులు రూపొందించిన వస్తువులు, కళాకృతులు కేవలం అందం, నిత్యావసర వస్తువులు మాత్రమే కాకుండా దేశ ప్రాచీన సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబిస్తాయన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పథకం యొక్క ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.
అనంతరం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ కె. శివరామ ప్రసాద్ ఈ పథకంపై వివరణాత్మక ప్రదర్శనను అందించారుబీ ఈ పథకంలో నమోదు చేసుకోవడానికి దశలవారీ విధానాన్ని




వివరించారు. ఖమ్మం జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీ అజయ్ కుమార్, సిఎస్‌సి అధికారులు కూడా ఈ సందర్భంలో మాట్లాడారు.
ముగింపు సమావేశంలో సదస్సులో పాల్గొన్నవారి సందేహాలను సంబంధిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి 400 మంది కళాకారులు హాజరయ్యారు.




# నిలోఫర్ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,ఫిబ్రవరి7 వెలుతురు:**
లోఫర్ ఆసుపత్రి మొదటి అంతస్తు ల్యాబ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఆసుపత్రి లోపల దట్టమైన పొగతో నిండిపోయింది. దీంతో పిల్లలు, తల్లిదండ్రులు, అస్పత్రి సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. తక్షణమే ఈ ప్రమాదంపై అధికారులు స్పందించారు. జరిగినది స్వల్ప అగ్ని ప్రమాదమేనని నీలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి వెల్లడించారు. మొదటి అంతస్తులో ల్యాబ్ లోని ఫ్రిడ్జ్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందని తెలిపారు. ఫ్రిడ్జ్ దగ్గరలో ఉన్న రబ్బరు పదార్థాల వల్ల ఎక్కువ పొగ వచ్చిందన్నారు. దీంతో పేషంట్స్ అటెండర్స్ కొంత భయాందోళనకు గురయ్యారన్నారు. వెంటనే తమ సిబ్బంది ఫైర్ సిలిండర్ల సహాయంతో మంటలు ఆర్పివేశారని ఉషారాణి తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. సిబ్బంది ఫైర్ సేఫ్టీ పై ట్రైన్ అయ్యి ఉండడం వల్ల వెంటనే మంటలు ఆర్పివేశారు అని ఉషారాణి వెల్లడించారు.


## ఫిబ్రవరి 11 నుంచి
# యాదాద్రి కొండపైకి ఆటోల అనుమతి

**హైదరాబాద్,ఫిబ్రవరి 7 వెలుతురు:**
తెలంగాణలో అనేక ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా యాదాద్రిలో నరసింహస్వామి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. ప్రస్తుతం యాదాద్రి కొండపైకి ఆర్టీసీ బస్సులు మాత్రమే వస్తున్నాయి.. అన్ని వాహనాలను అనుమతించడం లేదు. సొంత వాహనాల్లో కొండపైకి వెళ్లాలనుకునే భక్తులకు పార్కింగ్ ఫీజులు ఆకాశాన్నంటాయి. ఈ క్రమంలో యాదాద్రి భక్తులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇక నుంచి యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతిస్తారు. ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు ఫిబ్రవరి 11 నుంచి మొదటి ఘాట్ రోడ్డు ద్వారా ఆటోలను కొండపైకి అనుమతించాలని నిర్ణయించినట్లు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రకటించారు. యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించాలని నిర్ణయించారు. రోజుకు 100 ఆటోలు షిఫ్టుల వారీగా కొండపైకి నడుస్తున్నాయని వివరించారు.మొదటి షిఫ్టు ఉదయం 3 గంటల నుంచి ఒంటి గంట వరకు, రెండో షిఫ్టు మధ్యాహ్నం 1 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఒక్కో షిఫ్టులో 50 ఆటోలు నడపాలి. కొండపైన 25 ఆటోలు ఉంటే మరో 25 ఆటోలు కొండ కింద ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు కొన్ని దిశానిర్దేశం చేశారు. ఒక్కో ఆటోలో డ్రైవర్‌తో పాటు ముగ్గురు ప్రయాణికులను మాత్రమే అనుమతించాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్, వెహికల్ ఆర్సీ వంటి అన్ని రకాల సర్టిఫికెట్లు కలిగి ఉండాలన్నారు. ఇంకా ఆటో డ్రైవర్లపై నిరంతర నిఘా ఉంటుందని వివరించారు. ఆటో చార్జీలు ఎంతమేరకు నిర్ణయించాలనేది ఆటోడ్రైవర్లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. యాదాద్రి కొండపై భక్తులకు కనువిందు చేసేందుకు వీలుగా పదిరోజుల్లో డార్మెటరీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని బిర్లా ఐలయ్య తెలిపారు. కొండపైకి ఆటోలను 12 ఏప్రిల్ 2022 నుంచి అనుమతించకపోవడంతో యాదగిరిగుట్ట ఆలయ అధికారులపై ఆటో డ్రైవర్లు ధర్నాకు దిగిన విషయం తెలిసిందే.. గుట్టపైకి ఆటోల రవాణాకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆటోడ్రైవర్లు ఆలయం ఎదుట ఆందోళన చేసారు. ఎన్నో ఏళ్లుగా వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నామని అన్నారు. చాలా మంది భక్తులకు,వృద్ధులకు,వికలాంగులు కూడా దర్శనం కోసం కొండకు చేరుకోవడానికి తాము సహాయం చేస్తున్నామని ఆటోడ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో కొండపైకి ఆటోలను నిషేధించారని, మాకు కష్టాలు తప్పవని ఆటోడ్రైవర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం మారడం ఆటోవాళ్ల కష్టాల్లో వెలుగు రావడం అయ్యిందని పలువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బిజెపికి బాబూమోహన్ గుడ్‌బై

- వరంగల్ టిక్కెట్ నిరాకరించడంపై ఆగ్రహం

**హైదరాబాద్,ఫిబ్రవరి7 వెలుతురు:**
తెలంగాణలో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. మాజీ మంత్రి, ప్రముఖ సినీ నటుడు బాబూ మోహన్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ చేసినా ఎత్తడం లేదన్నారు. బీజేపీ కోసం తాను చాలా కష్టపడి పనిచేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఎన్నికల్లో తిరిగి ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీ నేతలు కొందరు తనను అవమానించారని ఆరోపించారు. ఎప్పటికైనా వరంగల్ ప్రజలకు ఎంపీగా సేవలందించాలని తాను నిర్ణయించుకున్నానని తెలిపారు. జీవితంలో కచ్చితంగా ఒక్కసారైనా అక్కడి నుంచి




ఎంపీగా పోటీ చేసి గెలుస్తానని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. అందుకు టిక్కెట్ అడిగితే నిరాకరించారని అన్నారు. మీడియా సమావేశం సందర్భంగా వేరే పార్టీలో చేరతారా..? అని ప్రశ్నించగా.. దానిపై ఇంకా ఆలోచించలేదని బాబూ మోహన్ సమాధానం ఇచ్చారు. బాబూమోహన్ వరంగల్ ఎంపీ టికెట్‌ను ఆశించారు. అయితే, అందుకు కమలం పార్టీ నిరాకరించిందని సమాచారం. దీంతో తీవ్ర అసంతృప్తితోనే ఆయన కమలం పార్టీకి గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది. తాను పార్టీ నుంచి వెళ్లిపోతే తన విలువేంటో తెలుస్తుందని అన్నారు.

# మేడిగడ్డ కూలిపోతుంది!

- ఇది విజిలెన్స్ విచారణలో తేలింది.. ప్రమాదంలో 'అన్నారం'
- కృష్ణా జలాలపై కేసీఆర్, హరీశ్‌వి పచ్చి అబద్ధాలు
- ఉమ్మడి రాష్ట్రంలో కన్నా బీఆర్ఎస్ హయాంలోనే తీవ్ర నష్టం
- ఏపీకి నీటిని తరలిస్తున్నా ఎందుకు మాట్లాడలేదు?: ఉత్తమ్

**కోదాడ, ఫిబ్రవరి 7, వెలుతురు:**
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోతుందని విజిలెన్స్ విచారణలో తేలిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అంతేకాకుండా.. అన్నారం ప్రాజెక్టు ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు నివేదిక అందిందన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కోదాడలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఉత్తమ్ విలేకరులతో మాట్లాడారు. కృష్ణా జలాలు, ప్రాజెక్టుల అప్పగింతపై మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావు అసత్యాలు, అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నీటి పంపకాల్లో అన్యాయం జరుగుతుందనే 2014లో తెలంగాణను తెచ్చుకున్నామని గుర్తు చేశారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో 60 శాతం వాటాగా 551 టీఎంసీలు తెలంగాణకు రావాల్సి ఉందన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ ఢిల్లీ వెళ్లి కేంద్రం, కృష్ణా బోర్డు ముందు తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 511 టీఎంసీ ఇవ్వాలని అడిగిన మాట నిజమో



కాదో చెప్పాలన్నారు.
ఏపీ సీఎం జగన్, కేసీఆర్ ఏకాంత చర్చలు జరిపిన ప్రతిసారీ కృష్ణానదిపై ఏపీ అక్రమ ప్రాజెక్టులు నిర్మించిందని, అయినా కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో ప్రవహించే జలాల్లో గ్రావిటీ ద్వారా రోజుకు 8 టీఎంసీలు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు రావాల్సి ఉందన్నారు. 2020 మేలో ఆ నీటిని రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఏపీకి తరలిస్తున్నా మౌనంగా ఉన్న కేసీఆర్.. కాంగ్రెస్ ఏమీ చేయకముందే పెద్ద మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 8 టీఎంసీలను ఉచితంగా తరలించినా మాట్లాడకుండా రెండు టీఎంసీల నీటి కోసం రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడమేంటని ప్రశ్నించారు. అక్టోబరు 2021లో మేడిగడ్డ కుంగిపోతే.. నేటికీ కేసీఆర్ ఒక్కమాట మాట్లాడలేదని, దీనిపై ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల అప్పగింతపై నిర్ణయం తీసుకోకపోయినా.. బీఆర్ఎస్ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# తీర్థయాత్రలు ... అంతరార్థాలు

**నానా శ్రాంతాయ శ్రీరస్తి రోహిత శుశ్రుమ పాపో నృషద్వరో జన ఇంద్ర ఇచ్చరతః బాగా చరైవేతి**

భారతీయ జీవనవిధానంలో తీర్థయాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉన్నది. ఐతరేయ బ్రాహ్మణంలో హరిశ్చంద్రుని పుత్రుడైన రోహితునికి అతని గురువులైన పర్వత, నారదులు ఈ శ్లోకాన్ని ఉపదేశించారు. 'ఓ రోహిత! అన్ని విధాలా కష్టపడిన వానికే సంపదలు వశమౌతాయి. ఏ పనీ చేయకుండా కాలం గడిపే వ్యక్తి దోషిగా మిగిలిపోతాడు. లోకసంచారం చేసేవారికి ఇంద్రుడే మిత్రుడౌతాడు. అందుకని లోకంలో సంచరించు." అని చెప్పారు.

ఏకాంతంలో అతిథితో సంభాషిస్తున్న రామునికి దుర్వాసమహర్షి వచ్చాడని అనుమతి లేకుండా వచ్చి తెలియజేసిన లక్ష్మణునికి రాజధర్మముల ననుసరించి దేశబహిష్కారశిక్ష విధించాడు రాముడు. లక్ష్మణుడు తీర్థయాత్రలో తన శేషజీవితాన్ని గడిపాడు. అదే విధంగా ద్రౌపదితో ఏకాంతంలో ఉన్న ధర్మరాజుకు ఏకాంత భంగంచేసిన అర్జునుడు ఒక సంవత్సరకాలం నిషేధాన్ని పొంది తీర్థయాత్రలో కాలం గడిపి అపారమైన అనుభవాన్ని, ఎన్నో విశిష్ట శక్తులను సంపాదించారని మహాభారతం చెబుతున్నది. పాండవులు 12 సంవత్సరాల వనవాసకాలంలో ఎన్నో ఆశ్రమాలను దర్శించారు. ఎన్నో పవిత్ర నదీక్షేత్రాలను చూశారు. వారు ఆ సమయంలో పొందిన అనుభవాలు, జ్ఞానం, శక్తి అనంతం.

తీర్థ శబ్దానికి శాస్త్రం, యజ్ఞం, పుణ్యక్షేత్రం,



రాజనీతి ఉపాయం, ఉపాధ్యాయుడు, ఋషులు సేవించిన నదీ, తటాకాదులు, అవతారం, మంత్రి, వేదములు, అగ్ని హోత్రం ఇలా అనేక అర్థాలున్నాయి. పండితుల్ని సేవించి అరుదైన శాస్త్రాలను తెలుసుకోవటానికి, యజ్ఞాలను చూడటానికి, (యజ్ఞాల వల్ల వర్షాలు పడతాయి. కనుక యజ్ఞసంస్కృతిని ప్రోత్సహించడం కోసం), పుణ్యక్షేత్రాలను దర్శించి పునీతులు కావడం కోసం, ప్రజాహితం కోసం రాజనీతి ఉపాయాలను సంపాదించటం కోసం, గొప్ప గురువులు తారసిల్లితే వారి అనుగ్రహంతో మంచి ఆశీస్సులను పొందటం కోసం, వివిధ దేవతామూర్తులను వీక్షించడం కోసం, వేద విద్యను రక్షించడం కోసం ... తీర్థయాత్రలు చేయాలన్నమాట.

ధర్మశాస్త్రంలో చెప్పిన విధంగా తీర్థాలు జంగమ, స్థావర, మానసములని మూడు రకాలు. మహా పురుషులు, ఆచారపరాయణులు కదిలే తీర్థములట. అందుకని వీరిని జంగమ తీర్థములు అంటారు. వారి మాటలు వింటే చాలు విన్నవారికి జీవితం, మనస్సు, బుద్ధి పవిత్రతని పొందుతాయట. ఇక మానసిక తీర్థములు అంటే సత్యం, క్షమ, ఇంద్రియనిగ్రహం, సర్వభూతదయ, అంతటా ఋజుప్రవర్తన కలిగి ఉండటం, దానం, దమము, సంతోషం, బ్రహ్మచర్యం, అందరితో మధురంగా మాట్లాడటం, జ్ఞానం, ధృతి, పుణ్యం... అని బ్రహ్మాండ పురాణంలో చెప్పారు. వీటివల్ల మనస్సు శుద్ధమౌతుంది. ఇక భౌమతీర్థాలు.. నదులు, ప్రాచీనమైన చెరువులు, పుణ్యక్షేత్రాలు, ప్రాచీన దేవాలయాలు వంటివి.

మహాపురుషులను చూడటం కోసం, పైన చెప్పిన సద్గుణాలను అలవర్చుకోవాలని, దివ్య ప్రాంతాల్లో ఆ క్షేత్ర మహత్యాన్ని అనుభవించటానికి తీర్థయాత్రలు చేయాలి. ఏ వ్యక్తి అయినా ఉన్నత సంస్కారాలను పొందాలనుకున్నా, తాను చేసిన పాపాలు పోవాలనుకున్నా, మహాపురుష సందర్శనం కావాలనుకున్నా, తటాకాదులలో స్నానం చేయటం వల్ల వివిధ ఓషధీ వనాలమీదుగా ప్రవహించే వాటి ప్రభావం వల్ల పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందాలన్నా, మంచి బుద్ధి వికాసం కావాలన్నా తీర్థయాత్రలు ఉపయోగపడతాయి.



# అన్నదాత అవధూత!

"పేదవాడి ఆకలి తీర్చడం, లేనివాడి కడుపు నింపడం... ఇదే నిజమైన మాధవ సేవ!" అని బోధించిన అవధూత కాశిరెడ్డి నాయన. కష్టాలు తీర్చే పెన్నిధిగా ఎందరికో ఆరాధ్యుడైన ఆధ్యాత్మిక గురువు. సామాన్యులను ఆదుకోవడం కోసం జీవితాంతం పాటు పడిన మహనీయునిగా ప్రసిద్ధి చెందిన కాశిరెడ్డి నాయన అసలుపేరు మున్నళ్లి కాశిరెడ్డి. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా సీతారామపురం మండలం బెడుసుపల్లిలో సుబ్బారెడ్డి, కాశమ్మ దంపతులకు రెండవ సంతానంగా జన్మించారు.

ఒకవైపు ఆటపాటలూ, మరోవైపు ఆధ్యాత్మిక చింతనతో ఆయన బాల్యం గడిచింది. పదహారేళ్ళ వయసులో చదువు చాలించి, వ్యవసాయ పనులు చేపట్టారు. ఒకసారి వేపచెట్టు కింద కాశిరెడ్డి కూర్చొని ఉండగా, ఆయనకు అంతర్వాణి దిశా నిర్దేశం జరిగింది. సొంత ఊరు నుంచి ప్రకాశం జిల్లా వెలుగొండ గ్రామానికి చేరుకున్నారు. అక్కడ అతిరాచ గురవయ్య స్వామిలో ఆయనకు సద్గురు సాక్షాత్కారం అయింది. గురవయ్య స్వామి శిష్యరికంలో మంత్రోపదేశం పొందారు. తన గమ్యమేమిటో అవగతం అయింది. గురువు సూచన మేరకు తీర్థయాత్రలు ప్రారంభించారు. కన్యాకుమారి మొదలు కాశీ వరకూ దేశంలో కాశిరెడ్డి దర్శించని క్షేత్రం లేదు. కాశీలో మూడేళ్ళు గడిపారు.



గరుడాద్రి వద్ద పన్నెండేళ్ళు తపస్సు చేశారు. తరువాత పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ అన్న దానం, గోసేవ, ఆలయాల జీర్ణోద్ధరణలపై విస్తృతంగా ప్రచారం చేశారు.

### అన్నాన్ని పంచుకోవాలి!

"అమ్మా.. ఆకలితో ఉన్న వారికి పట్టెడన్నం పెట్టండి. శక్తి లేకపోతే గంజి పోయండి. పది మంది అన్నం ఒక్కరు తినకూడదు. నలుగురికి సరిపోయే అన్నం పది మంది పంచుకోవాలి!" అని కాశినాయన బోధించేవారు. నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో ఎందరినో ఆదుకున్నారు. నీడనిచ్చారు. ఆకలి తీర్చారు. కష్టాలలో తోడూనీడగా నిలిచారు. భక్తులు ఆయనను తండ్రిగా భావించేవారు. కాశిరెడ్డి నాయన అని ఆప్యాయంగా పిలుచుకొనేవారు. కాశిరెడ్డి నాయన ఎన్నో ఆలయాలను పునరుద్ధరించారు. నెల్లూరు జిల్లాలోని క్రీ.శ 1406 నాటి ఘటిక సిద్ధేశ్వరాలయం 1974లో ఆయన చేతుల మీదుగా పూర్వ వైభవం సంతరించుకుంది. కాశి నాయన 1995 డిసెంబర్ 6న పరమపదించారు.

### వందకుపైగా ఆశ్రమాలు

కాశిరెడ్డి నాయన సమాధి ఉన్న కడప జిల్లా నరసాపురం మండలంలోని జ్యోతి క్షేత్రం నిత్యం భక్తులతో సందడిగా ఉంటుంది. ఇది కడప జిల్లా ఆళ్ళగడ్డకు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ నిరంతర అన్నదాన యజ్ఞం కొనసాగుతూ ఉంటుంది. ఏ సమయంలో వెళ్ళినా ఆదరించి, అన్నం పెట్టడం దీని విశిష్టత. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా భక్తులు ఇక్కడకు వస్తూ ఉంటారు.

నరసాపురం మండలం పేరును 'కాశినాయన మండలం'గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్చింది. కాశినాయన పేరిట రాయలసీమ ప్రాంతంలో వందకు పైగా ఆశ్రమాలు నడుస్తున్నాయి. అన్నదానంతో పాటు గోసంరక్షణకు కూడా ఇవి పాటుపడుతున్నాయి. వీటిలో తిరునాళ్ళతిప్ప ఆశ్రమం ఒకటి. ఇది అనేక ఆలయాల సముదాయంతో, పవిత్ర క్షేత్రంగా రూపుదిద్దుకుంటోంది. అలాగే, మహారాష్ట్రలోని షిరిడి నుంచి నాగర్‌సోల్ వచ్చే దారిలో, కర్నూలు, కడప, ప్రకాశం, అనంతపురం, నెల్లూరు జిల్లాల్లో ఎన్నో దేవాలయాలు, ఆశ్రమాలు అన్నార్తులను ఆదుకుంటున్నాయి.



ఈ ప్రపంచంలో 'మతం' అనేదే లేని చోటు ఒకటి ఉండేది. అది వేద కాలపు భారత(ప్ర)దేశం. 'భా' అంటే 'కాంతి' లేదా 'ప్రకాశం' అనీ, 'రత' అంటే 'అంకితమైన', 'ఆసక్తి కల' అనీ అర్థాలు. భగవంతుడు కాంతి రూపుడు. భారతం' అంటే 'భగవంతుడికి అంకితమైనది' లేదా 'భగవంతుడిపై ఆసక్తి కలది' అని భావం. అలాంటి భారతదేశంలో మతం లేని భగవత్ చింతన మాత్రమే ఉండేది. అది వేద ప్రతిపాదితం. వేదంలో మతం లేదు. మతం లేకుండా ప్రజలు ప్రశాంతంగా జీవించేవారు. మహర్షుల ఉపదేశాలూ, సందేశాలూ, పరిశీలనలూ, ప్రతిపాదనలూ వేదం అయినాయి.

# వేదంలోకి వెళ్దాం

### మొదట మూడు! తరువాత నాలుగు!!

'వేదం' అంటే విద్య లేదా జ్ఞానం అని అర్థాలు. తొలి దశలో వేదం ఒకటే. ఆపై మూడు విభాగాలై 'త్రయీ విద్య' అయింది. 'ఋక్', 'యజుర్', 'సామ' అని ఆ విభాగాలకు పేర్లు. మహాభారత కాలానికి కూడా వేదం త్రయీ విద్య గానే ఉండేది. అటు తరువాత 'అథర్వ' అన్న మరొకదానితో వేదం నాలుగు విభాగాలు లేదా శాఖలయింది. వేదం అన్నది నైతిక మార్గదర్శకాల, కర్మ కాండల, ప్రవర్తనా సూత్రాల క్రోడీకరణ కూడా! దైనందిన జీవనానికీ, అధ్యాత్మిక అభ్యాసానికీ మహర్షులు పలువురి సమష్టి ప్రయత్నమే వేద సంపుటి. 'వేద యతి యతో ధర్మాధర్మ ఇతి వేదః' ధర్మా ధర్మాలను తెలియజేసేది వేదం.

### మంత్రాలు... బ్రాహ్మణాలు... ఆరణ్యకాలు... ఉపనిషత్తులు!

వేదం నాలుగు భాగాలుగా ఉంటుంది. మంత్రం, బ్రాహ్మణం, ఆరణ్యకం, ఉపనిషత్ అనేవి. మంత్ర భాగాన్ని 'సంహిత' అని కూడా అంటారు. ఈ సంహితలు అయిదు. అవి ఋక్ సంహిత, కృష్ణ యజుస్సంహిత, శుక్ల యజుస్సంహిత, సామ యజుస్సంహిత, అథర్వ సంహిత. ఇక, బ్రాహ్మణాలు అయిదు. అవి ఐతరేయ బ్రాహ్మణం, తైత్తిరీయ బ్రాహ్మణం, శతపథ బ్రాహ్మణం, షడ్వింశ బ్రాహ్మణం, గోపథ బ్రాహ్మణం. మంత్రం అన్నదానికి పలు అర్థాలున్నాయి. యజ్ఞం చేసే వాళ్లు పలికే శబ్ద సమూహం మంత్రాలే. మంత్రాలను 'ఋక్, యజుస్, సామ'లని అన్నారు. ఋక్‌లు అంటే స్తుతులు, దైవ ప్రార్థనలు. వీటిని 'సూక్తాలు' అనీ అన్నారు. వేద సాహిత్యమంతా మంత్రాలే. మంత్రం లేదా సంహిత భాగానికి వివరణలు బ్రాహ్మణాలు. యజ్ఞాలను నిర్వహించే తీరును బ్రాహ్మణాలు వివరిస్తాయి.

ఋక్‌లు, బ్రాహ్మణాలు కర్మకాండకు సంబంధించినవి. మంత్రం, బ్రాహ్మణ శాఖల తరువాత ఆరణ్యకాలు ఉంటాయి. ఆరణ్యకాలు రెండు మాత్రమే కనిపిస్తున్నాయి. అవి ఐతరేయారణ్యకం, తైత్తరీయారణ్యకం. ఆరణ్యకాలు వైరాగ్యాన్ని ఉపదేశిస్తాయి. వానప్రస్థాశ్రమంలో అరణ్యాలలో అధ్యయనం చెయ్యడం వల్ల అవి 'అరణ్యకాలు' అని అనిపించుకున్నాయి. చివరి సమన్వయం (సింథసిస్) ఉపనిషత్తులలో తెలుస్తుంది. ఉపనిషత్తులు ఆధ్యాత్మికత వైపు నడిపిస్తాయి. అందుకనే వాటిని 'బ్రహ్మకాండ' అని అన్నారు. ఉపనిషత్తులు 108 కనిపిస్తున్నా పది ఉపనిషత్తులు మాత్రమే మౌలికమైనవి, ముఖ్యమైనవి. ఆది శంకరాచార్యులు దశోపనిషత్తులకు మాత్రమే భాష్యాలు రాశారు. అవి ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, తైత్తిరి, ఐతరేయ, ఛాందోగ్య, బృహదారణ్యకాలు. ఇవన్నీ కలుపుకొంటేనే వేద వాఙ్మయం.

### ఏనాటిది ఈ వేదం?

వేదానికి మూలం, కాలం ఇప్పటి వరకూ సరిగ్గా తెలియరాలేదు. అనుకోవడాలూ, అభిప్రాయపడడాలూ, వాదోపవాదాలూ ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కానీ వేదం జీవనది అయి భారతం నుంచి ప్రపంచంలోకి ప్రవహించింది. జీసస్‌కు పదిహేడు శతాబ్దాల ముందే వేదం అరేబియాకు చేరింది. హీబ్రూ భాషలో ఉన్న పాత టెస్టమెంట్‌లో వేద సాహిత్యపు శైలీ, భావాలూ ఉన్నాయని విన్సెంట్ ఎ. స్మిత్ అనే పరిశీలకుడు తెలియజేస్తున్నాడు. వేదాన్ని దృష్టిలో పెట్టుకుని మహమ్మద్ నబికి కన్నా ముందు ఇప్పటికి 2,400 ఏళ్లకు పూర్వం జీవించిన అరబ్బీ కవి, దార్శనికుడు లబీబ్ ఇలా అన్నాడు "ఓ ఆశీర్వదించబడిన హిందూ భూమీ, నువ్వు గౌరవించతగిన దానివి. ఎందుకంటే నీలో భగవంతుడు తన నిజమైన జ్ఞానాన్ని ప్రకటించాడు". విశ్వ గ్రంథ భాండాగారంలో ప్రథమ గ్రంథం 'వేదం' అని పరిశీలకులు నిర్ధారించిన దాన్ని మనం గుర్తుంచుకోవాలి.



### ఆధునిక భావాలెన్నో!

వేదంలోని మొదటి అక్షరం 'అ'. భారత భూమిపై వెలసి నెలకొన్న తాత్త్విక, సాత్విక రచనలకన్నిటికీ వేదమే అధారం. 'ఫిలాసఫీ' అని మనం ఆ రచనల్ని అనకూడదు. 'వాస్తవిక విద్యను దర్శించడంలో హేతువునూ, తార్కికతనూ ఉపయోగించడం 'ఫిలాసఫీ' అవుతుంది. కానీ మనవి వేద జనిత రచనలు కనుక అవి ఫిలాసఫీ అవవు.

'వసుధైక కుటుంబకం' (భూమి ఒక చిన్న కుటుంబం) అన్న విశ్వభావన ప్రపంచ వాఙ్మయంలో తొలిసారి వెలువడింది వేదం నుంచే. శక్తి కేంద్రాల వంటి పలు దేవతలు వేదంలో కనిపిస్తున్నా 'పరమ పురుషుడు ఒక్కడే' (తస్మాత్సర్వైరపి పరమేశ్వర ఏవ హూయతే!) అని వేదం తొలిసారిగా మానవాళికి తెలియజేసింది.

'ఎవరైతే అన్ని ప్రాణులనూ తమలో చూస్తారో, అన్ని ప్రాణులలోనూ తమను చూస్తారో అటువంటి వారికి రోత లేదా విద్వేషం కలగదు' (యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యేవాను పశ్యతి, సర్వ భూతేషు చాత్మానం తతో న విజుగుప్సతే) అని మానవజాతికి తొలిసారి చెప్పి సర్వ జీవ సామరస్యాన్ని నిర్దేశించింది వేదమే. ఎన్నో సార్వకాలిక, సార్వజనీన సత్యాలు వేదం నుంచి పుట్టి ప్రపంచమంతా వ్యాపించాయి.

'సంఘాన్ని ప్రేమించు గౌరవించు, ఆకలి చేత పీడించబడిన వాళ్లను రక్షించు' అని వేదం మానవాళికి నేర్పింది. వర్ణ, లింగ వివక్షలు లేని సమాజాన్ని వేదం నిర్దేశించింది. వేదంలో ఒక వధువు, వరుడితో "నేను ఋక్ (సాహిత్యం), నువ్వు సామం (గానం)" అని అంటుంది. స్త్రీపురుషుల సంబంధం ఎలా ఉండాలో ఇక్కడ చెప్పింది వేదం. మరో చోట ఓ స్త్రీ "నేను శిరస్సును, నేను జెండా(పతాకం)ను, నేను నిప్పుల మాటలు పలుకుతాను. నా భర్త నన్ను అనుసరించనీ!" అంటుంది. ఇక్కడ స్త్రీ స్వేచ్ఛ, ఆత్మవిశ్వాసం, స్త్రీ స్వాభిమానం వ్యక్తమవుతున్నాయి.


'ఓ నమ్మకమా! మాకు నమ్మకాన్నివ్వు, భయం నుంచి విముక్తి నివ్వు, అంతులేని సంపదలకు మమల్ని అధిపతుల్ని చెయ్యి, శ్రేష్ఠమైన జ్ఞానాన్ని ప్రసాదించు' అని మనతో పరమాత్మను అడిగిస్తోంది వేదం. అమెరికా దేశపు తత్త్వవేత్త ఆర్.డబ్ల్యూ. ఎమన్స్ (ఎమర్సన్ కాదు) "వేదంలోని భావం ఉష్ణంపై కాంతిలా ఉన్నతమైనది" అని అన్నాడు. "పరమాత్మ మనల్ని రక్షించాలి, మాకు పోషణనివ్వాలి, మాకు విద్యలలో సామర్థ్యం కలగాలి, తేజస్వులైన మాకు బ్రహ్మవిద్య అవగతం కావాలి, మాలో మాకు విద్వేషాలు కలగకుండా ఉండాలి" (ఓం సహనా వవతు సహనౌ భునక్తు, సహవీర్యమ్/ కరవావహై, తేజస్వీ నావధీ తమస్తు మా విద్విషా వ హై) అని వేదం మన చేత ప్రార్థన చేయిస్తూంటుంది.

**వేదాన్ని 'శ్రుతి' అని కూడా అంటారు. మనకు తెలుసు గానానికి శ్రుతి ఉంటుందని. గానం శ్రుతిలోనే ఉండాలి. మన జీవన గానాలు శ్రుతిలోనే సాగాలి. మనం శ్రుతిలో కలవాలి. వేదాలలోకి వెళదాం. సత్యాలను ఆస్వాదిద్దాం.**

# విద్యతో చతుర్విధ పురుషార్థాలు..

**సృష్టిలో ప్రతి ప్రకృతి శక్తినీ దేవతగా భావించడం భారతీయ సంప్రదాయంలో విశిష్టత. మన జీవితంలో అత్యవసరమైన ధనం మన దృష్టిలో వట్టి రూపాయి కాదు. సాక్షాత్తూ లక్ష్మీదేవి. అలాగే జ్ఞానాన్నిచ్చే విద్య కేవలం చదువు కాదు. సాక్షాత్తూ సరస్వతీ దేవి. అటువంటి సరస్వతీదేవిని బమ్మెర పోతన తన భాగవతంలో విశేషంగా ప్రార్థించాడు. ఆ పద్యం భారతీయ విద్యావ్యవస్థ మొత్తాన్నీ ప్రతిబింబిస్తుంది.**

**'క్షోణితలంబు నెన్నుదురు సోకగ
మ్రొక్కినుతింతు సైకత
శ్రోణికి చంచరీకయ సుందరవేణికి, రక్షితామర
శ్రేణికి తోయజాతభవ చిత్త వశీకరణైక వాణికిన్
వాణికి, అక్షదామశుక వారిజ పుస్తక రమ్య పాణికిన్"**



ఈ పద్యం చివరిపాదంలో సరస్వతీదేవి చేతుల్లో జపమాల (అక్షదామం), చిలుక (శుకం), పద్మం (వారిజం), పుస్తకం ఉంటాయని వర్ణించాడు. మనం ఇప్పుడు చూస్తున్న సరస్వతి చిత్రంలో జపమాల, పుస్తకం ఉండి మరో రెండు చేతుల్లో వీణవాయిస్తూ ఉంటుంది. పోతన ఈ మూర్తినే వర్ణించి ఉంటే వీణ ఎందుకకు వదిలేస్తాడు? పైగా చేతుల్లో లేని పద్మాన్ని, చిలుకను, చేతుల్లోనే ఉన్నట్లుగా ఎందుకు వర్ణిస్తాడు? అంటే మనం చూస్తున్న సరస్వతీమూర్తి.. పోతన వర్ణించిన మూర్తి వేరని అర్థమవుతోంది కదా! అయితే వీణ లేకుండా అక్షదామ శుకవారిజ పుస్తకాలు చతుర్భుజాల్లో ధరించిన ఈ మూర్తి ఎవరు? పోతన వర్ణించింది 'శారదామూర్తి' అని, ఆవిడ వైదిక విద్యలకు అధిదేవత అని.. మనం చూస్తున్న సరస్వతీ మూర్తి లౌకిక విద్యలకు అధిదేవత అని వేదవిద్యలోను, సంస్కృత సాహిత్యంలోనూ నిష్ణాతులైన పెద్దల అభిప్రాయం. శృంగేరీ శారదాపీఠం వారు ప్రకటించిన శారదామూర్తి ఇందుకు సమర్థన. ఆ తల్లి చేతుల్లో ఈ నాలూగూ ఉంటాయి. వీణ ఉండదు.

కాబట్టి, పోతన ప్రార్థించిన వాణి లలితాదేవి యొక్క జ్ఞానస్వరూపంగా భావించే 'శారదాదేవి' అని బోధపడుతుంది. భారతీయ జీవన విధానంలో ధర్మ, అర్థ, కామ, మోక్షాల సాధనే జీవిత లక్ష్యంగా భావిస్తారు. విద్య ద్వారా ఈ చతుర్విధ పురుషార్థాలను సాధించడమే లక్ష్యమని 'శారదామూర్తి' చేతుల్లోని నాలుగు ప్రతీకలు సూచిస్తున్నాయి. అమ్మవారి చేతుల్లోని పుస్తకం ధర్మానికి ప్రతీక. పద్మం అర్థానికి ప్రతీక. లక్ష్మీదేవి పుట్టింది దాని నుండే కదా! ఇక, మన్మథుడి వాహనమైన చిలుక.. కామ పురుషార్థానికి ప్రతీక. నాలుగోచేతిలోని జపమాల మోక్షానికి ప్రతీక. జపతపాల ద్వారానే కదా సిద్ధిపొందేది! విద్య ద్వారా ఈ నాలుగు పురుషార్థాలనూ సాధించాలని.. అప్పుడే మనిషికి భవబంధాల నుంచి విముక్తి అని తెలియజేయడం కోసమే విద్యాదేవత తన చేతుల్లో ఆ నాలుగు వస్తువులనూ ధరించిందని గ్రహించవచ్చు. 'సావిద్యా యా విముక్తయే' అని గదా ఆర్యోక్తి!!

# కొబ్బరి నీళ్లలో సబ్జా గింజలను నానబెట్టి తాగితే ...

# అద్భుతం..

## మీ శరీరంలో జరిగే మార్పులివే!



**వింటర్ సీజన్ చివరి దశకు వచ్చింది. పగటి ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. రాబోయే రోజుల్లో ఎండలు మరింత ముదరనున్నాయి. ఎండ వేడిమి నుంచి ఉపశమనం కోసం చాలా మంది కొబ్బరి నీళ్లు తాగుతారు. ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు, ఎలక్ట్రోలైట్స్ శరీరానికి శక్తిని అందిస్తాయి. అయితే కొబ్బరి నీళ్లలో సబ్జా గింజలు లేదా తులిసి విత్తనాలు నానబెట్టి తాగితే శరీరానికి చలువ చేస్తుందని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. ఇవి శరీరానికి సహజ శీతలీకరణిగా పనిచేస్తాయని తెలిపారు. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' రిపోర్ట్ ప్రకారం, ఈ డ్రింక్ తయారీ విధానం, రోజుకు ఎన్నిసార్లు తాగాలో తెలుసుకోండి.**

**సహజ శీతలకరణి**

కొబ్బరి నీళ్లలో కరిగే ఫైబర్, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. డీహైడ్రేషన్‌తో బాధపడే వారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. సబ్జా గింజలు నేచురల్ కూలెంట్‌గా పనిచేస్తాయి. ఇందులో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కల్పిస్తుంది.

**ఎసిడిటీకి చెక్**

కొబ్బరి నీళ్లలో సబ్జా గింజలు వేసి, కాసేపు నానబెట్టి తాగితే శరీరంలోని అధిక వేడి నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ఇవి శరీరానికి కూలింగ్ ప్రభావం అందిస్తాయి. ఈ హెల్తీ డ్రింక్ శరీరంలోని హెచ్‌సీఎల్ ఆమ్ల ప్రభావాన్ని తటస్థీకరిస్తుంది. దీంతో ఎసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది.

**శరీరానికి డిటాక్సిఫికేషన్**

కొబ్బరినీళ్లలో, సబ్జా గింజల్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరం నుంచి మలినాలను బయటకు పంపుతాయి. ఇది డిటాక్సిఫికేషన్ డ్రింక్‌గా పనిచేస్తుంది. బరువు తగ్గించే ప్రయోజనాలను కూడా పొందవచ్చు. కొబ్బరి నీళ్లలో కొద్దిగా నిమ్మరసం కలిపి తాగినా ప్రయోజనం ఉంటుంది.

**డ్రింక్ తయారీ**

ముందుగా 1/2 టీస్పూన్ సబ్జా గింజలను అర కప్పు నీటిలో 10-15 నిమిషాలు నానబెట్టాలి. నానబెట్టిన విత్తనాలను ఒక గ్లాసు కొబ్బరి నీళ్లలో కలిపి తాగడానికి సిద్ధంగా ఉంచుకోవాలి.

**ఎప్పుడు తాగాలి?**

ఈ పానీయాన్ని రోజుకు రెండుసార్లు తీసుకోవచ్చు. ఉదయం 11 గంటలకు, సాయంత్రం 4 గంటలకు తాగవచ్చు.

**సబ్జా గింజలను వీటిలో జోడించవచ్చు**

సబ్జా గింజల్లో ఫైబర్, ఐరన్, ప్రొటీన్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఉదయం పూట నానబెట్టిన సబ్జా గింజలను తినవచ్చు. గంజి, షర్బత్, హెర్బల్ టీలు, స్మూతీస్, పెరుగు, సలాడ్‌లకు జోడించి కూడా వినియోగించవచ్చు.

**జీవనశైలిలో మార్పులు తప్పనిసరి**

అయితే బరువు తగ్గాలనుకునేవారు సబ్జా గింజలతో కూడిన కొబ్బరి నీళ్లను తరచుగా తాగడంతో పాటు రెగ్యులర్‌గా వ్యాయామం చేయాలి. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అప్పుడే బరువు తగ్గే అవకాశం ఉంటుంది.

# భం చిక్.. భం చిక్.. చేయిబాగా..

# ఒంటికి యోగా మంచిదేగా..

## డ్యాన్స్ చేస్తే నిజంగానే ఇన్ని లాభాలు ఉన్నాయా?

**డ్యాన్స్ చేయడం అంటే చాలా మందికి ఇష్టం. వచ్చినా రాకపోయినా.. మూమెంట్‌కి తగ్గట్టుగా ఏదో ఒక స్టెప్ వేస్తారు. కానీ చాలా మందికి నలుగురిలో చేయడానికి చాలా సిగ్గు. కేవలం ఇంట్లో లేదంటే బాత్రూమ్‌లో చేస్తూ ఉంటారు. కొంత మందికి మాత్రం డ్యాన్సే వృత్తి. ఇంకొంత మంది మాత్రం ఎంజాయ్ చేసేందుకు డ్యాన్స్ చేస్తూ ఉంటారు. కానీ డ్యాన్స్ చేయడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. ఈ విషయం మాత్రం ఎవరికీ తెలీదు. డ్యాన్స్ చేయడం వల్ల బరువు తగ్గుతారని చాలా మంది అంటున్నారు. మరి ఇది నిజంగానే నిజమేనా.. డ్యాన్స్ చేయడం వల్ల బరువు తగ్గుతారా. డ్యాన్స్ అనేది శారీరక శ్రమ అనే చెప్పాలి. డ్యాన్స్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలూ కదులుతాయి. ఇది కూడా ఫిట్ నెస్ వ్యాయామాల్లో భాగంగా చెప్తారు. డ్యాన్స్ చేయడం వల్ల ఒత్తిడి కూడా దూరం అవుతుంది. డ్యాన్స్ చేస్తున్నంత సేపూ మానసికంగా ఆనందంగా ఉంటుంది. రెగ్యులర్‌గా డ్యాన్స్ చేస్తే చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.**



**ఒత్తిడి దూరం అవుతుంది:**

డ్యాన్స్ చేయడం వల్ల ముఖ్యంగా ఒత్తిడి, ఆందోళన వంటి వాటి నుంచి రిలీఫ్ నెస్ పొందుతారు. భయం అనేది కూడా తగ్గుతుంది. ఉత్సాహంగా, ఎనర్జిటిక్‌గా ఉంటారు. ఉదయం మీ మూడ్ ఫ్రెష్‌గా ఉండాలంటే డ్యాన్స్‌తో మీ రోజును ఆరంభించండి.

**వెయిట్ లాస్:**

ప్రతి రోజూ క్రమం తప్పకుండా డ్యాన్స్ చేయడం వల్ల వెయిట్ లాస్ అవుతారు. ఎందుకంటే ఇది కూడా ఒక లాంటి వ్యాయామమే. డ్యాన్స్ చేయడం వల్ల శరీరంలోని అన్ని భాగాలూ కదులుతాయి. మీరు వెయిట్ లాస్ అవ్వాలి అనుకుంటే మాత్రం క్రమం తప్పకుండా డ్యాన్స్ చేయండి. డ్యాన్స్ చేయడం వల్ల క్యాలరీలు అన్నీ బర్న్ అవుతాయి. బెల్లీ ఫ్యాట్స్ కూడా కరుగుతుంది. అదే విధంగా డ్యాన్స్ చేయడం వల్ల కండరాలు అనేవి బలంగా తయారవుతాయి.

**గుండె ఆరోగ్యం:**

డ్షయన్స్ చేయడం వల్ల గుండె ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. డ్యాన్స్ చేయడం వల్ల రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ లేకపోతే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. గమనిక: ఇది నిపుణులు, అధ్యయనాల నుంచి సేకరించిన సమాచారం. అవగాహన కోసం మాత్రమే ఈ కథనం. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా నిపుణులను సంప్రదించడం మేలు.

# ఆ రెండు బ్యాంకుల్లో

# ఎఫ్‌డీలపై వడ్డీల జాతర

## పెట్టుబడిదారులకు ఇక పండగే..!

**భారతదేశంలో నమ్మకమైన పెట్టుబడి సాధనాలుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు అవతరించాయి. పెట్టుబడికి మంచి రాబడి రావడంతో అందరూ ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టడానికి ముందుకు వస్తూ ఉంటారు. ముఖ్యంగా గత రెండేళ్ల నుంచి ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి ఆర్‌బీఐ తీసుకుంటున్న చర్యలు కారణంగా ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లు గణనీయంగా పెరిగాయి. అయితే గత మూడు త్రైమాసికాల నుంచి రెపో రేటును ఆర్‌బీఐ యథాతథంగా ఉంచడంతో వడ్డీ రేట్లకు పెంపునకు బ్రేక్ పడింది. కానీ డిపాజిటర్లను ఆకర్షించడానికి కొన్ని బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచుతున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంకులు ఈ వరుసలో ముందున్నాయి. ఇటీవల ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన కరూర్ వైశ్యా బ్యాంక్ ఇటీవల తన ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డి) వడ్డీ రేట్లను రూ. 2 కోట్ల కంటే తక్కువకు సవరించింది. మరో ప్రైవేట్ బ్యాంక్ కర్నాటక బ్యాంక్ ఎంపిక చేసిన పదవీకాలాలపై తన ఎఫ్‌డీ వడ్డీ రేట్లను మార్చింది. రెండు బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల సవరించిన రేట్లు ఫిబ్రవరి 1, 2024 నుండి అమలులోకి వచ్చాయి. కాబట్టి ఈ రెండు బ్యాంకుల్లో వడ్డీ రేట్ల గురించి వివరాలను తెలుసుకుందాం.**



**కరూర్ వైశ్యా బ్యాంక్ ఆఫ్ ఇండియా**

కరూర్ వైశ్యా బ్యాంక్ 7 రోజుల నుంచి 30 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలపై 4 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. 31 రోజుల నుంచి 90 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలకు 5.25 శాతం, 91 రోజుల నుంచి 180 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీల కోసం బ్యాంక్ 6 శాతం, 181 రోజుల నుంచి 270 రోజుల కంటే తక్కువ వ్యవధిలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలు మీకు 6.25 శాతం వడ్డీ రేటును అందిస్తాయి. 271 రోజుల నుంచి 332 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలు మీకు 6.5 శాతం వడ్డీ రేటును అందిస్తాయి. 333 రోజుల్లో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలు మీకు 7.4 శాతం వడ్డీ రేటును అందిస్తాయి. 334 రోజుల నుండి ఒక సంవత్సరం లోపు మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలు మీకు 6.5 శాతం వడ్డీ రేటును అందిస్తాయి. ఒక సంవత్సరం-443 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీల కోసం వడ్డీ రేటు 7 శాతం ఉంటుంది. 444 రోజులలో మెచ్యూర్ అయ్యే లు మీకు 7.5 శాతం వడ్డీ రేటును అందిస్తాయి. 445 రోజుల నుంచి ఐదేళ్ల లోపు మెచ్యూరిటీ ఉన్న ఎఫ్‌డీలపై బ్యాంక్ 7 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే పన్ను ఆదా ఎఫ్‌డీలు 5.9 శాతం వడ్డీ రేటును అందిస్తాయి. ఐదు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ కాలం ఉండే ఎఫ్‌డీల కోసం, బ్యాంక్ 6.25 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.

**సీనియర్ సిటిజన్ ఎఫ్‌డీ రేట్లు**

నిర్దిష్ట కాల వ్యవధిలో మాత్రమే సీనియర్ సిటిజన్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై బ్యాంక్ పెరిగిన వడ్డీ రేట్లను అందిస్తుంది. కరూర్ వైశ్యా బ్యాంక్ సీనియర్ సిటిజన్‌లకు 333 రోజుల్లో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీపై 7.8 శాతం వడ్డీని అందిస్తోంది. ఒక సంవత్సరం నుంచి 443 రోజుల వరకు ఎఫ్‌డీ కోసం బ్యాంక్ 7.4 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. 444 రోజులలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలు 8 శాతం వడ్డీ రేటును అందిస్తాయి. 445 రోజుల నుండి ఐదు సంవత్సరాల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలకు 7.4 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. పన్ను ఆదా చేసే ఎఫ్‌డీలు 5.90 శాతం వడ్డీ రేటును అందిస్తాయి. ఐదు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలకు 6.65 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. ఆరు సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల మధ్య మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై వడ్డీ ఒకే విధంగా ఉంటుంది.

**కర్ణాటక బ్యాంక్ ఎఫ్‌డీ రేట్లు**

కర్ణాటక బ్యాంక్ 7 రోజుల నుంచి 45 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలపై 3.5 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 45 రోజుల-90 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీల కోసం, బ్యాంక్ 4 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 91 రోజుల నుంచి 179 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలు 5.25 శాతం వడ్డీ రేటును పొందుతాయి. 180 రోజులు-269 రోజులలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలు 6 శాతం వడ్డీ రేటును పొందుతాయి. 270 రోజులు-1 సంవత్సరం కంటే తక్కువ వ్యవధిలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలు 6.5 శాతం వడ్డీ రేటును అందిస్తాయి. 1 సంవత్సరం-2 సంవత్సరాలలోపు మెచ్యూరిటీ ఉన్న ఎఫ్‌డీలు మీకు 7.1 శాతం వడ్డీ రేటును అందిస్తాయి.. 375 రోజులలో మెచ్యూర్ అయిన ఎఫ్‌డీ 7.4 శాతం, 444 రోజుల్లో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలు 7.25 శాతం వడ్డీ రేటును అందిస్తాయి. రెండు సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల లోపు మెచ్యూరిటీ ఉన్న ఎఫ్‌డీలకు 6.5 శాతం వడ్డీ లభిస్తుంది. ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే పన్ను ఆదా ఎఫ్‌డీలు 6.5 శాతం వడ్డీ రేటును అందిస్తాయి.

## మార్కెట్లోకి హ్యూండాయ్ న్యూ ఐ20 స్పోర్ట్స్.. ఆ మూడు కార్లతో

# 'సై' అంటే 'సై'..!

దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థ 'హ్యుండాయ్ మోటార్ ఇండియా '.. దేశీయ మార్కెట్లోకి తన పాపులర్ హ్యాచ్ బ్యాక్ కారు ఐ20 న్యూ స్పోర్ట్ (ఆప్షనల్) వేరియంట్‌ను విడుదల చేసింది. స్పోర్ట్స్ ట్రిమ్ ఆధారంగా రూపుదిద్దుకున్న ఐ20 కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్, సింగిల్ అండ్ డ్యుయల్ టోన్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. న్యూ వేరియంట్ ఐ20 కారు ధర రూ.8.73 లక్షలకు లభిస్తుంది. స్టాండర్డ్ స్పోర్ట్ ట్రిమ్ ఐ20తో పోలిస్తే రూ.35 వేలు ఎక్కువ. న్యూ స్పోర్ట్ (ఆప్షనల్) ఐ20 కారు ఐదు వేరియంట్లలో లభిస్తుంది. ఎరా, మాగ్నా, స్పోర్ట్జ్, స్పోర్ట్జ్ (ఓ), ఆస్టా, ఆస్టా (ఓ) వేరియంట్లలో లభిస్తుంది.





ఈ కారు ధర రూ.7.04 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. టాప్ హై ఎండ్ వేరియంట్ ధర రూ.11.21 లక్షలు పలుకుతుంది. టాటా ఆల్ట్రోజ్, మారుతి బాలెనో, టయోటా గ్లాన్జా మోడల్ కార్లతో హ్యుండాయ్ ఐ20 స్పోర్ట్స్ పోటీ పడుతుంది. ఈ కారు స్టాండర్డ్‌గా 6-ఎయిర్ బ్యాగ్స్ తోపాటు అడాస్ మాదిరిగా అడ్వాన్స్డ్ సేఫ్టీ ఫీచర్లతో వచ్చింది. హ్యుండాయ్ న్యూ వేరియంట్ ఐ20లో మూడు కొత్త ఫీచర్లు జత చేశారు. వైర్ లెస్ చార్జర్, డోర్ ఆర్మ్ రెస్ట్స్‌పై లెదరట్టే ఫినిష్, ఎలక్ట్రికల్లీ అడ్జస్టబుల్ సన్ రూఫ్ వంటి ఫీచర్లు కూడా ఉంటాయి. హ్యుండాయ్ తన ఐ20 ఫేస్ లిఫ్ట్ కారును గత సెప్టెంబర్‌లో మార్కెట్లో ఆవిష్కరించింది.

ఎక్స్‌టీరియర్‌గా న్యూ ఐ20 వేరియంట్‌లో న్యూ పారామెట్రిక్ గ్రిల్లె, ఇంటిగ్రేటెడ్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్‌తోపాటు ఎల్ఈడీ హెడ్ ల్యాంప్ సెటప్, రేసింగ్ స్కర్ట్ లా రీడిజైన్డ్ బంపర్ డిజైన్ చేశారు. న్యూ ఐ20లో ఫాగ్ ల్యాంప్స్ లేకున్నా ఎయిర్ డామ్ అప్‌డేట్ చేశారు. బాయ్‌నెట్‌పై 3డీ లోగో ఉంటుంది. 16-అంగుళాల డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్‌తో మరింత స్పోర్టీ లుక్ కలిగి ఉంటుంది. న్యూ హ్యుండాయ్ ఐ20 కారు ఆరు సింగిల్, 2 డ్యుయల్ టోన్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. అమెజాన్ గ్రే, అట్లాస్ వైట్, టైటాన్ గ్రే, టైఫూన్ సిల్వర్, స్టారీ నైట్, ఫెరీ రెడ్, అట్లాస్ వైట్ ం బ్లాక్ రూఫ్, ఫెరీ రెడ్ ం బ్లాక్ రూఫ్ ఉంటాయి.

హ్యుండాయ్ న్యూ ఐ20 కారు క్యాబిన్ బ్లాక్ అండ్ డ్యుయల్ టోన్ గ్రే థీమ్ బేస్డ్‌గా వస్తున్నది. స్టిల్ ఫీచర్ సాఫ్ట్ టచ్ మెటీరియల్‌తో సెమీ లెదర్ అప్ హొల్ స్టరీతో సీట్లు రీప్లేస్ చేశారు. యూఎస్బీ టైప్-సీ పోర్ట్ ఫాస్ట్ చార్జింగ్ పోర్ట్, వైర్ లెస్ చార్జింగ్ ప్యాడ్, ఎలక్ట్రిక్ సన్ రూఫ్, 10.25 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్, 7-స్పీకర్ బోస్ సౌండ్ సిస్టమ్, డిజిటల్ డ్రైవర్ డిస్ ప్లే, ఎయిర్ ప్యూరిఫయర్, యాంబియెంట్ లైటింగ్, సెమీ లెదరట్టే సీట్లు, లెదరట్టే డోర్ ఆర్మ్ రెస్ట్, లెదర్ రాప్డ్ డీ-కట్ స్టీరింగ్ వీల్, టైప్-సీ చార్జర్, మల్టీ లాంగ్వేజ్ వాయిస్ కమాండ్ సహా 60కి పైగా కనెక్టెడ్ ఫీచర్లు ఉన్నాయి.

న్యూ హ్యుండాయ్ ఐ20 కారు 1.2 లీటర్ల 4-సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 83.13 హెచ్పీ పవర్, 115 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా 6-స్పీడ్ ఐవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ కలిగి ఉంటుంది. ఇంకా 40కి పైగా సేఫ్టీ ఫీచర్లతో వస్తున్నది హ్యుండాయ్ ఐ20 ఫేస్ లిఫ్ట్. టాప్ వేరియంట్ కార్లలో సిక్స్ ఎయిర్ బ్యాగ్స్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్‌సీ), హిల్ అసిస్ట్ కంట్రోల్ (హెచ్ఏసీ), వెహికల్ స్టెబిలిటీ మేనేజ్మెంట్ (వీఎస్ఎం), 3-పాయింట్ సీట్ బెల్ట్స్, చైల్డ్ ఐఎస్ఓఎఫ్ఐఎక్స్ యాంకర్ సీట్స్, అన్ని సీట్లకు సీట్ బెల్ట్ రిమైండర్, రేర్ పార్కింగ్ కెమెరా, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, ఆటోమేటిక్ హెడ్ ల్యాంప్ ఉంటాయి.

వంటచేయడం రాదనే బెంగ అవసరం లేదుబంధువులొచ్చినా భయం వద్దుపిల్లలకు రోజూ వెరైటీ వంటకాల విందుఆన్ లైన్ లో వెలిసిన కిచెన్లుఫుడ్ బిజినెస్‌లో దూసుకుపోతున్న మహిళలు మనకు ఎన్నో పండుగలున్నాయి. పండుగల రోజు మనం ఏం చేస్తాం ? కేవలం పూజలు, వ్రతాలతోనే సరిపెడ తామా? పండుగలనేవి.. రకరకాల పిండివంటలు, రుచికరమైన ఆహార పదార్థాలను తయారుచేసుకుని కడుపారా ఆరగించి ఆనందించే సందర్భాలు. ఆ రోజుల్లో పేద, ధనిక తేడాలేకండా అందరి ఇంటి వంటగదులూ హడావుడిగా ఉంటాయి. గిన్నెలు, గరిటెల శబ్దాలు వినసొంపుగా చెవులను చేరుతుంటాయి. మరి ఇంకెందుకు ఆలస్యం... వెంటనే లాగిన్ అవ్వండి... నోరూరించే వంటలను చూసి నేర్చుకోండి.





# విభిన్న రుచుల లోగిళ్లు...

# ఆన్‌లైన్ వంటిళ్లు

ఇలాంటి సందర్భాల్లో కొత్తగా ఏం వంటలు చేయవచ్చు? కుటుంబ సభ్యులకు కొత్త రుచులను ఏ రకంగా అందించాలి? ఇవి సాధారణంగా ప్రతి మహిళకీ, ప్రతి గృహిణికీ ఎదురయ్యే సందేహాలు. అయితే మీ కోసమే ఈ ఆర్టికల్. చదవండి. ఆన్‌లైన్ వంట ఇళ్లలో లాగిన్ అవ్వండి. పెద్ద పెద్ద చదువులు చదివి కూడా ఆన్ లైన్ కిచెన్‌ని ప్రారంభించి, వంటలు, చెఫ్‌ల సమాచారాన్ని సృజనాత్మకంగా అందించి, తమ ప్రొడక్ట్‌కి బ్రాండ్ వేల్యూ పెంచుకుంటున్నారు. పాతకాలం అమ్మమ్మలు, బామ్మల కాలం నాటి పిండివంటల నుంచి నేటి తరం ఆధునిక యువత ఇష్టపడే ఫాస్ట్ ఫుడ్ వరకూ అన్ని రకాల సమాచారం ఒక్క క్లిక్‌లో లభ్యం.

**అర్చనాస్ కిచెన్:**

అర్చన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, యోగా టీచర్. కొద్ది కాలానికి వివాహం, తల్లిగా కొత్త బాధ్యతలు. అంతటితో



ఆగలేదు. మరో కొత్త విభిన్న పాత్రకు సిద్ధమయ్యారు అర్చన. అలా మొదలైంది... అర్చనాస్ కిచెన్. ఆధునిక జీవనశైలి మన ఆరోగ్యంపై ఎంతో ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తోందనేది కాదనలేని సత్యం. దీనిలో ముఖ్యమైనది ఫాస్ట్ ఫుడ్స్. అందుకే అర్చన దీనిపైనే దృష్టిపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫాస్ట్ ఫుడ్స్ రెసిపీలకి పోషక విలువలను జోడించి తన వెబ్ సైట్లో పోస్ట్ చేయసాగారు. అంతే కాదు... వివిధ సందర్భాలకు తగిన రెసిపీలు, సీజనల్ వంటలు... మరెన్నో రకాలు అర్చనాస్ కిచెన్ లో ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి.



**సుబ్బూస్ కిచెన్:**

దక్షిణ భారత వంటల ప్రత్యేకం "సుబ్బూస్ కిచెన్". దక్షిణ భారత ఆహార పదార్థాలకు ఎంతో పురాతన ప్రాశస్త్యం ఉన్నవి. ఆ సంప్రదాయ వంటకాలను తన సైట్ లో ఉంచారు సుబ్బు. "ఇవన్నీ నేను మా అమ్మ నుంచి నేర్చుకున్నా" అని గర్వంగా చెబుతారు ఆమె. చాలామందికి వంట చేయడం అంటే ఇష్టం ఉండదు. అలాంటివారికి దానిపై ఆసక్తిని పెంపొందించే ఉద్దేశంతో ఈ బ్లాగ్ ప్రారంభించారు. వంట అంటే బ్రహ్మవిద్యేమీ కాదు... ఇష్టంతో చేస్తే ఎంతో ఆనందంగా, సులభంగా నచ్చిన వంటకాన్ని వండివార్చేయొచ్చు. దానికి కావలసినదంతా సుబ్బూస్ కిచెన్ లో చూడవచ్చు.

**మంజులాస్ కిచెన్:**

జైనుల సిద్ధాంతం... "లివ్ అండ్ లెట్ లివ్" (బ్రతకండి, బ్రతకనివ్వండి). ఇదే మంజులాస్ కిచెన్‌ని నడిపించే మూలసూత్రం. కూరలు అందంగా కనబడేందుకు ఫ్లేవర్లను కలిపే బదులు... రుచి పెంచేందుకు కొద్ది మొత్తంలో మసాలా దినుసులు, సుగంధ దినుసులు కలపడం ఉత్తమం. పైగా ఇది పురాతన కాలం నుంచీ వస్తున్న అలవాటు. ఈ రకంగా సహజసిద్ధమైన పద్ధతుల్లో తయారయ్యే పదార్థాల వివరాలెన్నో మనం ఈ సైట్ ని బ్రౌజ్ చేస్తుంటే తెలుసుకోవచ్చు. ఇక్కడున్న వీడియోలు, ట్యుటోరియల్స్ చూసి ఎవరైనా... చాలా సులభంగా రుచికరమైన పదార్థాలు తయారుచేయవచ్చు.

**బేకర్ ఇన్ డిస్గైజ్:**

బేకింగ్... ఇదొక ఆర్ట్. మన చుట్టూ ఎన్నో బేకరీలు ఉంటాయి... కానీ అన్నింట్లో ఐటమ్స్ రుచిగా ఉండవు కదా. అందుకే బేకింగ్ ఈజ్ యాన్ ఆర్ట్. ఆ ఆర్ట్‌లో ప్రత్యేకత సాధించింది శర్వాణి. ఏ పదార్థాన్ని ఎంత పాళ్లలో కలపాలి, ఏ టెంపరేచర్ వద్ద ఎంతసేపు ఒవెన్‌లో ఉంచాలి... ఇవన్నీ ఒకరు చెబితే వచ్చేవి కాదు అంటారు శర్వాణి. చేస్తున్న పనిపై ఆసక్తి, అభిరుచి ఉన్నప్పుడే ఫలితం కూడా గొప్పగా ఉంటుందనేది ఆమె నమ్మకం. ఈ నమ్మకమే ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టింది. బేకర్ ఇన్ డిస్గైజ్‌లో మీరు శర్వాణి సొంత రెసిపీలతో పాటు మరెన్నో రెసిపీల గురించి తెలుసుకోవచ్చు.

**శైలూస్ ఫుడ్:**

ఫుడ్ బ్లాగుల్లో ప్రముఖమైన వాటిలో శైలూస్ ఫుడ్ ఒకటి. ఇలా ఎందుకంటున్నామో తెలియాలంటే ఓసారి మీ కంప్యూటర్లో "శైలూస్ ఫుడ్" ఓపెన్ చేయండి. కంప్యూటర్ స్క్రీన్ పై ఫొటోలు చూస్తుంటేనే మనకు నోరూరుతుంది. అంత అందంగా ఉంటాయి శైలూస్ కిచెన్ లో సిద్ధమైన ఆహారపదార్థాలు. ఈ బ్లాగ్ లో భారత్ లోని అన్ని ప్రాంతాల ఫుడ్ ఐటమ్స్ వివరాలు ఉంటాయి. ముఖ్యంగా ఆంధ్రా రెసిపీలకు ఇది ప్రత్యేకమని చెప్పుకోవచ్చు.

**షో మి ద కర్రీ:**

వంట ఎలా చేయాలి అనేది తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వంట ఎలా చేయకూడదు అనేది తెలుసుకోవడం అంతకన్నా ముఖ్యం. హేతల్, అనూజ... వీరిద్దరూ తమ పిల్లలకి, కుటుంబానికి చాలా సంవత్సరాలు ఆహారం వండిపెట్టారు. ఎవరికైనా సర్వసాధారణం... అప్పుడప్పుడూ రుచి కొద్దిగా అటూఇటూ అవ్వడం. దీనికి వీరిద్దరూ అతీతులేమీ కాదు. అలా వారి కుటుంబం, పిల్లలూ నిత్యం ఇస్తున్న ఫీడ్ బ్యాక్ వారిలో ఓ కొత్త ఆలోచన రేకెత్తించింది. ఎందుకు ఓ వెబ్ సైట్ ప్రారంభించకూడదు అని. అంతే... దక్షిణ భారత వంటల రెసిపీలతో సైట్ సిద్ధం చేశారు. ఇందులో కేవలం వారి రెసిపీలే కాదు... వంట చేస్తున్న సమయంలో మీ అనుభవాలు, అభిప్రాయాలు ఇతరులతో పంచుకోవచ్చు. అలాగే మీ కొత్త వంటలు, ఫెయిలైన రెసిపీలు... తద్వారా కలిగిన అనుభవాలను సరదాగా వీడియోలు, పాడ్ కాస్ట్‌ల రూపంలో పోస్ట్ చేయవచ్చు.

**మై డైవర్సిటీ కిచెన్:**

ఇది కేవలం ఓ రెసిపీ బ్లాగ్ మాత్రమే కాదు... అపర్ణ జీవితం. అపర్ణకి ఓ ప్రత్యేకమైన ఆసక్తి ఉంది. అదేమిటంటే... రకరకాల ఆహార పదార్థాలను తయారుచేసి, వాటిని తన సొంత కెమెరాతో ఫొటోలు తీసుకుని చూసి మురిసిపోయేది. ఆ ఆసక్తే ఈరోజు "మై డైవర్సిటీ కిచెన్"లో విస్తృత ఫొటో లైబ్రరీ ఏర్పాటుని సులభం చేసింది. ఈ బ్లాగ్‌కి ఉన్న మరో ప్రత్యేకత... ఇందులో ఉన్నవన్నీ వెజిటేరియన్ రెసిపీలు మాత్రమే. బియ్యం, కూరలు, పప్పులు, కొబ్బరి... ఇలా సాధారణంగా ఇంట్లో లభించేవాటితోనే విభిన్న రుచులను సిద్ధం చేసే మెళకువలు ఎన్నో ఈ బ్లాగ్ లో లభ్యమవుతాయి. కేవలం భోజన సంబంధ పదార్థాలే కాదు... వెనిలా వంటి వివిధ ఫ్లేవర్ల ఐస్ క్రీమ్, చాక్లెట్ తయారీ వంటివి కూడా "మై డైవర్సిటీ కిచెన్" మనకు నేర్పిస్తుంది.

**ఎడిబుల్ గార్డెన్:**

నాగ్స్... ఈమె కేరళ, హైదరాబాద్, ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరాల్లో వివిధ ఫుల్ టైమ్, పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తూ... పెళ్లి, భర్త, పిల్లలు... ఇవే జీవితంగా గడిపేవారు. అయితే ఇది ఆమెకు సంతృప్తి నివ్వలేదు. ఇంకా ఏదో ప్రత్యేకంగా చేయాలని నిరంతరం తపనపడేవారు. ఆ తపన నుంచి పుట్టినదే "ఎడిబుల్ గార్డెన్". ఆన్ లైన్ లో విహరించే మహిళల్లో ఈ బ్లాగ్ పేరు తెలియనివారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో! తన కేరళ, తమిళనాడు వంటకాలకు, విదేశీ రెసిపీలను జతచేసి అందించడమే ఈ గార్డెన్ ప్రత్యేకత. కొత్త కొత్త వంటకాలను ఎలా తయారుచేయాలనేదానిపైనే నాగ్స్ దృష్టి. అందుకే ఈ బ్లాక్ మిగిలిన వాటికంటే భిన్నంగా ఉంటుంది.

**నిషా మధులిక:**

నిషా వివరించే వంటకాలను మనం కూడా చాలా సులభంగా మన ఇళ్లలో తయారుచేసుకోవచ్చు. భారత దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రసిద్ధిచెందిన వంటలను అందించడమే ఈ వెబ్ సైట్ ప్రత్యేకత. మొదట్లో కేవలం రెసిపీలకు సంబంధించిన ఆర్టికల్స్ మాత్రమే ఈ సైట్ లో ఉండేవి. క్రమంగా వీడియో ట్యుటోరియల్స్ కూడా పోస్ట్ చేయసాగారు. ఈ వీడియోలు, రెసిపీలు అన్నీ హిందీభాషలో ఉండటం ఈ సైట్ ప్రాచుర్యానికి మరింత దోహద పడింది.



## 100 వంటలు చేస్తుంది!

బెంగళూరుకి చెందిన మెకానికల్ చెఫ్ ఘుమఘుమలాడే భారతీయ వంటకాలు చేస్తుంది. సుమారుగా 100 వంటలను అవలీలగా చేసి పెడుతుంది. ఇందులో ఉండే సూచనలను పాటిస్తూ రుచికరమైన వంటకాలను మనకు రుచి చూపిస్తుంది.

వంట వండాలంటే పెద్ద ప్రహసనమే చేయాలి. కొన్నిసార్లు ఉప్పు, కారాలు ఎక్కువైతే.. కొన్నిసార్లు ఏ రుచిపచి ఉండవు. అన్నీ కుదిరినపుడు మాత్రం అవురావురుమంటూ లాగించేస్తాం. అలా రోజూ లొట్టలేసుకుంటూ తినడానికి



ఓ రోబో వంట చేయబోతున్నది. మనకు కావాల్సిన వంటకాలకు సంబంధించిన పదార్థాలను ఈ రోబో పైన ఉండే బాక్సుల్లో నింపాల్సి ఉంటుంది. అది వంటకాలకు కావాల్సినంత మోతాదులో తీసుకొని వంట పూర్తి చేస్తుంది. ముందుగా మనకు కావాల్సిన వంటకమేదో దీనికి అనుసంధానమై ఉన్న కంప్యూటర్ సహాయంతో దానికి అసైన్ చేయాలి. దీన్ని బెంగళూరుకి చెందిన సోహన్ సుజే కార్లోస్, అర్పిత్ శర్మ అనే ఇద్దరు తయారుచేశారు. ఇందులో సోహన్ మెషీన్ లెర్నింగ్ రీసెర్చర్, అర్పిత్ ఎయిరోస్పేస్ ఇంజినీర్. వీళ్లిద్దరూ కలిసి ఎంతో శ్రమపడి దీన్ని తయారు చేశారు.

అయితే ఇంకా గ్రైండింగ్, ప్రెషర్ కుక్కింగ్‌లాంటివి ఈ రోబోకు పెద్దగా చేయడం రాదు. ఇప్పటిదాకా ఉప్మా, చోలే మసాలా, మటర్ పన్నీర్, దాల్ తడ్ఖా.. ఇలాంటి వందకు పైగా వంటకాలను ఇది చేయగలదు. వంటరాని అమ్మాయిలకు, బ్రహ్మచారులకు ఇదో పెద్ద వరమే అని చెప్పొచ్చు. ఇది ఇంకా ప్రయోగదశలోనే ఉంది. అతి త్వరలోనే దీన్ని మార్కెట్‌లోకి విడుదల చేయనున్నారు.

## పెండలంతో వంటలు


దుంప జాతికి చెందిన పెండలం వాడకం ఆహార పదార్థాల్లో తక్కువే. విలువైన పోషకాలున్న ఈ దుంపలతో చేసే విభిన్నమైన వంటలు మంచి రుచినే కాదు, శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయి. కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, విటమిన్లు, పొటాషియం, పీచు వంటి పోషకాలు వీటిలో సమృద్ధిగా లభిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్లు అధికంగా ఉంటాయి. మహిళల్లో ఈజెన్ స్థాయిల్ని పెంచేందుకు దోహదపడతాయి. పెండలం ఆకులను నీటిలో మరగబెట్టి తాగితే విరేచనాలు, తలనొప్పి, తిమ్మిర్లు తగ్గుముఖం పడతాయి. చేదు తగ్గడానికి పెండలం ఆకుల రసంలో కాస్త తేనె వేసుకుని తాగితే శరీరం తక్షణం శక్తిని పుంజుకుంటుంది. పెండలంతో పలురకాల కూరలు, చట్నీలు, గ్రేవీలు, కెబాబ్‌లు, పులుసు, చిప్స్ వంటివి చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో దీన్ని 'తెల్లకంద'గా వ్యవహరిస్తారు.

**చిప్స్**

పెండలం 1 కేజీ
కారం 1/2 కప్పు
పుట్నాల పప్పు 1 కప్పు
వేరుశెనగ పప్పు 1 కప్పు
కరివేపాకు కాస్త
నూనె 250 గ్రా.
ఉప్పు 5 చెంచాలు
జీలకర్ర 2 చెంచాలు



పెండలం దుంపలపై చెక్కు తీసి ఉప్పు రాసి కాసేపు ఎండలో పెట్టాలి. నీరంతా ఇగిరిపోయాక దుంప ముక్కలను సన్నగా తరగాలి. బాణలిలో నూనె కాగాక వేరుశెనగ పప్పు, పుట్నాల పప్పు, జీలకర్ర, పెండలం ముక్కలను దోరగా వేయించాలి. చివరగా ఉప్పు, కారం కలపాలి. ఈ చిప్స్‌ను సాయంత్రం వేళ స్నాక్స్‌గా తినొచ్చు.



**పులుసు**

పెండలం ముక్కలు 5 కప్పులు
చింతపండు రసం 8 కప్పులు
కొత్తిమీర కొంచెం
నువ్వుల పొడి 1/2 కప్పు
కరివేపాకు కొంచెం
కొబ్బరి కోరు 1/2 కప్పు



బియ్యప్పిండి 1 కప్పు, మెంతులు 1 చెంచా
జీలకట్ట 1 చెంచా, ఇంగువ కాస్త
పసుపు కొంచెం, , ఎండుమిర్చి 5
పచ్చిమిర్చి 5, ఉల్లిముక్కలు 1 కప్పు
ఉప్పు 2 చెంచాలు

బాణలిలో పోపులు వేయించి, అందులో కొబ్బరి కోరు కలపాలి. చింతపండు రసాన్ని మరగించాక పోపు కలపాలి. వేరే గిన్నెలో ఉల్లి, పెండలం ముక్కలు ఉడికించి, మరగించిన చింతపండు రసంలో వేయాలి. చివరగా ఇంగువ, బియ్యప్పిండి కలిపి, పొంగు వస్తుండగా పులుసును కిందకు దింపేయాలి.

**కూర**

పెండలం ముక్కలు 2 కప్పులు
ఉప్పు 1 చెంచా
పసుపు 1/2 చెంచా
ఎండుమిర్చి 5
మినప్పప్పు, శెనగపప్పు 4 చెంచాలు
ఆవాలు, జీలకట్ట 2 చెంచాలు
పచ్చిమిర్చి 6
కరివేపాకు కొంచెం



పసుపు, ఉప్పు వేసి పెండలం ముక్కల్ని నీటిలో ఉడికించి వార్చి పెట్టాలి.

బాణలిలో పోపులు వేయించాక అందులో నలగ్గొట్టిన ఎండుమిర్చి, పచ్చిమిర్చి, పెండలం ముక్కలు, ఉప్పు కలపాలి. చివరగా నిమ్మరసం వేయాలి. ఈ కూర అన్నం, చపాతీ, పూరీల్లోకి బాగుంటుంది.

**అల్లం కూర**

అల్లం, పచ్చిమిర్చి పేస్ట్ 1/2 కప్పు
పెండలం ముక్కలు 4 కప్పులు
నూనె 5 చెంచాలు, ఎండుమిర్చి 4
కరివేపాకు కొంచెం,
పోపులు 4 చెంచాలు
ఉప్పు 2 చెంచాలు
పసుపు 1/2 చెంచా

ముందుగా ఉప్పు, పసుపువేసి పెండలం ముక్కలను ఉడికించాలి. బాణలిలో పోపులు వేయించి, పచ్చిమిర్చి పేస్ట్ కలపాలి. ఇందులో పెండలం ముక్కలు, ఉప్పు వేస్తే రుచికరమైన కూర సిద్ధం.

### బిజెపి, బిఆర్ఎస్‌ల మధ్య

# లోపాయకారి ఒప్పందం

**త్వరలోనే బట్టబయలు అవుతుంది**

**అందుకే పార్టీని వీడానన్న బిఆర్ఎస్ ఎంపి**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 వెలుతురు:** బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఉన్న లోపాయకారి ఒప్పందం కారణంగానే తాను బిఆర్ఎస్‌ను వీడడి కాంగ్రెస్‌లో చేరానని పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ అన్నారు. ఈ రెండు పార్టీల మధ్య రాజకీయ అవగాహన ఉందన్నారు. అంతర్గతంగా ఏ రకంగా ఒప్పందాలు జరుగుతున్నాయో రానున్న



కాలంలో మీడియా మిత్రులు, అందరూ గమనిస్తారని పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ అన్నారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్నటువంటి రాజకీయ పరిస్థితుల్లో బీఆర్ఎస్ గెలిచే స్థానాలలో బీజేపీ అంతర్గతంగా మద్దతు ఇస్తుందని... అలాగే బీజేపీ గెలిచే స్థానాలలో బీఆర్ఎస్ అంతర్గతంగా మద్దతు ఇస్తుందని భావిస్తున్నానని అన్నారు. తాను పార్టీ మారడానికి కారణాలు ముందే వివరించానని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఎంపీ సమాధానం ఇచ్చారు. తన నియోజకవర్గానికి సేవ చేయడం కోసం 18 ఏళ్ల సర్వీస్ వుండగానే రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానని వెంకటేష్ తెలిపారు. తొలుత కాంగ్రెస్‌లో చేరి చెన్నూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయానని, తర్వాత టీఆర్ఎస్ నుంచి పెద్దపల్లి ఎంపీగా గెలిచానని చెప్పారు. ఈరోజు బీఆర్ఎస్ పార్టీ సిద్దాంతాలు, ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న పరిణామాల కారణంగా ఆ పార్టీకి రాజీనామా చేశానన్నారు. పెద్దపల్లి ఎంపీగా రాష్ట్ర సమస్యలపై గళం బలంగా వినిపించానని, ఐదేళ్లు బీజేపీతో యుద్ధం చేసిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అదే పార్టీతో చేతులు కలపడం తనకు నచ్చలేదని.. బాధించిందన్నారు. అందుకే తనకు రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. దేశాన్ని జాతి, మతం, కులం ఆధారంగా విభజిస్తున్న బీజేపీని వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో వంటి కార్యక్రమాలు తనను ప్రేరేపించాయని వెంకటేష్ తెలిపారు.

# చెరువుగట్టు జాతరకు ఏర్పాట్లు

**పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించిన మంత్రి**

**హైదారబాద్,ఫిబ్రవరి 7 వెలుతురు:** ఈ నెల 14 న చెరువుగట్టు జాతర ప్రారంభం అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి వెల్లడించారు. సచివాలయంలో తన ఛాంబర్‌లో చెరువుగట్టు బ్రహ్మోత్సవాల నిర్వాహణపై బుధవారం అధికారులతో మంత్రి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించి బ్రహ్మోత్సవాల పోస్టర్, సమాచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ రెండో శ్రీశైలంగా పేరొందిన పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం, చెరువుగట్టు బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తామన్నారు. 16న అర్ధరాత్రి కళ్యాణోత్సవం ప్రారంభమై 17న ముగుస్తుందన్నారు. స్వామివారికి అధికారికంగా తలంబ్రాలు సమర్పిస్తామన్నారు. భక్తుల కోసం మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సందర్భంగా అధికారులకుపలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ప్రధాన అర్చకుడు రామ లింగేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల షబ్-ఎ-మెరాజ్ పండుగ

**నేడు సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం**

**హైదరాబాద్,ఫిబ్రవరి7వెలుతురు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 8న గురువారం సాధారణ సెలవు దినంగా ప్రకటించింది. ముస్లింల షబ్–ఎ–మెరాజ్ పండుగ సందర్భంగా తెలంగాణ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్‌లో ఫిబ్రవరి 8వ తేదీన షబ్–ఎ–మెరాజ్‌కు సెలవు దినంగా ప్రకటించింది. ఇంతకుముందు, ఆప్షన్ హాలిడే



గా ఉన్న దీనిని ఇప్పుడు సాధారణ సెలవుగా మార్చింది.

షబ్–ఎ–మెరాజ్ ను ముస్లింలు పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఆ రోజున ఈ పర్వానా మసీదులను దీపాలతో అలంకరిస్తారు. రాత్రంతా జాగారం చేసి ప్రార్థనలు చేస్తారు. దీంతో, రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటిస్తూ జీవో కూడా విడుదల చేసింది. ప్రకటన విడుదల కావడంతో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు దినం కానుంది. అలాగే ఏపీలో ఫిబ్రవరి 8న స్కూళ్లు, కాలేజీలకు, ఆఫీసులకు సెలవు ఇచ్చే అవకాశం ఉంది. దీనిపై ఏపీ ప్రభుత్వం ఇంకా అధికారికంగా ప్రకటన చేయలేదు. తెలంగాణలో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయింతి సందర్భంగా హాలీడే ఉండనుంది. ఏప్రిల్ 9 ఉగాది సెలవు.. ఏప్రిల్ 11,12న రంజాన్ సెలవు ఇచ్చారు. ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా సెలవు ఉంటుంది. ఏప్రిల్ 17 శ్రీరామనవమికి కూడా సెలవు ప్రకటించారు.జూన్ 17 బక్రీద్, జులై 17న మెహర్రం, జులై 29న బోనాల సందర్భంగా సెలవులు ఇచ్చారు. ఆగస్ట్ 15 స్వాతంత్య్ర దినోత్సవం, ఆగస్ట్ 26 శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సెలవులు ఇచ్చారు. సెప్టెంబర్ 7న వినాయక చవితి హాలీడే ఉంది. సెప్టెంబర్ 16 ఇద్ నబీకి సెలవు, అక్టోబర్ 2న మహత్మ గాంధీ జయంతి సందర్భంగా సెలవు ఉంటుంది. అక్టోబర్ 12, 13 తేదీల్లో దసరా సెలవులు ఇచ్చారు. అక్టోబర్ 31 దీపావళి సెలవు ఉంది. నవంబర్ 15 గురునానక్ జయంతి సందర్భంగా సెలవు ఉంది. డిసెంబర్ 25 క్రిస్మస్ సెలవు ఉంది.

# ఎన్నికల ముందు కెసిఆర్ కొత్త డ్రామాలు

**గతంలో కృష్ణా ప్రాజెక్టులపై నిద్ర పోయారు**

**రాయలసీమ ప్రాజెక్టులు కట్టుకునేలా మిన్నకున్నారు**

**మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం**

**హైదరాబాద్,ఫిబ్రవరి7వెలుతురు:** కెసీఆర్ కొత్త నాటకానికి తెర తీశారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కృష్ణా జలాలపై మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమం చేస్తామని బీరాలు పలికారని, తప్పు చేసిన వారే భయపడుతారని అన్నారు. గాంధీభవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయి కాబట్టి పరువు నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కృష్ణాలో నీటి వాటా కోసం కనీసం కేంద్రాన్ని అడగలేదు హక్కుల కోసం డిమాండ్ చేయలేదని చెప్పారు. 69 శాతం పరివాహక ప్రాతం ఉన్నా నీటి వాటా సాదించలేదని కేటాహించిన నీటిని కూడా వాడుకోలేదని విమర్శించారు. కేసీఆర్.. ఇరిగేషన్ మంత్రి ఐదేళ్లు చేశారని, మామా.. అల్లుళు ఇద్దరు ఇరిగేషన్ మంత్రి గా చేశారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పరువు నిలబెట్టుకోవడం కోసం ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. పునర్విభజన బిల్లు రాసింది నేనే అని కేసీఆర్ చెప్పాడని, బచావత్ ట్రిబ్యునల్ కి అనుగుణంగా కేటాయింపులు అని రాశారని ఆయన వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టులో ఉన్న కేసులు ఎందుకు వెనక్కి తీసుకున్నారని, ఎస్ఎల్‌బీసీ పాలమూరు ప్రాజెక్టుల పేర్లు కూడా గెజిట్ లో లేవని, మా హక్కులు మాకు కావాలి అని ఎందుకు డిమాండ్ చేయలేదన్నారు. నిలదీయాల్సిన సమయంలో నిలదీయకుండా.. ఇప్పుడు సభ పెడతా అంటున్నారు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకున్నది కేసీఆర్ అని ఆయన విమర్శించారు. పైగా ఇప్పుడు మట్లాడుతున్నారని మంత్రి జూపల్లి ÷ర్ అయ్యారు.




ప్రజలు శిక్ష వేసినా..బుద్దిరాలేదని జూపల్లి వ్యాఖ్యానించారు. నాటకాలు ఆడటంలో కేసీఆర్ దిట్టా అని, పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయి కాబట్టి.. నీటి కేటాయింపుల డ్రామా లు వేస్తున్నాడు కేసీఆర్ అని ఆయన అన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలన సమయంలో పాలమూరు– రంగారెడ్డికి అనుమతులు ఎందుకు తెచ్చుకోలేదని నిలదీశారు. కానీ కాళేశ్వరానికి ఆదరాబాదరాగా అనుమతులు తెచ్చుకున్నారని ఆరోపించారు. కమిషన్ల కోసమే కాళేశ్వరానికి మాత్రం అనుమతులు తెచ్చారన్నారు. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టే కేసీఆర్ జలవివాదాన్ని ముందుకు తెచ్చారన్నారు. అప్పుడు ఉద్యమం చేయలేదని పైగా సుప్రీంకోర్టులో ఉన్న ఒక్క కేసును ఉపసంహరించుకున్నారని అన్నారు. హామీ ఇవ్వకుండానే విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. రాయలసీమ ప్రాజెక్ట్ కట్టడానికి సహకారించారని అన్నారు. ఏపీకి కుట్రలో భాగంగానే ఇవన్నీ జరిగాయని మంత్రి ఆరోపించారు. కృష్ణా ప్రాజెక్టులు అప్పగించే ప్రసక్తే లేదని మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు.

# ఇచ్చిన హామీ మేరకు తక్షణమే కులగణన

**అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటుపై ప్రకటన**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత అల్టిమేటమ్**

**వికారాబాద్,ఫిబ్రవరి7, వెలుతురు:** ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టే పక్రియను మొదలు పెట్టాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇప్పుడు పక్రియ మొదలుపెడితేనే ఆరు నెలల్లో కులగణనను పూర్తి చేయగలరని అన్నారు. కులగణను పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను 42 శాతానికి పెంచితే స్థానిక సంస్థల్లో దాదాపు 24 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అవుతారని కాంగ్రెస్ పార్టీయే చెప్పిందని గుర్తు చేశారు. బీసీ హక్కుల సాధన కోసం బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బ్రిటిషర్స్ హయాంలో 1931లో చివరి సారి కులగణన జరిగిందని, అప్పుడు 4300 పైగా బీసీ కులాలు ఉన్నాయని తేలిందన్నారు. కానీ ఇప్పటి ప్రభుత్వాలు మాత్రం దేశంలో కేవలం దాదాపు 2400 బీసీ కులాలు ఉన్నాయని అంటున్నాయని, బీసీ కులాల సంఖ్యపైనే స్పష్టత లేక అయోమయ పరిస్థితుల నేపథ్యంలో కులగణన చాలా అవసరమని నొక్కి చెప్పారు. అలాగే, బీసీల సంక్షేమ కోసం ప్రతి ఏటా రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. లక్ష కోట్లు బడ్జెట్



కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, కాబట్టి ఈ 2024–25 బ్జడెట్ లో ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు కేటాయించాలని అన్నారు. లేదంటే బీసీలు ఈ ఏడాది రూ. 20 వేల కోట్లు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తాము డిమాండ్ చేసి సాధించినప్పుడు దళిత సంఘాలు సంతోషించాయని, ఇప్పుడు కూడా పూలే విగ్రహ ప్రతిష్టాపన సాధన కోసం అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని అల్టిమేటం జారీ చేశారు. పూలే విగ్రహ సాధన కోసం ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ లో మహాధర్నా నిర్వహించబోతున్నామని, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర వంటి నుంచి రాజకీయాలకు అతీతంగా ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.

2018 నుంచి ఇప్పటి వరకు 4365 మంది సివిల్స్ కు ఎంపికైతే అందులో కేవలం 1195 మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉన్నాయని లేవనెత్తారు. ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉన్నా కూడా కేవలం 15.5 శాతం మందిని మాత్రమే ఎంపిక చేశారని చెప్పారు. ఎస్సీలు 5 శాతం, ఎస్టీలు కేవలం 3 శాతం మాత్రమే ఎంపికయ్యారని వివరించారు.

వెనుకబడిన వర్గాలు కోల్పోతున్న రిజర్వేషన్లపై ఎవరూ మాట్లాడడం లేదని, కాబట్టి బీసీ మేధావులు ఈ అంశంపై గళమెత్తాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూ. 26 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బ్జడెట్ లో బీసీలకు కేవలం రూ. 5 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. భారత జాగృతిగా రూపాంతరం చెందిన తెలంగాణ జాగృతి అనేక సామాజిక అంశాలపై పోరాటాలు చేసిందని చెప్పారు. రౌండ్ టేబుల్ సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు, నాయకులు బొల్ల శివశంకర్, ఏల్చల దత్తాత్రయ, తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మనది ఎప్పుడూ ప్రజాపక్షమే...

**రెండు నెలలైనా హామీలు పట్టని కాంగ్రెస్**

**జనగామ సమీక్షలో హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి7 వెలుతురు:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జనగామ అంటే అమితమైన ప్రేమ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి ప్రస్తావన తెస్తుంటారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనగామలో గులాబీజెండా ఎగురవేసిన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జనగామ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలతో బుధవారం జరిగిన సమావేశంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనకు ఉద్యమాలు, అరెస్టులు కొత్త కాదని స్పష్టం చేశారు. చంద్రబాబు, వైఎస్ హయాంలో నిర్బంధాలను చూసిన గడ్డ ఇది అని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా.. మనది ఎప్పుడూ ప్రజాపక్షమే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేటికి 60 రోజులు పూర్తయ్యిందని హరీశ్‌రావు తెలిపారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారని తెలిపారు. రూ.4వేల పింఛన్ ఇస్తామని ఊదరగొట్టారని.. కానీ ఉన్న రెండు వేల పెన్షన్‌ను కూడా కట్ చేశారని విమర్శించారు. కేసీఆర్ పాలన ఉన్నప్పుడు ఎప్పుడైనా రైతుబంధు ఆగిందా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కాకముందే రూ.15వేలు ఇస్తామన్నారని తెలిపారు. కానీ ఉన్న రూ.10 వేలు పోయింది.. వేస్తామన్న రూ.15వేలకు కూడా దిక్కులేదని అన్నారు.

నిరుద్యోగ భృతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అబద్దాలు చెబుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో భట్టిని నిలదీస్తే సమాధానం లేదని అన్నారు. గ్రామాల్లో ఎడాపెడా కరెంటు కోతలు విధిస్తున్నారని



ఆరోపించారు. రెండు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు మోసాలు చేసిందని మండిపడ్డారు. హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి ఎగవేత, దాతవేట వైఖరిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ వస్తే హామీలకు ఎగనామం పెట్టాలని చూస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల కోడ్ రాకముందే హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. లేదంటే కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. మహాలక్ష్మి పథకం ఏమైందని హరీశ్‌రావు నిలదీశారు. మహాలక్ష్మి ఇవ్వకుండా ఆడబిడ్డలను ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందో.. లేదో.. కరెంట్ కోతలు మొదలయ్యాయి. రాష్ట్రంలో ఎడాపెడా కరెంట్ కోతలు విధిస్తూనే ఉన్నారు.

దీంతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మీటింగ్‌లోనూ ఇదే సమస్య ఎదురైంది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బుధవారం నిర్వహించిన సమావేశంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న కరెంట్ పరిస్థితి గురించి వివరించారు. సరిగ్గా కరెంట్ పరిస్థితిని వివరిస్తుండగానే విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో మార్పు వచ్చిందంటూ హరీశ్‌రావు సెటైర్ వేశారు. ఈ మాట వినగానే సభ అంతా నవ్వులతో నిండిపోయింది. కాగా, జనరేటర్ ఆన్ చేయడంతో హరీశ్‌రావు మళ్లీ తన ప్రసంగం కొనసాగించారు.

# పర్యాటక కేంద్రంగా మేడారం అభివృద్ధి

**నిధుల కోసం ప్రభుత్వంలో చర్చిస్తాం**

**జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి: సీతక్క**

**ములుగు, ఫిబ్రవరి7 వెలుతురు:** మేడారం జాతర అభివృద్ధికి నిధులు కేటాయించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి సీతక్క అన్నారు. మేడారం జాతర ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాల కల్పనపై నిత్యం పర్యవేక్షణ చేస్తూ అధికారులను పురమాయిస్తున్నారు. జాతర పరిసరాల్లో ఉన్న రోడ్లను డబుల్ విస్తరించి భక్తులు ఎక్కడ కూడా ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. జాతర పరిసరాలను మరింత విస్తరింపజేసేందుకు అవసరమైన భూసేకరణ కూడా చేపట్టడానికి సుముఖత వ్యక్తం చేశారు. మేడారాన్ని కుంభమేళా తరహాలో తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. జాతరలో మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మేడారం జాతర వరకు ఉన్న దారులను పూర్తిగా విస్తరింపజేస్తే భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉంటుందన్నారు. ఈసారి జాతరలో భక్తులకు తాగునీటి వసతి, టాయిలెట్స్‌ను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేశామన్నారు. మేడారంలో కాలుష్యం తలెత్త కుండా పారిశుద్ధ్యం పనులు కూడా ఎప్పటికప్పుడు చేపట్టామని అన్నారు. రాబోయే రోజుల్లో జాతరను మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. మేడారాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం శాశ్వత పనులు చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. జాతరన నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించామని మంత్రి సీతక్క తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకుని వెళ్లేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. జాతరలో మరిన్ని శాశ్వత ఏర్పాట్లు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com